www.jagritiweekly.com
సంపుటి : 75 సంచిక : 11 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ పుష్య శుద్ధ ఏకాదశి
02-08 జనవరి 2023
వెల : ₹15/-









# సరికొత్త సమరం

మానవాళిలో కరోనా భయం కూడా ఆ వైరస్ వలెనే వేగంగా విస్తరిస్తుంది.
అందుకే చైనాలో నెలకొని ఉన్న భయానక పరిస్థితి భారత్‌ను కలవరపెడుతున్నది

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



శ్రీశైలం: భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గడచిన డిసెంబర్ 26న శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఆమె వెంట తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి రోజా, బీజేపీ నేతలు, శివాజీ స్ఫూర్తి కేంద్ర నిర్వాహకులు ఉన్నారు.

# శివాజీ పాలన తరతరాలకు స్ఫూర్తి

**శ్రీశైలం:** సుపరిపాలన, ప్రజల శ్రేయస్సు పునః ప్రతిష్ఠించాలన్న సంకల్పాన్ని సాకారం చేయాలంటే 350 ఏళ్ల క్రితం పాలించిన హైందవీ రాజ్యస్థాపకుడు ఛత్రపతి శివాజీ పరిపాలనా విధానాన్ని అధ్యయనం చేయడం అత్యావశ్యకం. ఈ నేపథ్యంలో 'ఛత్రపతి శివాజీ పరిపాలనా దక్షత-ఆధునిక భారతదేశం నేర్చుకోవలసిన గుణపాఠాలు' అన్న అంశంపై గడచిన డిసెంబర్ 24, 25 తేదీల్లో పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో సంస్కృతీ ఫౌండేషన్, శివాజీ స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించారు (శివాజీ తన దక్షిణ యాత్రలో ఈ ప్రదేశాన్ని సందర్శించి భ్రమరాంబ రూపంలో కొలువైన భవానీ దేవిని ధ్యానించి వీర ఖడ్గాన్ని పొందాడు). దీనికి 85 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ - అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ మాట్లాడుతూ శివాజీ మన సంస్కృతిని అవలంబించిన కారణంగానే స్వరాజ్యం, సురాజ్యం సాధ్యపడిందన్నారు. భారతీయ సాంస్కృతిక సంబంధాల అధ్యక్షుడు వినయ్ ప్రభాకర్ సహస్రబుద్ధే మాట్లాడుతూ శివాజీ చరిత్రను అధ్యయనం చేసేందుకు శ్రీశైలంలో అంతర్జాతీయ కేంద్రం స్థాపించాలని కోరారు. శివాజీ అమలుచేసిన పాలనా సూత్రాలను ఆయన కొనియాడారు.

పరిపాలన నిర్మాణం, వ్యవస్థలు, మతవిశ్వాసం పునరుద్ధరణకు శివాజీ చేసిన కృషి గురించి పుణెలోని భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి చెందిన డా.ఎస్.ఎల్. బాపట్ ప్రసంగించారు. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన సైన్యాన్ని నిర్మించడం శివాజీ గొప్పదనం అన్నారు. భోపాల్‌కి చెందిన గిరీష్‌జోషి మాట్లాడుతూ బంధుప్రీతికి తావులేని, ఉన్నత పదవిలో ఉన్నా తప్పు చేసిన వారికి శిక్షలో సడలింపు లేని సుపరిపాలన శివాజీది అని కొనియాడారు. బిలాస్‌పూర్‌లోని జీజీ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ప్రధాన్ మాట్లాడుతూ ఆధునిక హిందూ స్వరాజ్యాన్ని సృష్టించిన ఘనత శివాజీకే దక్కుతుందన్నారు.

సంస్కృతీ ఫౌండేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ ఉమామహేశ్వర్ రావు, శివాజీ స్ఫూర్తి కేంద్రం కార్యదర్శి రఘురామయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ★



ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

**ఏప్రిల్ 1, 2023 తేదీ నుండి జాగృతి వార్షిక, 5 సంవత్సరాల చందా పెరగనున్నది. ఆ లోగా చందా కట్టేవారికి పాత ధరలే వర్తిస్తాయి**

**త్వరపడండి...**

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను
మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

# జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

బాధ్యత లేకుండా మాట్లాడడం, ఆ మాటకున్న గౌరవమెంతో గుర్తించకుండా ప్రకటనలు రువ్వడం భారత విపక్షాలకు నిత్యకృత్యంగా మారింది. ఇందులో అందెవేసిన చేయి కాంగ్రెస్‌దే. ప్రపంచాన్ని మరొకసారి దారుణ పరిస్థితులలోకి నెట్టివేయడానికి కరోనా మహమ్మారి సిద్ధమవుతున్న వేళ ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్న తీరు జుగుప్సాకరంగా ఉంది. అధికారపక్షం ఏది చెప్పినా అందులో రాజకీయం చూడడమేనా? కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర ప్రస్తుతానికి విరమించే యోచన చేస్తే మంచిదని బీజేపీ ప్రభుత్వం మర్యాదగా విజ్ఞప్తి చేసింది. ఈ వినతిలోను రాజకీయాన్ని మాత్రమే ఆ శతాధిక వర్షాల పార్టీ చూసింది. స్వతంత్ర భారతంలో ప్రజాక్షేమం, దేశ భద్రత, వాస్తవ పరిస్థితులను, ప్రజాస్వామ్యాన్నీ ఏనాడూ గౌరవించని కాంగ్రెస్ నుంచి ఇలాంటి ధోరణి కాక, వేరేదో ఆశించడం మన తప్పు. ఇంతకీ ఎవరిది రాజకీయం? కాంగ్రెస్ పార్టీదా? బీజేపీ ప్రభుత్వానిదా? ఇది తెలియాలంటే వాస్తవం చూడాలి.

దేశం నాలుగో దశ కరోనా గురించి హెచ్చరికలు అందుకుంటున్న తరుణమిది. బీఎఫ్.7 అనే పేరుతో కొవిడ్ 19 కొత్త అవతారం ప్రస్తుతం 90 దేశాలను ఇంకో సంక్షోభంలోకి నెడుతున్న సమయమిది. మన దేశంలో తీవ్ర రూపం దాల్చే అవకాశం లేకున్నా జాగ్రత్తలు తప్పనిసరి. ప్రభుత్వం ఇదే చెబుతోంది. భారత్ వచ్చిన విదేశీయులలోను, విదేశాలకు వెళ్లి వచ్చిన భారతీయులలోను దీని లక్షణాలు కనిపించినట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. విపత్తు ముంగిటకు వెళ్లే ప్రమాదం కనిపిస్తున్నప్పుడు ప్రజలను హెచ్చరించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం కాదా? దీనికి రాద్ధాంతం ఏమిటి? రాహుల్ యాత్రలో పాల్గొని వెళ్లిన తరువాత హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి కొవిడ్ బారిన పడడం వాస్తవం కాదా? కాంగ్రెస్ పార్టీకి కొత్తగా అధ్యక్ష బాధ్యతల స్వీకరించిన మత్తు ఇంకా వదలలేదు కాబోలు, మల్లికార్జున ఖర్గే అయితే, కొవిడ్డూ లేదు ఏమీ లేదు అంటూ కొట్టి పడేశారు. కొవిడ్ లేదా? కాంగ్రెస్ లేదనే అనగలదా?

90 దేశాలు, ఎక్కువ అగ్రరాజ్యాలు మళ్లీ కొవిడ్‌తో యుద్ధం మొదలు

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ పుష్య శుద్ధ ఏకాదశి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం
**సరికొత్త సమరం**
6లో



జాతీయం
**అవును.. చైనాకు ఇది సాధా'రణ'మే!**
12లో



ధారావాహిక నవల
**వరాహమిహిర**
- పాలంకి సత్య
20లో

# జాగృతి

## సంపాదకీయం

పెట్టాయి. అమెరికా, ఫ్రాన్స్, జపాన్ వంటి దేశాలు కూడా ఇందులో ఉన్నాయి. వీటన్నిటిలోను చైనా పరిస్థితి అత్యంత విషాదం. మూర్ఖత్వానికీ, మూఢత్వానికీ చిరునామాల వంటి మార్క్సిస్టు నేతలు ఆ దేశాన్ని నరకకూపం చేసేశారు. ఊహాన్ వైరస్‌ను అదుపు చేయడం అంటే, సైన్యాన్ని పెట్టి సాధారణ ప్రజానీకాన్ని లొంగదీసినంత సులభం కాదని అనుభవమైంది. 2022 డిసెంబర్ నెల మొదటి 20 రోజులలో పాతిక కోట్ల మంది వైరస్ బారిన పడ్డారని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. రోజుకు పది లక్షలు కేసులు నమోదవుతుంటే, 5000 మంది రాలిపోతున్నారని కూడా వెన్నులో వణుకు పుట్టించే సమాచారం

# కాంగ్రెస్... కరోనా.. చైనా..

ప్రపంచాన్ని తాకింది. అక్కడ ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోతుంటే, మృతదేహాలు శ్మశానాల దగ్గర అంత్యక్రియల కోసం పడిగాపులు పడి ఉన్నాయనీ వార్తలు వస్తున్నాయి. రక్తం కొరతతో, మందుల కొరతతో, ఆసుపత్రులలో చోటు కొరతతో దేశం తల్లడిల్లిపోతోంది. ఇదంతా ఎందుకు? శాస్త్ర పరీక్షలకు నిలిచిన విదేశీ వ్యాక్సిన్‌లను కాదనడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ గుడ్డిగా ఆమోదముద్ర వేసిన స్వదేశీ వ్యాక్సిన్ వాడడం ఓ కారణం. ఒక అపార్ట్‌మెంట్‌లో లేదా ఒక వీధిలో ఒక వ్యక్తిలో లక్షణాలు కనిపిస్తే మొత్తం ఆ ప్రాంతాన్నే లాక్‌డౌన్ కిందికి తేవడం మరొక కారణం. ఈ రాక్షస చర్యకే జీరో కొవిడ్ విధానమని పేరు. పాతిక కోట్ల మంది బాధితులు ఉన్నారంటూ వార్త పొక్కడం, సమాచార ప్రసారం మీద వేటు వేయడం ఏకకాలంలో చేసింది చైనా. ఇంతకు ముందు కూడా ప్రపంచానికి సరైన సమాచారం ఇవ్వక చైనాయే నష్టపోయింది. అయినా అదే బాటకు ఇప్పుడూ మళ్లింది. మావో మారణకాండ కొన్ని దశాబ్దాల తరువాత బయటపడింది. జీ జిన్‌పింగ్ అనే ప్రస్తుత నియంత అకృత్యాలూ దాగవు.

చైనాలో ఇలాంటి పరిస్థితి ఉంటే, భారత్ ముందు జాగ్రత్త చర్యలలో నిమగ్నం కావాలని చూస్తుంటే రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతరాహిత్యంతో మరొక ప్రకటన కూడా చేశారు. భారత భూభాగాలను కొన్ని మైళ్లు ఆక్రమించుకున్న చైనా, పాకిస్తాన్‌తో కలసి మన దేశం మీద దాడి చేయాలని చూస్తున్నదట. భారత ప్రభుత్వం పెనునిద్రలో ఉన్నదట. అందుకు అవకాశాలు చాలా ఉన్నాయట. ఇదీ రాహుల్ వాచాలత్వం. ఇది రాహుల్ ముత్తాత నెహ్రూ హయాం నాటి 1962 కాదనీ, నరేంద్ర మోదీ హయాంలో 2023 అనీ గుర్తించగలిగితే ఆయన స్పృహలో ఉన్నట్టే. రాహుల్ చెప్పినట్టు చైనాకు అలాంటి వక్రబుద్ధి లేదని అనలేం. ఆ దేశం శవాల మీద పేలాలు ఏరుకు తినగలదని రెండో దశ కరోనా కాలంలోనే రుజువైంది. భారత్ కరోనాతో, విపక్షాల వక్రీకరణలతో సతమతమవుతుంటే చైనా గల్వాన్ నిర్వాకం చేసింది. అలాంటి చైనా విధానం ఎవరికీ ఆదర్శం కాకూడదు. మన విపక్షాలు చైనా పంథానే ఎంచుకుంటున్నాయి. కొందరు పాత్రికేయులూ చైనానే నమ్ముమంటున్నారు.

కాంగ్రెస్ సహా మన విపక్షాలు వాస్తవాలు గ్రహించి మాట్లాడితే మంచిది. మన దేశం 90 శాతం వ్యాక్సినేషన్‌ను పూర్తి చేసింది. కరోనా నిరోధక చర్యలు తీసుకోవడంలో మెరుగైన సామర్థ్యం చూపించినందుకు మోదీ ప్రభుత్వాన్ని ఐక్యరాజ్య సమితి శ్లాఘించింది. 2020 నుంచి సరైన సమయంలోనే స్పందిస్తూ సర్కార్ నష్టాన్ని తగ్గించగలిగింది. వ్యాక్సినేషన్ లక్ష్య సాధనలో మోదీ ప్రభుత్వం ముమ్మాటికి ఘన విజయమే సాధించింది. నాలుగో దశతో అంటే, బీఎఫ్.7 వేరియంట్‌తో దేశానికి పెద్దగా ముప్పు లేదని శాస్త్రజ్ఞులు, నిపుణులు చెబుతున్నారు. కానీ ముప్పంతా విపక్షాలతోనే అని భారత ప్రజానీకం నిర్ధారించుకుని వచ్చే ఎన్నికలలో తుడిచి పెట్టేయకుండా కాపాడుకోవడం వాటి మీద ఉన్న కర్తవ్యం. అందుకోసమైనా అవి ప్రజా సంక్షేమానికి ఉద్దేశించిన పనులలో ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. ★

02 జనవరి 2023, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



32లో

కథ

**మాతృదేవోభవ!**

– వెంపటి హేమ





ఉద్యమ పార్టీ నుంచి ఫక్తు రాజకీయం వైపు.. (తెలంగాణ) - 14
మద్యం సుడిలో రాజకీయం (ఆంధ్రప్రదేశ్) - 16
దొంగ సాక్ష్యం ఆనాడు పరమ నీచమైనది-2 - 23
ముక్తిమార్గం ఉత్తర ద్వారా దర్శనం (ప్రత్యేక వ్యాసం) - 26
'ఈశాన్యం'లో కొత్త ఉషోదయం (జాతీయం) - 29
ఇదీ రామిరెడ్డి వీరోచిత పోరాట గాథ! (అమృతోత్సవాలు) - 36
మిశ్రమతాళం.. విజయరాగం@2022 (క్రీడ) - 43
'18 పేజీస్'లో కొన్ని మాత్రమే ఆసక్తికరం! (సినిమా) - 50

కొవిడ్ 19 వైరస్ నుంచీ, ఆ మహా మహమ్మారి నుంచీ ప్రపంచం బయటపడిందనీ, మానవాళి జీవనయానం గాడిలో పడిందనీ కొంచెం నమ్మకం కుదురుతున్న వేళ మళ్లీ కరోనా కలకలం రేగింది. బిఎఫ్.7 అన్న పేరుతో వేరొక వేరియంట్ ఇప్పుడు దాదాపు 90 దేశాలలో ఉన్నప్పటికీ, భారత్ మీద దాని ప్రభావం తక్కువేనని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు కారణం- మొదటి రెండు దశలలోను తీసుకున్న కఠిన చర్యలు. అయినా ఇప్పుడు కొత్త భయాలు మన దేశీయులను చుట్టుముడుతున్నాయి. కారణం పొరుగున ఉన్న చైనా బిఎఫ్.7 రకం వైరస్‌తో చరిత్రలో కనీవినీ ఎరుగనంత ఘోర పరిస్థితిని ఎదుర్కొంటున్నది. అది జీ జిన్‌పింగ్, ఆ దేశాన్ని ఏలుతున్న కమ్యూనిస్టు పార్టీ మంకు విధానాల ఫలితమేనని అంతా భావిస్తున్నా, సాధారణ చైనీయుల మీద ప్రపంచానికి సానుభూతి ఉంది. అదే సమయంలో అక్కడ నుంచి మిగిలిన ప్రపంచ దేశాల మీద కూడా ఆ కొత్త వేరియంట్ దాడి చేయవచ్చునన్న గుబులు కూడా నేడు స్పష్టంగానే కనిపిస్తున్నది.

# సరికొత్త సమ

కరోనా గురించి ఏ దేశం భయం ఆ దేశానిది అన్న తీరులో ఉండడం లేదు. ప్రపంచ మానవాళిలో కరోనా భయం కూడా ఆ వైరస్ వలెనే వేగంగా విస్తరిస్తుంది. అందుకే చైనాలో నెలకొని ఉన్న భయానక పరిస్థితి భారత్‌ను కలవరపెడుతున్నది. రోజుకు పది లక్షల కేసులు నమోదవుతున్న దేశం మన పక్కనే ఉన్నదంటే అంతకంటే కల్లోల పరిచే అంశం మరొకటి ఏముంటుంది. ఈ దారుణ స్థితిలోను చైనా వ్యవహరిస్తున్న తీరు, ప్రదర్శిస్తున్న అహంకారం పట్ల మళ్లీ ప్రపంచం కన్నెర్ర చేస్తున్నది. ఆ దేశం పాటించే దాపరికం, కమ్యూనిస్టు వ్యవహార శైలి, సిద్ధాంతం పేరుతో రుద్దే మౌఢ్యం, నియంతృత్వాన్ని మించిపోయి ఉండే శిలాశాసనం ప్రపంచాన్ని నివ్వెర పరుస్తున్నాయి. ఈ దౌష్ట్యమంతా మూడు సంవత్స రాలుగా దాదాపు జైలు జీవితం గడుపుతున్న సాధారణ ప్రజల మీదనేనని మరచిపోరాదు. ఎన్ని ఉన్నా బీఎఫ్.7తో భారతదేశానికి తీవ్రస్థాయి ప్రమాదం లేదని నిపుణులు చెప్పడం సగటు భారతీయుడి అదృష్టం. చైనా ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఆ దేశ ప్రజానీకాన్ని దిక్కు తోచని స్థితికి నెట్టాయి.

కొవిడ్ 19 జాడ విశ్వ మానవాళిని పూర్తిగా విడిచిపెట్టలేదని చెప్పడానికి ఈ మధ్య కాలంలో చాలా రుజువులు కనిపించాయి. మొదటి దశలు తెచ్చిన తీవ్ర ప్రాణనష్టం, ఆర్థిక కుంగుబాటు, వ్యవస్థల పతనం ఇంకొక పదేళ్లకైనా మరపునకు రావు. అలాంటిది రెండేళ్లు గడవకుండానే ఆ పెను విషాదాన్నీ, అది మిగిల్చిన అనుభవాలను ఎలా మరచిపోగలదు ప్రపంచం? దీనిని నిర్లక్ష్యం చేసినది సిద్ధాంతాల పిడివాదులే. కొన్ని రాజకీయ క్రిములే. ఈ రకం వైరస్‌ను 2021 ఫిబ్రవరిలోనే గుర్తించారు. పైగా 90 దేశాలలో ఇది ఉందని రుజువైంది. ఈ విషయాన్ని అమెరికా కేంద్రంగా పనిచేసే పరిశోధన సంస్థ స్క్రిప్స్ వెల్లడించింది. చైనా ఉత్పాతం ఇందులో కలిపారో లేదో తెలియదు కాని, ప్రపంచంలో ఇంతవరకు చేసిన పరీక్షలలో 0.5 శాతం దీని లక్షణాలు బయటపడినాయి. ఇది ఒమిక్రాన్‌లోనే బీఏ.5 ఉప జాతికి చెందినది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి అంశాల ద్వారా కొవిడ్ 19 పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. భారత్‌కు ఆ ముప్పు నుంచి తక్కువ ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్న మాటకు మూలం ఏమిటి? అంత బలమైన చైనా ఇలాంటి దుస్థితికి ఎందుకు దిగజారిపోయింది? ప్రపంచంలో పరిస్థితి ఏమిటి? ఆరంభం నాటి భయానక అనుభవాలు మళ్లీ ఎదురవుతాయా?

### భారత్‌కు ఎందుకు ముప్పు కాదు?

ఇది భారతదేశంలోను స్వల్పంగా కనిపించింది. ఈ వేరియంట్ సహా మొత్తం పది రకాలు ప్రస్తుతం ఇక్కడ కనిపిస్తున్నాయి. అన్నీ కూడా స్వల్ప ప్రభావాన్ని



మాత్రమే చూపుతున్నాయి. అయినా భారత్‌కు ఈ దశ ప్రమాదకారి కాదని నిపుణులు ఏ కారణాలతో చెబుతున్నారు? చైనాలో రెచ్చిపోతున్న రీతిలో ఇక్కడ దానిని ఊహించనక్కరలేదని ఎందుకు భరోసా ఇస్తున్నారు? అక్కడ విజృంభణకు కారణం వృద్ధుల సంఖ్య ఎక్కువ. మరొకటి, బూస్టర్ డోస్ ఎక్కువ జనాభాకు అందలేదు. దీనితో పాటు అక్కడ జనాభా అత్యధికమే అయినా, వారికి రోగ నిరోధక శక్తి తక్కువ. సహజంగా శరీరానికి లభించే రోగ నిరోధక శక్తికి అక్కడ అవకాశం లేకపోవడమే ఇందుకు కారణం. ఒక్కమాటలో చెప్పాలంటే ఇటీవలి కొన్నేళ్లుగా ప్రపంచం అనుభవించిన వ్యథను చైనా ఒక్క వారంలోనే అనుభవించిందని చెబుతున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న చైనీయులలో కూడా ఒక ఉప జాతి వైరస్ అభివృద్ధి చెందుతున్నది. దానికి ఈ రెండు మూడేళ్లుగా ప్రపంచం ప్రజానీకం చూసిన వైరస్ కంటే ఎక్కువ ఇన్‌ఫెక్షన్ కలగజేసే లక్షణం ఉన్నది. గతంలోని వైరస్ వలె కాకుండా దీనికి పునరుత్పత్తి లక్షణం కూడా ఉంది. ఈ ఇన్‌ఫెక్షన్ సోకిన ఒక వ్యక్తి 10 నుంచి 18.6 శాతం మందికి అంటించ గలడు. ఇదే 2022 జనవరిలో వచ్చిన వైరస్‌కు ఉన్న పునరుత్పత్తి లక్షణం కేవలం 5.08 శాతం.

మరొక గుర్తించవలసిన అంశం భారత్ కరోనా 19 వైరస్ పరీక్షలలో పాజిటివిటీ ఉన్నవి ఒక శాతం కంటే దిగువనే ఉన్నాయి. ఇప్పుడు కూడా ఆ శాతం మారలేదు. కానీ పలు కారణాలతో కొన్ని రాష్ట్రాల లోని జిల్లాల పరిస్థితి ఒకింత ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో 600 వరకు జిల్లాలు ఉంటే వాటిలో ఎనిమిదింటికి మాత్రం బీఎఫ్.7 రకం వైరస్ వ్యాపించే ప్రమాదం పొంచి ఉన్నదని అనుమానాలు




ఉన్నాయి. అవి– లోహిత్ (అరుణాచల్‌ప్రదేశ్), రి భోయి (మేఘాలయ), కరౌలి, గంగానగర్ (రాజస్తాన్), దిండిగల్ (తమిళనాడు), రుద్రప్రయాగ, నైనిటాల్ (ఉత్తరాఖండ్), కుల్లు (హిమాచల్ ప్రదేశ్).

నాలుగో దశ కొవిడ్ భయం ఆగ్రా ముంగిటకు వచ్చి నిలిచింది. ఈ నగరవాసి ఒకరికి కొవిడ్ పాజిటివ్ లక్షణాలు నిర్ధారణయ్యాయి. అదీ కాకుండా అతడు ఇటీవలనే చైనా నుంచి వచ్చాడు. దీనితో చాలా వేగంగా వ్యాపించే లక్షణం ఉన్నదిగా చెప్పే బీఎఫ్ 7 వేరియంట్ ఈ నగరంలోకి వచ్చి పడిందన్న అనుమానాలు, ఆ వెంట భయాలు ఆరంభమయ్యాయి. అయితే ఈ లక్షణాలు కనిపించిన ఆ వ్యక్తిని అతడి స్వగృహంలోనే ఐసోలేషన్‌లో ఉంచినట్టు వైద్యశాఖ అధికారి అరుణ్ శ్రీవాస్తవ ప్రకటించారు. ఆ వ్యక్తి కుటుంబం వివరాలు తెలుసుకునేందుకు తరువాత అవసరమైన పరీక్షల కోసం ఇప్పటికే లక్నో పంపించారు. అలాగే ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకీ, ఇటీవలి కాలంలో అతడిని వచ్చిన కలసిన వారందరికీ కూడా కొవిడ్ పరీక్షలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఇతడు డిసెంబర్ 23వ తేదీన ఢిల్లీ మీదుగా ఆగ్రా చేరుకున్నాడు. అంటే చైనాలో బీఎఫ్ 7 కల్లోలం తారస్థాయికి చేరిన తరువాతే ఇతడు వచ్చాడని అర్ధమవుతుంది. ఈ ఆందోళన అంతా దానితోనే. నిజానికి చైనాతో పాటు జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, థాయ్‌లాండ్‌ల నుంచి మన దేశానికి వచ్చిన వారికి కొవిడ్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కొవిడ్ ప్రభంజనాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్న సంగతి ప్రజలకు తెలియచేయడానికి డిసెంబర్ 27న ప్రభుత్వం మాక్ డ్రిల్‌ను ఏర్పాటు చేసింది. ఆగ్రాకు వచ్చే సందర్శకులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆగ్రాలో తాజ్‌మహల్‌తో పాటు ఆగ్రా కోట, అక్బర్ సమాధి చూడడానికి ఇక్కడికి సందర్శకులు వస్తారు. విమానాలు దిగిన వారికే కాదు, రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్‌లలో కూడా కొవిడ్ ఆరోగ్య పరీక్షలకు ఏర్పాట్లు చేశారు.

రెండోదశ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తున్న మాట నిజమే. ఆక్సిజన్, పడకలు తగినంతగా సిద్ధం చేసుకోవాలని సూచించింది. చైనాయే కాకుండా, జపాన్, దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, సింగపూర్, బ్రెజిల్, అమెరికాలలో కేసులు అమాంతం పెరుగుతున్నందున భారత్ కూడా ముందస్తు జాగ్రత్త చర్యలను ముమ్మరం చేసింది. కొత్త బెడద దృష్ట్యా ఎలాంటి పరిస్థితులనయినా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. కర్ణాటక బీజేపీ ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకు వేసి మాస్క్ ధారణను మరొకసారి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి ఆదేశాలు కొన్ని రాష్ట్రాలు ఇవ్వకున్నా ప్రజలే స్వచ్ఛంగా పాటించడం కూడా అవసరమే.

## చైనాలో ఎందుకు విజృంభిస్తున్నది?

ప్రపంచాన్ని అక్షరాలా అతలాకుతలం చేసిన కొవిడ్ 19 వైరస్‌కు మూలం చైనాయేనని ఆదిలోనే అంతా భావించారు. కానీ అక్కడ నుంచి సమాచారం బయటకు రావడం కష్టం కాబట్టి చెదురు మదురు సమాచారమే ప్రపంచానికి దిక్కయింది. ప్రస్తుతం చైనా ఏడో దశ కొవిడ్‌ను ఎదుర్కొంటున్నది. ఇది ఆ దేశానికి జీవన్మరణ సమస్యలా మారిందంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో చాలా దేశాలు మాస్క్‌లను కూడా వదిలిపెట్టి, కరోనా పరీక్షలకు స్వస్తి పలికి భరోసాగా సాధారణ జీవితంలోకి వచ్చినా,



చైనా ప్రజలు ఆ వెసులుబాటుకు నోచుకోలేదు. మూడేళ్లుగా వారు గృహ నిర్బంధాలలోనే ఉన్నారు. నిజానికి బీఎఫ్.7 ప్రపంచానికి కొత్తదేమీ కాదు. కరోనా కేసులు కూడా చైనాకు కొత్త కాదు. సెప్టెంబర్ మాసంలోనే ఒకరోజు 40,000 కేసులు నమోదైనట్టు వార్తలు వచ్చాయి. శాస్త్రీయంగా ఎదుర్కొనే ప్రయత్నానికి బదులు, నాటు వైద్యం తరహాలోనే ఆ మహమ్మారి పట్ల చైనా అనుసరించిన విధానం పెనుభూతమైంది. ఇప్పుడు ప్రపంచాన్ని మరిన్ని కొత్త భయాలకు చేరువగా తీసుకువెళ్లింది. భూగోళం మీద చీమ చిటుక్కుమన్నా తమకు తెలియాలని అన్నట్టు ఉండే చైనా ఒమిక్రాన్ వైరస్‌కు సొంత గడ్డ మీద మాత్రం రాచబాట వేసింది. చైనా నుంచి రహస్యంగా బయటపడిన సమాచారం ప్రకారం దాదాపు 25 కోట్ల మంది ప్రస్తుతం ఈ వైరస్ బారిన పడ్డారు. అంటే దేశ జనాభాలో 17.56 శాతం. వీరంతా 2022 డిసెంబర్ 1-20 మధ్య వైరస్ బారిన పడినవారే. 2021 నుంచి దాదాపు సంవత్సర కాలంగా ప్రపంచమంతా ఈ వైరస్ చుట్టి వచ్చినప్పటికీ చైనా పాలకులు ఏం చేస్తున్నారన్నదే ఇప్పుడు అంతా వేసుకుంటున్న ప్రశ్న.

ఎంత నమ్మించాలని చూసినా చైనాలో కేసులూ, మరణాలూ విలయ తాండవం చేస్తున్నాయని ప్రపంచం మొత్తం నమ్ముతున్నది. కానీ ఆ కేసులు, మరణాల సంఖ్యను వెల్లడించే ప్రక్రియకు చైనా ఇప్పుడు ఆగమేఘాల మీద స్వస్తి పలికింది. తాము ఈ వివరాల వెల్లడి ప్రక్రియకు స్వస్తి చెబుతున్నట్టు ప్రకటించింది. 2019 నుంచి తాము ఈ వివరాలు ఇస్తున్నప్పటికీ ఇక నుంచి సాధ్యం కాదని నేషనల్ హెల్త్ కమిషన్ డిసెంబర్ 24, 2022న చెప్పేసింది. అయితే సెంటర్ ఫర్ డీసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సంస్థ మాత్రం పరిశోధనకు అవసరమైన సమాచారాన్ని విడుదల చేస్తూ ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో గోప్యతను ఇంత దారుణంగా అమలు చేయాలన్న నిర్ణయం ఏమిటి?

జీ జిన్‌పింగ్ ప్రవేశపెట్టిన జీరో కొవిడ్ విధానం మీద విమర్శలు, ప్రజా తిరుగుబాటు, రోజుకు పది లక్షల కేసులు నమోదు కావడం, 2022, డిసెంబర్ నెల మొదటి 20 రోజులలోనే దాదాపు 25 కోట్ల మందికి వైరస్ సోకినట్టు వార్త పొక్కిన నేపథ్యంలో కొవిడ్ సమాచారం ఏదీ వెల్లడించరాదని చైనా నిర్ణయించుకున్నట్టు కనిపిస్తున్నది. కానీ అనుకోకుండా, లేదా కావాలని జీ జిన్‌పింగ్ డిసెంబర్ 26, 2022న దేశం తాజా పరిస్థితిని ఎదుర్కొంటున్నదని నర్మగర్భంగా అయినా తీవ్రత గురించి వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడాలని అధికారులకు సూచించారు కూడా. నిజానికి ఇందులో చాలా సమాచారం అక్కడి అధికారుల నుంచి ఏదో ఒక సందర్భంలో వెలువడినదే. తూర్పు చైనా ప్రాంతంలో ఉన్న జెజియాంగ్ ప్రావిన్స్‌లో రోజుకు పది లక్షల కేసులు నమోదవుతున్నాయని స్థానిక అధికారులే వెల్లడించారు. ఇక డిసెంబర్ నెల తొలి 20 రోజులలో 25 కోట్ల మంది వైరస్ బారిన పడిన సంగతిని బ్లూమ్‌బెర్గ్, ఫైనాన్షియల్ టైమ్స్ నమోదు చేశాయి. ఇది అక్కడి అధికార యంత్రాంగం నుంచి చాటుగా వెలువడిన సమాచారమే. ఎయిర్‌ఫినిటీ ఇచ్చిన వివరాల ప్రకారం చైనాలో రోజుకు పది లక్షల కేసులు నమోదవుతున్నాయి, 5000 మంది చనిపోతున్నారు. ఎయిర్‌ఫినిటీ ప్రపంచ ఆరోగ్య విషయాలకు సంబంధించిన రహస్య నిఘా సంస్థ. వ్యాధి విస్తృతి ఇంత తీవ్రంగా ఉన్నప్పటికీ కొవిడ్ పరీక్షల కేంద్రాలను మూసేశారు. ఇక చైనాలో పరిస్థితి ఇలాగే కొనసాగితే 2023లో అక్కడ పది లక్షల మంది వైరస్‌కు బలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇందుకు కూడా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తిక్క ధోరణే కారణం. ఆ దేశంలో తయారు చేసిన సినోవాక్, ఫాక్సీవాడ్ అనే వ్యాక్సిన్లు మాత్రమే ఉపయోగించాలని ఆయన ఆదేశించాడు. చావులను పట్టించుకోలేదు. వ్యాప్తినీ పట్టించుకోలేదు. ఇంతకీ ఆ రెండు వ్యాక్సిన్లకు ప్రపంచ ఆరోగ్య సంస్థ చేత చైనా ఆమోదముద్ర వేయించుకున్నదే కానీ, అవి నాణ్యమైనవి కాదని తేలిపోయింది. ప్రాణాలు పోతున్న సిద్ధాంతాలు వల్లిస్తూ విదేశాలలో తయారైన మేలైన వ్యాక్సిన్లను మహాకుడ్యం దాటనివ్వలేదు. ఆసుపత్రులలో సాధారణ ప్రజానీకం ఎదుర్కొంటున్న ఇక్కట్లే కాదు, శ్మశాన వాటికలలో జరుగుతున్న తంతు గురించి కూడా ప్రపంచం దృష్టికి వచ్చింది. ఇవన్నీ అమెరికా వ్యాపింప చేస్తున్న వార్తలేనని, అర్ధసత్యాలనీ కొందరు వ్యాఖ్యానించడం కేవలం కుసంస్కారం. మానవత పట్ల అగౌరవం.

### ప్రపంచ దేశాలలో పరిస్థితి ఏమిటి?

ప్రపంచ దేశాలకు ఆలోచన లేదు కానీ, లేకపోతే తెలంగాణ వైద్యశాఖ ఉన్నతాధికారి శ్రీనివాస్‌నూ, బ్రదర్ అనిల్‌నూ తమ దేశాలు తీసుకువెళ్లేవారు. ఇందులో శ్రీనివాస్ ఏసు ప్రభువుకు సిఫారసు చేసి వైరస్ వ్యాప్తిని అరికట్టించేవారు. ఇక బ్రదర్ అనిల్ అయితే కరోనాను నేలకేసి తొక్కేసేవారు. కానీ ఈ ప్రహసనాలని క్రైస్తవ ప్రపంచమే నమ్మదు. కాబట్టి అసలు విషయంలోకి వద్దాం. మరొకసారి కొవిడ్ భూతం విజృంభిస్తూ ప్రపంచ దేశాలను భయపెడుతున్న నేపథ్యంలో ఏయే దేశాలలో ఈ మహమ్మారి తీవ్ర రూపం దాలుస్తున్నదో ఒక జాబితాను డిసెంబర్ 24న ఐక్యరాజ్య సమితికి

## జాగ్రత్తలు తప్పనిసరి



ప్రమాదం లేదని నిపుణులు చెప్పినా మన జాగ్రత్త మనకు ఉండాలి. మనకు తెలియకుండానే మనచుట్టూ ఉండే ఈ వైరస్ బారిన పడకుండా ఉండాలంటే ఒక నిరంతర స్పృహతో మెలగక తప్పదు. ఇవి మరీ కొత్తవి కావు. అవేమిటి?

**1. చాలినంత నిద్ర:** కొవిడ్ వైరస్ బారిన పడకుండా కాపాడడంలో కీలక పాత్ర మన శరీరంలోని రోగ నిరోధక శక్తిదే. అందుకు కావలసినది చాలినంత నిద్ర. విశ్రాంతి తీసుకునే సమయంలోనే మన శరీరం రోగ నిరోధక శక్తిని పెంచే కణాలను వెలువరిస్తుంది. ఇవే ఇన్‌ఫెక్షన్‌తో, అస్వస్థతతో పోరాడుతాయి. మన శరీరం ఆరోగ్యవంతంగా ఉండేందుకు రాత్రి కనీసం ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం.

**2. ఆరోగ్యదాయకమైన ఆహారం:** రోగ నిరోధక శక్తి పెంపునకు అవసరమయ్యే మరొక అంశం



చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసింది. డిసెంబర్ 18 వరకు అందిన గణాంకాల ప్రకారం వ్యాధి లక్షణాలు కనిపించిన వారి సంఖ్యలు ఇలా ఉన్నాయి. జపాన్ –1,046.650, దక్షిణ కొరియా–459,811, అమెరికా–445,424, ఫ్రాన్స్–341,136, బ్రెజిల్–337,810. జపాన్‌లో తాజాగా ఎనిమిదో దశ కొవిడ్ సాగుతున్నది. డిసెంబర్ 26వ తేదీ ఒక్కనాడే తమ దేశంలో 371 మంది వైరస్ కారణంగా మృతి చెందినట్టు జపాన్ వైద్యశాఖ అధికారులు చెప్పారు. ఒక్కరోజులోనే ఇంతమంది మరణించడం 2020లో మహమ్మారి విజృంభించిన తరువాత ఇదేనని కూడా వారు అంగీకరించారు. కాబట్టి జపాన్ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది.

**కాంగ్రెస్ నేతల నిర్లక్ష్య ధోరణి**

కొవిడ్ నాలుగవ దశ గురించి కాంగ్రెస్ నాయకుల అసందర్భ ప్రేలాపనలు వినిపిస్తూనే ఉన్నాయి. ఎక్కడా కొవిడ్ లేదు అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిసెంబర్ 24న ఢిల్లీలో ఒక ప్రకటన చేసి అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ సాగిస్తున్న భారత్ జోడో యాత్రను ఆపు చేయడానికే బీజేపీ ప్రజానీకంలో కొవిడ్ పేరుతో భయాలను సృష్టిస్తున్నదని ఆయన తేల్చి పారేశారు. ఖర్గే ఇలా ప్రకటించడానికి రెండు రోజుల ముందు దాదాపు ఇదే అర్థం వచ్చేలా రాహుల్ గాంధీ కూడా ఒక ప్రకటన చేశారు. మిగిలిన విపక్షాలు, కోర్టులు గతానుభవాలను నెమరు వేసుకోవడం అవసరమే. ఆక్సిజన్ కేటాయింపులో ఆప్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు, కోర్టులు కేంద్రాన్ని హెచ్చరించిన విధానం మహమ్మారితో పోరాడాతున్న వేళ వాంఛనీయం కావు. అదే ఇప్పుడూ వర్తిస్తుంది. విపక్షాలు, అవి అధికారంలో ఉన్న రాష్ట్రాలు కేంద్రం మీద అదే పనిగా నిందలు వేస్తూ రాజకీయ ప్రయోజనాలు చూసుకోవడం సరికాదు. అన్ని జాగ్రత్తలు తీసుకోండి. అన్ని పండుగలు చేసుకోండి అంటూ ప్రధాని తాజా మన్‌కీ బాత్‌లో చెప్పడం స్వాగతించదగినదే. ప్రజలను ఎక్కువ కాలం ఏదో ఒక కారణంతో బంధించి ఉంచడం సరికాదు. చైనా అనుభవం ఇదే చెబుతోంది. అలాగే ఈ సంవత్సరమంతా ఉచిత రేషన్ బియ్యం అందించాలని కేంద్రం నిర్ణయించడం కూడా మంచిదే. అయితే గుమిగూడడం గురించి పునరాలోచించాలి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈ సలహా ఇస్తున్నది. బూస్టర్ డోస్ తీసుకోని వారు సాధ్యమైనంత త్వరగా తీసుకోవాలని కూడా అసోసియేషన్ చెబుతున్నది. కేంద్రం ఇస్తున్న భరోసాను బట్టి గత అనుభవాలు పునరావృతం కాకపోవచ్చు. ఇప్పుడు బీఎఫ్.7 లక్షణాలు కనిపిస్తున్న వారంతా విదేశీయులు. అయినా కేంద్రం, వైద్య నిపుణులు ఇస్తున్న సలహాలను చిత్తశుద్ధితో పాటించాలి. మళ్లీ లాక్‌డౌన్ వంటి పరిస్థితిని భారత దేశానికి రాకూడదని ఆశించాలి. ఇందుకు అప్రమత్తత అతి ముఖ్యం.

**– జాగృతి డెస్క్**

ఆరోగ్యదాయకమైన ఆహారం. అది కూడా సమతుల ఆహారమే. పళ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు రోగ నిరోధక శక్తిని నిర్మాణం చేస్తాయి. వివిధ రంగులలో ఉండే కాయలు, పళ్లు వివిధ రకాల ప్రయోజనాలను కలిగిస్తాయి. వాటిని ఎంచుకోవాలి.

**3. తగినంత నీరు :** శరీరానికి అవసరమైన నీరు అందించాలి. అంటే రోజుకు ఎనిమిది గ్లాసుల నీరు తాగాలి.

**4. వ్యాయామం:** శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండడానికి వ్యాయామం అవసరం. క్రమ తప్పని వ్యాయామం రోగనిరోధక శక్తి అవసరమయ్యే కణాలను పెంచుతుంది. రోజుకు అరగంట లేదా వారానికి 150 నిమిషాల వ్యాయామం చేయాలి.

**5. సహజ నివారణలు:** రోగాల బారిన పడకుండా మనని మనం తప్పించుకోవడానికి కొన్ని సహజ నివారణలు కూడా ఉపయోగపడతాయి. విటమిన్ సి అందుకు దోహదం చేసే వాటిలో ఒకటి. ఇది నారింజ జాతి పళ్లలో, స్ట్రాబెరీస్, కివీ పళ్లలో ఉంటుంది. వెల్లుల్లి కూడా రోగ నిరోధక శక్తి పెంపునకు సహాయ పడుతుంది. పసుపు, అల్లం మంచి మందులు.

ఇవన్నీ అవసరమే అయినా వీటిని తీసుకున్నాం మని వ్యాక్సిన్ వంటి వాటిని దూరంగా పెట్టడం సరికాదు. పరిస్థితులను బట్టి వైరస్ బారిన పడితే ఇవి తీసుకుంటూనే వైద్యులను సంప్రతించాలి. అలాగే కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే మళ్లీ మాస్క్‌ను ధరించడం తప్పనిసరి చేయడం ఆహ్వానించదగినదే. వచ్చేది ఆంగ్ల సంవత్సరాది కాబట్టి ఈ జాగ్రత్త కనీస అవసరమే. సబ్బుతో చేతులు కడగడం ఇవన్నీ మళ్లీ ప్రారంభించడం అవసరం. గత అనుభవాల నుంచి నేర్చుకోవాలి తప్ప, అందులో రాజకీయాలు, దురుద్దేశాలు చూడరాదు. ★



కేరళ రాష్ట్రాన్ని ఏలుతున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ఇకపై చివరి మూడు అక్షరాలు మార్చుకోవలసిందే. మార్చుకుని కొత్త తోక తగిలించుకోవలసిందే. ఆ కొత్త పేరు ఏమిటి? సీపీఐ(ముస్లిమీన్). వరసగా రెండోసారి అధికారంలోకి వచ్చాం కదా అని ఇంతకు తెగిస్తే, ఇక మూడోసారి కూడా అధికారంలోకి వస్తే సీపీఐ (ముస్లిమీన్)గా ముమ్మాటికీ మారుతుంది. లేదా ముస్లింలే మారుస్తారు. బుజ్జగింపు రాజకీయాలలో సీపీఎం ఏనాడో కాంగ్రెస్‌ను మించిపోయింది. పైగా కేరళలో ఆ రెండు పార్టీలకే పోటాపోటీ. అందుకే మైనారిటీల బుజ్జగింపులోనూ ఆ రెండు పార్టీలు పోటీ పడుతూ ఉంటాయి. సౌదీ అరేబియా సహా ప్రపంచంలో ముస్లిం దేశాలు షరియాను కాస్త సడలించుకుని ముస్లిం సమాజాన్ని ఆధునిక ప్రపంచానికి చేరువగా తీసుకువెళ్లాలని కోరుకుంటూ ఉంటే, కేరళలో సీపీఎం మాత్రం వారిని క్రీస్తుశకం 900 సంవత్సరంలోకి నెట్టాలని చూస్తున్నది.

# ఇది సీపీఐ (ముస్లిమీన్)

'ముస్లిం పర్సనల్ చట్టాలకు పునాది వంటివి కాబట్టి షరియా చట్టాలు కూడా రాజ్యాంగం పరంగా చెల్లుబాటు అవుతాయి.' ఈ మాట మతోన్మాదం తలకెక్కిన ఎవరో ముస్లిం మత గురువు అన్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఇటీవలే దాదాపు కన్నుమూసిన పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా చివరి కోరిక అనుకున్నా అనుకోవచ్చు. కానీ ఇవేమీ కాదు. కేరళ ఏలుతున్న లేదా సొంత జాగీరులా చూస్తున్న నాస్తిక సీపీఎం ప్రభుత్వం ఈ మేరకు సుప్రీంకోర్టుకు నివేదించబోతున్నది. కాబట్టి పీఎఫ్ఐ ఆశయాన్ని కేరళ సీపీఎం ప్రభుత్వం అందిపుచ్చుకున్నదంటే సత్యదూరం కానేకాదు. షరియా చట్టాల రాజ్యాంగ బద్ధత గురించి తన ఆమోదాన్ని తెలియచేస్తూ సీపీఎం ప్రభుత్వం అందచేయనున్న ప్రమాణపత్రాన్ని త్వరలోనే సుప్రీంకోర్టు అందుకోబోతోంది. అంతేనా! అసలు షరియా అంటే 'ప్రవక్త నిజ వ్యక్తీకరణ' అని నమ్మి తీరాలని కూడా మార్క్సిస్టు నాస్తిక సర్కారు తేల్చి పారేసింది. ముస్లిం పర్సనల్ లా లోని అంశాలకు ఉన్న ప్రాధాన్యాన్ని బట్టి షరియాను సమర్థించి తీరాలని కూడా సుప్రీంకోర్టుకు పాఠం చెప్పబోతోంది సీపీఎం.

చిత్రం ఏమిటంటే ముస్లిం మహిళకు ఆ మతం లోని పురుషులతో సమాన హక్కులు కల్పించాలని అదే రాష్ట్రం నుంచి ఒక మహిళ చేస్తున్న న్యాయ పోరాటానికి వ్యతిరేకంగా సీపీఎం ఇలాంటి అఫిడవిట్ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేయబోతోంది. ఇది నిజం. ఆర్థిక సమానత్వం ప్రపంచంలో ఉండాలి కానీ, తాము చిరకాలం అధికారం ఉండాలని అనుకుంటున్న కేరళలో కాదని ఆ పార్టీ చెప్పినట్టయింది. ఇస్లాంలో, ఆ మతం పాటించే చట్టాలలో స్త్రీకి సమాన హక్కులు లేవు. మార్క్సిజం ప్రకారం అందరికీ సమాన ఆర్థిక హక్కులు ఉండాలని సీపీఎం చెప్పాలి. కానీ అలా చెబితే అక్కడ ముస్లిం మతోన్మాదులు అలుగుతారు. రేపు ఓట్లు వేయరు.

ముస్లిం మహిళలకు పురుషునితో సమానంగా ఆస్తిహక్కు కల్పించడం గురించి హైకోర్టు ఇచ్చిన ఒక ఆదేశాన్ని సవాలు చేస్తూ ఖురాన్ సున్నత్ సొసైటీ అధ్యక్షురాలు వీపీ ఝురా, ఇతరులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యం నేపథ్యంలో కేరళ ప్రభుత్వం తన వాదనగా ఈ అఫిడవిట్‌ను సమర్పించబోతున్నది. ఝురా కొజికోడ్ కేంద్రంగా నడుస్తున్న నిసా అనే సంస్థ అధ్యక్షురాలు కూడా. ఇది ప్రగతిశీల ముస్లిం మహిళల వేదిక. ముస్లిం మహిళలకు కూడా పురుషులతో సమానంగా ఆస్తిలో హక్కు ఇవ్వాలని కోరుతూ ఆమె 2018లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ముస్లిం వివాహ చట్టాలను సమీక్షించాలని కూడా ఆ స్పెషల్ లీవ్ పిటిషన్‌లో కోరారు. ఇంకా, తమ మహిళలను కూడా తమతో సమానులుగా ఇస్లాంలో పురుషులు భావించాలని కూడా ఆమె కోరుతున్నారు. అంతేకాదు, దేశంలోని అన్ని మసీదులలోను పురుషులతో పాటు ముస్లిం స్త్రీలకు కూడా ప్రార్థనలు చేసుకునే అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. ఝురా అక్కడితో ఆగలేదు. ఇమామ్ పదవి చేపట్టడానికి కూడా మహిళలను అనుమతించాలని కోరారు. మతంలో మహిళకు సమాన స్థాయి కల్పించాలన్న తన ఉద్యమానికి ప్రేరణ ఏమిటో కూడా ఆమె వెల్లడించారు. అదే- అన్ని వయసుల మహిళలను శబరిమలై ఆలయంలోకి అనుమతించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. ఈమె గురించి చెప్పుకున్నప్పుడు మరొక అంశాన్ని కూడా చెప్పాలి. ట్రిపుల్ తలాక్ వ్యతిరేక న్యాయ పోరాటంలో ఈమె ఒక పిటిషనర్. శబరిమలై అయ్యప్ప ఆలయంలోకి ఏ వయసు వారైనా ప్రవేశించే హక్కు కలిగి ఉన్నారని అత్యున్నత న్యాయ స్థానం తీర్పు చెప్పినప్పుడు, అదే న్యాయస్థానం ముస్లిం మహిళలకు మసీదులో ప్రార్థనలను ఎలా వ్యతిరేకించగలదు?

షరియా పునాదిగా ఉన్న ముస్లిం పర్సనల్ లా స్త్రీల పట్ల వివక్ష చూపుతున్నదని ఝురా తన స్పెషల్ లీవ్ పిటిషన్‌లో సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు.ఆ వాస్తవం సుప్రీంకోర్టుకు తెలియనిది కాదు. కానీ ఎవరో ఒకరు తనను ఆశ్రయిస్తే తప్ప ఆ అంశంలో న్యాయస్థానం కల్పించుకోలేదు. చట్టం ముందు అంతా సమానులేనన్న భారత రాజ్యాంగం స్ఫూర్తిని ముస్లిం పర్సనల్ లా భంగపరుస్తున్నదని కూడా ఆమె ఆరోపించారు. మతం, జాతి, కులం, లింగభేదం, స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ విషయంలో ఎవరూ వివక్షకు గురి కారాదని రాజ్యాంగం చెబుతుంది. అయితే మొదట ఈ అంశం కేరళ హైకోర్టు ముందుకు వచ్చింది. కానీ అది తమ పరిధిలోనిది కాదని హైకోర్టు చేతులు దులుపుకుంది. ఇందుకు సంబంధించి కేరళ శాసనసభే ఒక నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. కానీ ఈ మేరకు ఎలాంటి చట్టం తీసుకురాకూడదని రాష్ట్ర ప్రభుత్వం

నిర్ణయించింది. ఈ నిర్ణయానికి ముందు పలువురు మత నాయకులతో ప్రభుత్వం సమావేశమైంది. ప్రభుత్వంతో సమావేశమైనవారంతా ప్రస్తుతం షరియా ఆధారంగా ముస్లింల వరకు ఎలాంటి చట్టాలు అమలవుతున్నాయో వాటిని యథాతథంగా కొనసాగించాలని ఏకగ్రీవంగా కోరారు. కాబట్టి ఇస్లాంలో వివక్ష ఉన్నదంటూ ఆ మతానికి చెంది నప్పటికీ ఏ వ్యక్తి కూడా ఫిర్యాదు చేయడం సాధ్యం కాదని ప్రభుత్వం అభిప్రాయానికి వచ్చినట్టు కనిపిస్తుంది. అయితే ఈ మార్క్సిస్టులే హిందూధర్మాన్ని ప్రగతిపథంలో నడుపుతామంటూ, సంస్కరిస్తా మంటూ గప్పాలు కొడుతూ ఉంటారు.

ఇంత కథ జరుగుతూ ఉంటే కేరళ ముస్లింలు మౌనంగా ఉంటారా? అది మోప్లా హత్యాకాండ జరిగిన ప్రాంతం. పీఎఫ్ఐకి జన్మనిచ్చిన ప్రదేశం. ఆస్తిలో ముస్లిం మహిళకు సమానవాటా ఇవ్వాలన్న కోరికను గానీ, అసలు షరియా చట్టాలను సవరించా లని గానీ ఎలాంటి డిమాండ్ వచ్చిన అంగీకరించ వద్దని కేరళ నద్వతుల్ ముజాహిదీన్ అనే సంస్థ 2022 ఆగస్ట్‌లోనే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌కి వినతిపత్రం ఇచ్చింది. నిజానికి ఇదొక హెచ్చరిక. అసలు షరియాలో వివక్ష ఉన్నదని ఏ ముస్లిం మతస్థుడు చెప్పడం లేదని కేరళ నద్వతుల్ ముజాహిదీన్ నాయకుడు ఉమర్ సలామి తేల్చేశాడు కూడా. స్త్రీ వివక్ష అనే అంశం కేంద్రంగా షరియా చట్టానికి సవరణ చేయాలని ఎవరు కోరినా, ప్రయత్నించినా దానిని వ్యతిరేకిస్తామని కూడా అతడు అసలు విషయం బయట పెట్టాడు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ముస్లింలకు షరియాను ఆచరించే హక్కు ఉందని కూడా తేల్చి చెప్పాడు. దీనితో స్పష్టమయ్యే విషయం ఏమిటి? ఉమ్మడి పౌరసత్వ చట్టాన్ని అంగీకరించడానికి ముస్లిం సమాజం ఒప్పుకోదని ఇతడు చెప్పినట్టే. కాబట్టి సెక్యులరిజాన్ని కూడా ప్రశ్నార్థకం చేశాడాయన.

ఇప్పుడు కేరళ ప్రభుత్వం ఇంకా ఏం చెప్పబోతున్నది? ఇస్లాం తమకు అర్థమైన పరిధిలో, మత ఆచరణతో, అసలు పరంపరతో సంఘర్షిస్తూ ఇస్లాం చట్టాలతో విభేదించేవారు వారి మనస్సాక్షి ప్రకారం నడుచుకోవచ్చు. కానీ తమ అభిప్రాయాలను కోర్టుల ద్వారా ఇతరుల మీద రుద్దలేరు కదా! ఇదీ కేరళ సీపీఎం చెప్పబోయేది. మరి ఇదే తర్కం మిగిలిన మతాలూ, సంస్కృతులూ, జీవన విధానాల విషయాలలో ఎందుకు గుర్తుకు రావడం లేదని చాలామంది ఇప్పుడు సీపీఎంను ప్రశ్నిస్తున్నారు. అసలు ఎవరి మనస్సాక్షి ప్రకారం వారు నడుచుకోవా లని అనుకుంటే ఇంక మనకు చట్టాలు ఎందుకు? వాటిని తయారు చేసే చట్టసభలు ఎందుకు? వ్యాఖ్యానించి అమలు చేయించే కోర్టు ఎందుకు అంటున్నారు వారు.

షరియా అంటే ఇస్లామిక్ చట్టం. ఆ మతానికి సంబంధించి మౌలిక నిబంధనావళి. అందుకే షరియాను దేవుడి వ్యక్తీకరణగా ఆ మతస్థులు గౌరవిస్తూ ఉంటారు. కానీ షరియా అంటే ముస్లిం నిబంధనావళి అని ముందే చెప్పుకున్నాం. అది ఆ సమాజం వరకే. అంతేకాదు, సంప్రదాయక షరియా పాశ్చాత్య విధానానికి రెండు అంశాలలో పూర్తిగా విరుద్ధమైనది. మొదటి అంశం, షరియా పరిధి చాలా విస్తృతమైనది. ఇది వ్యక్తుల జీవితాన్ని సైతం శాసించడమే కాదు, ఇరుగుపొరుగుతో వ్యక్తి వ్యవహ రించవలసి తీరును కూడా నిర్దేశిస్తూ ఉంటుంది. అలాగే దేశంతో కూడా. షరియా మూలాలు ఎక్కడ ఉన్నాయి? మదీనాలో మహమ్మద్ ప్రవక్త నాయ కత్వంలో క్రీ.శ. 622లో ముస్లిం సమాజం ఆవిర్భవించిన తరువాత ఖురాన్ సూత్రాలనే సామాజిక మార్గదర్శకాలుగా అనుసరించేవారు. కానీ ఖురాన్‌లో పూర్తిస్థాయి చట్టాలు లేవని భావించిన కారణంగా మహమ్మద్ ప్రవక్త జీవించి ఉన్న కాలంలో ఆయనే న్యాయవ్యవస్థను కూడా నిర్వహించారు. తరువాత విస్తరిస్తున్న ఇస్లాం సమాజానికి అనుగుణంగా నిపుణులు చట్టాన్ని కూడా నిర్వచించారు. అదే తరువాత ముస్లిం సమాజానికి శిక్షాస్మృతిగా, చట్టంగా అవతరించింది.

కేరళ ప్రభుత్వం షరియాకు రాజ్యాంగ బద్ధ గౌరవం కల్పించాలని అఫిడవిట్ దాఖలు చేయడానికి దారి తీసిన కారణాలు ఏమిటి? మొదటిది ముస్లిం మహిళలకు ఆస్తి హక్కు. ముస్లిం చట్టాల ప్రకారం వారసత్వంగా వచ్చిన ఆస్తికీ, వ్యక్తులు సంపాదించిన ఆస్తికీ మధ్య తేడా లేదు. ఒక ముస్లిం స్త్రీ సంతానం కలిగి ఉంటే, భర్త ఆస్తిలో నుంచి ఎనిమిదింట ఒక వంతు వాటాగా పొందవచ్చు. అలా కాకుంటే నాలుగింట ఒక వంతు వాటాకు అర్హురాలు. తల్లిదండ్రులు మరణిస్తే వారి కుమార్తె కూడా ఆస్తిలో వాటాకు అర్హురాలే. అయితే కుమా రుడు పొందిన వాటాలో సగానికే అర్హురాలు. కానీ హిందూ స్త్రీ తన పుట్టింటి నుంచి తన సోదరుడితో సమంగా వాటాకు అర్హురాలు.

ఇంతకీ సౌదీ అరేబియాలో కూడా పాక్షికంగా అయినా హిజాబ్‌ను నిషేధించారు. పరీక్షా కేంద్రాలలో హిజాబ్ ధరించడాన్ని ఆ దేశ ప్రభుత్వం నిషేధించింది. పైగా హిజాబ్ కంటే కితాబ్ మీకు ముఖ్యమని చెప్పింది. కానీ ఇప్పుడు సీపీఎం ఏలుబడిలోని రాష్ట్రంలోనే ముస్లిం బాలికలకు చదువు కంటే హిజాబ్ ముఖ్యమన్న మత సూత్రానికి మద్దతు ఇస్తున్నది.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను బట్టి, షరియా చరిత్ర, అమలును బట్టి కేరళ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయానికి రావడం ఎంతవరకు హేతుబద్ధంగా ఉంది? ఆ మాటకొస్తే ఇప్పటికే కేరళలోని కొన్ని ప్రాంతాలలో షరియా అమలులోనే ఉందని రుజువులతో కూడిన వాదనలు ఉన్నాయి. కొన్ని చోట్ల లౌకిక విద్యను అందించే అన్ని పాఠశాలలు మూసేశారు. మదర్సాలు మాత్రమే పనిచేస్తాయి. ఒక స్త్రీ బయటకు రావాలంటే మగతోడుతో మాత్రమే రావాలి. కానీ ఇది సీపీఎం సిద్ధాంతానికే కాదు, ఆధునిక సామాజిక దృష్టి కోణానికి కూడా సరిపడని అంశం. ఈ నేపథ్యంలో షరియాను ఆమోదించాలని సెక్యులర్ దేశంలోని అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేయడం సబబేనా? షరియాను తు.చ. తప్పకుండా పాటించాలని ఆదేశాలు ఇస్తున్న అఫ్ఘానిస్తాన్‌లో ఏం జరుగుతున్నది? నిన్నగాక మొన్న యువతులను విశ్వవిద్యాలయాల నుంచి బహిష్కరించారు. ఏమిటీ అన్యాయమని యువతులు కన్నీటి పర్యంతమవుతూ ఉద్యమం ఆరంభించారు. యువతులను ఆ దుస్థితికి తీసుకువచ్చిన చట్టాన్ని ఇప్పుడు భారతదేశంలోకి ఆహ్వానించాలని సీపీఎం కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తున్నది. అంతేకాదు, ఒక దేశం, రెండు రాజ్యాంగాలు అన్న విపరీత వైఖరికి కూడా ప్రాణప్రతిష్ట చేయాలని భావిస్తున్నది. దీనిని కశ్మీర్‌లో కొద్దికాలం అమలు చేసి చేతులు కాల్చుకున్నారు. ఇంతకీ సుప్రీంకోర్టు ఇప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటించబోతున్నది? అది ఏదైనా పెద్ద మలుపే అవుతుంది. ఒక దేశంలో రెండు చట్టాల అమలును ఎలా అనుమతిస్తారన్నది ఒక ప్రశ్న. రెండు, ఒక మతచట్టాన్ని సెక్యులర్ దేశంలో ఎలా అమలు చేస్తారు? ఈ ప్రశ్న ప్రగతి శీల మహిళా సంఘాలు వేయాలి? అందుకు సిద్ధపడతాయా? ★





# అవును.. చైనాకు ఇది

**ఇదేమీ కొత్త విషయం కాదు, పాత కథే. లద్ధాఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు భారత సరిహద్దుల్లో చిచ్చుపెట్టేందుకు చైనా చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. అయితే ఇటీవల యాంగ్‌ట్సీ వద్ద జరిగిన సంఘటనలో ఒక కొత్తదనం ఉంది. ఇంతకు ముందుకు భిన్నంగా భారత బలగాలు సంసిద్ధతతో చైనా సైనికుల దురాక్రమణ ప్రయత్నాలు తిప్పికొట్టాయి. అదే ఈ పాత కథలో కొత్త మలుపు.**

గతేడాది డిసెంబర్ 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సమీపంలోని యాంగ్‌ట్సీ వద్ద జరిగిన ఘర్షణను వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)వద్ద చైనాతో వ్యవహరించడంలో భారతదేశానికి 'ఇటీవలి సంప్రదాయం' అని చాలా మంది పేర్కొన్నారు. అయితే ఇది నిజంగా, ఇటీవలి సంప్రదాయమా? అంటే కాదు. ఎల్ఏసీ పొడుగునా, పశ్చిమ, మధ్య, తూర్పు మూడు సెక్టార్లలో చైనా ఎప్పటికప్పుడు విషం చిమ్ముతూనే ఉంది. కవ్వింపు చర్యలు, కుయుక్తులకు పాల్పడుతూనే ఉంది. ఈ కుట్రలు, కుయుక్తులు, కవ్వింపు చర్యలకు చుక్క పెట్టేందుకు, 'సరిహద్దు యాజమాన్య బృందం' (బోర్డర్ మేనేజిమెంట్ గ్రూప్) ఒకటి రెండు కాదు, ఏకంగా 25 మార్లు చర్చలు జరిపింది. అయినా, కుక్కతోక వంకర అన్నట్లు ఫలితం శూన్యం. నిజానికి, చైనీస్ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) 2015లో 400 సార్లకు పైగా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడితే, 2019 నాటికి ఆ సంఖ్య 600 దాటిందని భారత ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. అంటే, చైనా గుణం మారలేదని స్పష్టమవుతోంది.

చైనా వైఖరిని గమనిస్తే... దాని తీరు ఎప్పటికీ మారదు కూడా నేమో..! 2013-2014లో పశ్చిమ సెక్టార్‌లో చైనా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడింది. వారాల పాటు ప్రతిష్టంభన కొనసాగింది. 2014లో చైనా భారీ ఉల్లంఘనకు, ఆ దేశ అధ్యక్షుడు జి జిన్‌పింగ్ భారతదేశ పర్యటన సమయాన్ని ముహూర్తంగా ఎంచుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ విషయాన్ని నేరుగా చైనా అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లవలసివచ్చింది. మూడు సంవత్సరాల తరువాత, అదే దృశ్యం మధ్య సెక్టార్‌లోని డోక్లామ్ ట్రై-జంక్షన్‌కు చేరింది. భారత్ చైనాల మధ్య 73 రోజుల పాటు ప్రతిష్టంభన కొనసాగింది. ఆ తర్వాత ఏప్రిల్ 2020లో లద్ధాఖ్‌లోని వెస్టర్న్ సెక్టార్‌లో వరసగా అనేక అత్యంత ఘోరమైన ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయి. గల్వాన్‌లో మరణాలు సంభవించాయి.



**రాంమాధవ్**

**అఖిల భారత కార్యకారిణి సదస్యులు, ఆర్ఎస్ఎస్**

కాబట్టి, ఉల్లంఘనలకు సంబంధించినంత వరకు యాంగ్‌ట్సీ భారతదేశానికి 'కొత్త సాధారణం' కాదు. నిజానికి, 1987లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని సుమ్‌డోరాంగ్ చు లోయలో పీఎల్ఏ చొరబాట్ల తరువాత, భారత సైన్యం యాంగ్‌ట్సీ శిఖరంపై స్థావరాలు ఏర్పాటు చేసుకునే క్రమంలో, యాంగ్‌ట్సీ కూడా ఎన్నో ఉల్లంఘన ప్రయత్నాలను చూసింది. సుమ్‌డోరోంగ్ చు సరిహద్దు ఉల్లంఘనల ఫలితంగా రెండు సైన్యాల మధ్య ప్రతిష్టంభన ఏకంగా ఆరు సంవత్సరాల పాటు కొనసాగింది. చివరకు 1993లో నాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు బీజింగ్ పర్యటన తర్వాతనే సుదీర్ఘ ప్రతిష్టంభనకు తెర పడింది.

అది అలాఉంటే, భారత్-చైనాల మధ్య వివాదానికి ఎల్ఏసీ మూల కారణంగా కనిపిస్తుంది. కానీ సాంకేతికంగా చూస్తే, టిబెట్‌తో అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు విభజన ఎల్ఏసీ ద్వారా కాకుండా మెక్‌మహన్ రేఖ ద్వారా జరిగింది. చైనా-మయన్మార్ల మధ్య కూడా మెక్‌మాన్ రేఖ సరిహద్దు రేఖగా ఉంది. అయినా, అక్కడ ఎలాంటి వివాదం లేదు. ఇదే రేఖ మయన్మార్ ద్వారా భారత్-టిబెట్-భూటాన్ కూడలి వరకు విస్తరించింది. వాస్తవానికి, చైనా సైన్యం 1962 యుద్ధం ముగింపులో అరుణాచల్‌ప్రదేశ్ సెక్టార్‌లో ఆ రేఖ ఆవలి నుంచి తమ సేనలను ఉపసంహరించుకుంది. అయితే అది లద్ధాఖ్‌లో అక్సాయ్ చిన్ ప్రాంతంలోని ఆక్రమిత భూభాగాలను మాత్రం అంటి పెట్టుకుని ఉంది. నిజానికి, 1962 యుద్ధ పరాజయం, యుద్ధ సమయంలో నెహ్రూ పిరికి ప్రతిస్పందనల పర్యవసానంగానే చైనా, ఎన్ఈఎఫ్ఏ ఫ్రంట్‌లోని ఈశాన్య భారత సరిహద్దుల వెంబడి దూకుడు పెంచింది.

1964 తర్వాత చైనా ప్రధాని చౌ ఎన్ లై, మెక్‌మహన్ రేఖ అనేది వలస రాజ్యాధినేతలు బలవంతంగా రుద్దిన రేఖగా పేర్కొన్నారు. అది చైనాకు అమోదయోగ్యం కాదని కొత్త పల్లవి ఎత్తుకున్నారు. అలాగే, 1975లో హిమాలయ రాజ్యం సిక్కిం భారతదేశంలో విలీనం అయిన తర్వాత అరుణాచల్ ప్రదేశ్‌కు 'సౌత్ టిబెట్' (దక్షిణ టిబెట్) అనే కొత్త పదబంధాన్ని చేర్చారు.

ఆ విధంగా, ఎల్ఏసీ, మెక్‌మహన్ రేఖ సహా లద్ధాఖ్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు గల దాదాపు 3,500 కి.మీ సరిహద్దును చైనా తెలివిగా వివాదంగా మార్చింది. మరోవంక భారతదేశం, చైనా 'తెలివి'కి తలొగ్గింది. చైనా వాదనకు తలూపి అంగీకరించింది. ఇక అక్కడి నుంచి నుంచి భారత భూభాగంలో చిచ్చు పెట్టడం చైనాకు 'సాధారణ' క్రతువుగా మారింది. అప్పటి నుంచి చైనా సరిహద్దు వివాదాలకు కాలు దువ్వుతూనే ఉంది. ఆ విధంగా సరిహద్దు ఉల్లంఘనలు 'సాధారణం' గా మారిపోయింది.

ఇక్కడ ఒక ఆసక్తికరమైన పూర్వ వృత్తాంతాన్ని గుర్తు చేసుకుందాం. 1962 ఆగస్టులో, భారతదేశంపై



# సాధా'రణ'మే!

యుద్ధానికి సిద్ధం కావాలని మావో నుండి సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఆదేశాలు అందాయి. చైనా సైన్యం ప్రణాళికబద్ధ దురాక్రమణకు వారం రోజుల ముందు, అక్టోబర్ 3న ఆ దేశ ప్రధాని చౌ ఎన్ లై భారతదేశానికి వచ్చారు. యుద్ధం ఉండదని నెహ్రూకు భరోసా ఇచ్చారు. బీజింగ్‌కు తిరిగి వచ్చిన తర్వాత, చౌ మావోకు సమావేశం గురించి, పంచశీల పట్ల నెహ్రూ విశ్వాసం, శాంతియుత సహజీవనంపై ఆయనకున్న విశ్వాసం గురించి వివరించారు. అందుకు మావో నవ్వుతూ, ఉభయ దేశాల మధ్య 'శాంతియుత సహజీవనం' సాధ్యం కాదని, 'సాయుధ సహజీవనం' అంటే యుద్ధానికి సిద్ధం కావాలని నెహ్రూకి తెలియజేయాలని చౌను కోరారు.

వాస్తవానికి చైనా తన నైజాన్ని, దురాక్రమణ ఆకాంక్షలను అంతగా దాచుకోలేదు. అయితే, భారతదేశ ఏలికలు, చైనా ఇచ్చిన స్పష్టమైన సంకేతాలను సరైన రీతిలో అందుకోలేదు, అర్థం చేసుకోలేదు. ఒక విధంగా పిరికితనాన్ని ప్రదర్శించారు. ఎల్ఏసీకి సంబంధించినంత వరకు, భారతదేశం, 'ప్రమాద విముఖత' లేదా 'శాంతి వ్యామోహం' అనే మానసిక బంధనాల్లో బందీగా ఉండిపోయింది. 1987 ప్రారంభంలో సుమ్‌దోరోంగ్ చు వ్యాలీలో చైనా సేనల చొరబాట్ల గురించి భారత సైన్యానికి సమాచారం అందిన వెంటనే, అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ సుందర్‌జీ, రాజకీయ అనుమతి కోసం ఎదురు చూడకుండా ఆ ప్రాంతానికి బెటాలియన్‌లను ఎయిర్ లిఫ్ట్ చేయాలని నిర్ణయించారు. అయితే, సుందర్‌జీ చర్యతో నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ, ఆయన అధికారులు కలత చెందారు. ఇరువురి మధ్య వేడివేడి వాదనలు జరిగాయి. ఒకానొక దశలో, సుందర్‌జీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. అవసరం అనుకుంటే వేరొకరి సలహాలు తీసుకోవాలని సూచించారు. 1962లో మితిమీరిన పౌరాధికారుల ప్రమేయం వలన జరిగిన నష్టం ఏమిటో సుందర్‌జీకి తెలుసు. అందుకే ఆయన మరోమారు అలాంటి పొరపాటుకు అవకాశం ఇవ్వరాదనే ఉద్దేశంతో కొంత కఠినంగా స్పందించారు. ఆశ్చర్యకరంగా, 1962 యుద్ధం తర్వాత, 1988లో బీజింగ్‌లో పర్యటించిన తొలి భారత ప్రధాని రాజీవ్‌గాంధీ, చిత్రంగా సరిహద్దు ఉల్లంఘన సమస్యను ఆ దేశంతో జరిపిన అధికారిక చర్చల్లో ఎక్కడా ప్రస్తావించ లేదు. అసలు అలాంటి ఆలోచనే చేయలేదు. రాజీవ్‌గాంధీ, సరిహద్దు సమస్యను ప్రస్తావించక పోవడం చైనాకు చక్కగా కలిసొచ్చింది. సరిహద్దు వివాదం విషయంలో రాజీవ్ గాంధీ మౌనం వహించడంతో చైనా ఒక విధంగా రెట్టించిన ఉత్సాహంతో దురాక్రమణలు కొనసాగించింది.

1993లో ప్రధాన మంత్రి నరసింహారావు బీజింగ్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా మొట్టమొదటి 'శాంతి ఒప్పందం' పేరున సరిహద్దు ఒప్పందంపై ఉభయదేశాలు సంతకాలు చేశాయి. ఆ తర్వాత మరో మూడు (1995, 2005, 2012) సరిహద్దు ఒప్పందాలు కుదిరాయి. అయితే, ఈ మూడు ఒప్పందాలలో ఎల్ఏసీ వెంట శాంతిస్థాపన కొనసాగింపు గురించి గొప్పగా మాట్లాడినా, అసలు విషయాన్ని మాత్రం వదిలేశారు. మూడు ఒప్పందాలలో ఎక్కడా, ఎల్ఏసీ అంటే ఏంటి? దాని నిర్వచనం ఏమిటి? అనే వివరణ ఇవ్వలేదు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు, ఎల్ఏసీ నిర్వచనానికి సంబంధించి ఒక పదబంధాన్ని చేర్చే ప్రయత్నం చేశారు. అయితే అందుకు చైనా అంగీకరించలేదు. ఆ విషయం అక్కడితో తెరమరుగై పోయింది.

ఇక ఆ తర్వాత నుంచి ఎల్ఏసీ ఉల్లంఘనలు చైనాకు సాధారణం అయ్యాయి. భారతదేశం, 'ఘర్షణ వద్దు' అనే విధానాన్ని అనుసరించింది. అయితే ప్రధాని మోదీ ఆ విధానంలో మార్పు తీసుకొచ్చారు. 2017లో డోక్లామ్'తో మొదలుపెట్టి, మావో కోరుకున్న 'సాయుధ సహజీవనం' (కన్నుకు కన్ను పన్నుకు పన్ను) పంథాను భారతదేశం స్వీకరించింది. చైనా సాయుధ కుట్రలకు అదే పంథాలో సమాధానం ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సైన్యాన్ని సన్నద్ధం చేసింది. ఓ వంక దౌత్యపరమైన చర్చలు, ప్రయత్నాలు కొనసాగిస్తూనే, మరోవంక, సైనికశక్తిని ప్రదర్శిస్తూ, ద్విముఖ వ్యూహంతో ముందుకు పోతోంది.

లద్ధాఖ్ సెక్టార్‌లోలా కాకుండా, తూర్పు సెక్టార్‌లో భారత సైన్యం చాలా బలమైన శక్తిగా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా సరిహద్దు మౌలిక సదుపాయాలు కూడా గణనీయంగా మెరుగుపడ్డాయి. వృత్తిపరంగా సమర్థత, సైనికపరంగా సర్వ సన్నద్ధమైన భారత బలగాలు తూర్పు సెక్టార్‌లో అవతలి వైపు నుండి ఎలాంటి దుస్సాహస యత్నం జరిగినా పూర్తి శక్తితో తిప్పి కొట్టేందుకు సన్నద్ధంగా ఎదురుచూస్తున్నాయి.

యాంగ్‌ట్సీ వద్ద ఇటీవల జరిగిన ఘర్షణలోనూ అదే జరిగింది. లద్దఖ్ ప్రాంతంలో రెండు సంవత్సరాల తర్వాత కూడా ప్రతిష్టంభన కొనసాగుతుండగా, యాంగ్‌ట్సీ వద్ద జరిగిన ఉల్లంఘన యత్నం కేవలం రెండు గంటల్లోనే ముగిసి పోయింది. భారత సేనల అనూహ్య మెరుపు దాడితో, చైనా సైనికులు పలాయనం చిత్తగించారు. పీఎల్ఏ కూడా, తమ సేనల పలాయనాన్ని అంగీకరించింది. తమ గస్తీని 'భారత సైన్యం నిరోధించింది' అని అంగీకరించింది.

ఇప్పుడు.. ఇదీ.. చైనాకు.. పీఎల్ఏకు 'ఇటీవలి సంప్రదాయమే'.




**'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నుంచి**

**అను: రాజనాల బాలకృష్ణ**

కేసీఆర్.. బలమైన వేర్పాటువాది. సమైక్యాంధ్ర వ్యతిరేకి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ నేత. ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర నేతలను లెక్కచేయకపోవడమే కాదు, వాళ్లను ఇష్టం వచ్చినట్లు దూషించిన నాయకుడు. కేసీఆర్ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే కేసీఆర్.. అని తనకు తాను భావించుకున్న నేత. తమ పార్టీ ఒక్కటే తెలంగాణ కోసం పనిచేసే ప్రాంతీయ పార్టీ అని, మిగతావన్నీ సమైక్యాంధ్రకు మద్దతు ఇచ్చే పార్టీలని, ముద్రవేసి ప్రచారం చేశారు. ఈ రాష్ట్ర ప్రజానీకం కూడా కేవలం తెలంగాణకే పరిమితమైనది ఒక్క గులాబీ పార్టీనే అని.. మిగతావన్నీ సమైక్యాంధ్రను ఏదో ఒక సందర్భంలో సమర్థించే పార్టీలే అని నమ్మిన పరిస్థితి. కానీ, పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిపోయింది. అంటే, ఉద్యమ పార్టీ నుంచి ఇప్పుడు ఫక్తు రాజకీయ పార్టీగా మారింది టీఆర్ఎస్. ఇన్నాళ్లు తమది ఉద్యమపార్టీ అని చెప్పుకున్న గులాబీ నేతలు ఇప్పుడు రాజకీయ కాంక్షతో బీఆర్ఎస్‌గా మారిన తమ పార్టీ గురించి ఏం చెబుతారని సోషల్ మీడియా వేదికగా పలువురు స్పందిస్తున్నారు.

# ఉద్యమ పార్టీ నుంచి




సుమారు రెండు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర సమితిగా మనుగడలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ఇప్పుడు భారత రాష్ట్ర సమితిగా మారిపోయింది. తెలంగాణ ప్రయోజనాలకే పరిమితం కాదని, దేశంలోని ప్రజలందరికీ ప్రత్యేక పార్టీ అవసరమైందని, అందుకే పేరు మార్చి మరీ జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నామని కేసీఆర్ ప్రకటించారు. అంతేకాదు, దేశ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రెండు రోజుల పాటు రాజశ్యామల యాగం నిర్వహించారు. జాతీయస్థాయిలో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ, గతంలో టీఆర్ఎస్ అధినేతగా ఢిల్లీకి కేసీఆర్ వెళ్లినప్పుడు వచ్చినంత స్పందన కూడా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సమయంలో రాలేదు. కర్ణాటక నుంచి కుమారస్వామి మినహా.. పెద్దగా ఎవరూ కేసీఆర్‌ను కలవలేదన్నది ఆ సమయంలో జరిగిన పరిణామాలు చూస్తే అందరికీ అర్థమవుతుంది.

జాతీయ పార్టీ అంటూ కేసీఆర్ తెలంగాణను వదిలి హస్తిన రాజకీయాలు మొదలుపెట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. తెలంగాణ సెంటిమెంట్‌తో ఇన్నాళ్లు ఇక్కడి రాజకీయ పార్టీలను లక్ష్యంగా చేసుకొని దూషించిన వ్యవహారం చర్చకు వస్తోంది. అంతేకాదు, కేసీఆర్‌కు తెలంగాణపై ప్రేమ లేదని, కేవలం అధికార దాహమేనన్నది ఇప్పుడు ప్రస్ఫుటమైందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఉద్యమకారుల బలిదానం, ఉద్యమాలతోనే ప్రత్యేక రాష్ట్రం వస్తే.. తెలంగాణ తెచ్చింది తానే అని ఇన్నాళ్లు రాజకీయంగా లబ్ధి పొందారని ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ప్రాంతీయ వాదం, తెలంగాణ వాదం అనేది తన అవసరానికి, రాజకీయ ప్రాబల్యం పెంచుకోవడానికే వినియోగించుకున్నారన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రస్తుతానికి తెలంగాణ దాటి ఏ రాష్ట్రంలో అడుగుపెట్టాలన్న అంశంపై కేసీఆర్ వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్లేషకులు అంచనా

# ఫక్తు రాజకీయం వైపు..

సుజాత గోపగోని, 6302164068

వేస్తున్నారు. ఇప్పటివరకు పరిణామాలను గమనిస్తే బీఆర్ఎస్‌కు కర్ణాటక నుంచే బహిరంగ మద్దతు లభించింది. ఇతర పొరుగు రాష్ట్రాల్లోకి ఎలా ప్రవేశించాలన్న అంశంపై కసరత్తు చేస్తున్నారు. అయితే, ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో బీఆర్ఎస్ ప్రవేశంపై అనేక రకాల వాదనలు ఉన్నాయి. ఇప్పటివరకు అక్కడి ఏ రాజకీయ పార్టీ కూడా బీఆర్ఎస్‌ను ఆహ్వానించలేదు. మిత్రపక్షాలుగా వ్యవహరిస్తామని ఏ పార్టీ ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు ఏపీలో ఆటుపోట్లు తప్పేలా లేవు. ఉద్యమ సమయంలో, తెలంగాణ ఆవిర్భావానికి ముందు సీమాంధ్ర నేతలను కేసీఆర్ తిట్టిన తిట్లు ఇప్పటికీ తమ మదిలో మెదులుతున్నాయంటున్నారు సీమాంధ్ర నేతలు. అక్కడి ప్రజలు కూడా కేసీఆర్ చేసిన విమర్శలు, ఆరోపణలు మర్చిపోలేమంటున్నారు. తమకూ పౌరుషం ఉందని, అప్పుడు తెలంగాణ ప్రజలను సెంటిమెంట్‌తో ఎలా రెచ్చగొట్టారో, అందుకోసం సీమాంధ్ర ప్రాంతాన్ని ఎంతలా విమర్శించారో తెలుసని, ఇప్పుడు తాము కూడా అదే సెంటిమెంట్‌ను బీఆర్ఎస్‌కు రుచి చూపిస్తామని చెబుతున్నారు.

దేశంలో వనరులను సద్వినియోగం చేసుకోవడం లేదని, కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తోన్న బీజేపీ ఈ విషయంలో విఫలమవుతోందన్న ప్రధాన ఆరోపణను లేవనెత్తుతున్నారు కేసీఆర్. అందుకే తాను జాతీయ రాజకీయాల వైపు దృష్టిపెట్టానంటున్నారు. క్రమంగా బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగడతానన్న ధీమా వ్యక్తం చేశారు. కానీ, ఇప్పటికే ఉద్ధండులుగా ఆయా పార్టీలను ఒంటిచేత్తో నడిపిస్తోన్న ప్రముఖ నాయకులు, నాయకురాళ్లు కేసీఆర్ నేతృత్వంలో పని చేయడానికి ముఖం చాటేస్తున్నారు. అయితే, దేశవ్యాప్తంగా తెలుగువారు ఏ రాష్ట్రంలో ఎంత శాతం ఉన్నారు? అక్కడ ప్రధాన రాజకీయ పార్టీలేవి? తెలుగువారి కోసమని పోటీచేస్తే స్పందన ఎలా ఉంటుంది? స్థానిక పార్టీలతో ఏమైనా పొత్తు పెట్టుకోవాలా? ఇత్యాది అంశాలపై కేసీఆర్ ఒక అంచనాకు వచ్చారు. మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, న్యూఢిల్లీ తదితర రాష్ట్రాల్లో తెలుగువారి సంఖ్య ఎక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో అయితే నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా జాతీయ పార్టీకి కావల్సిన హోదాను సంపాదించవచ్చని భావిస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో అసలు తెలంగాణలో ఉనికే లేకుండా పోయిన తెలుగుదేశం పార్టీ తిరిగి సత్తా చాటేందుకు ప్రయత్నిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న ఆ పార్టీ తెలంగాణ ఆవిర్భావం తర్వాత కనుమరుగైపోయింది. అలా కేసీఆర్ చక్రం తిప్పారనడం సబబుగా ఉంటుంది. తెలంగాణ ప్రజల్లో ఆ స్థాయిలో ఆ పార్టీపై అభిప్రాయాన్ని నూరిపోశారు. ఫలితంగా తెలుగుదేశం విభజిత ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమయింది. తెలంగాణలో ఆ పార్టీ పేరెత్తే పరిస్థితి కూడా మొన్నటి దాకా లేదు. ఏదో పేరుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అంటూ కార్యకలాపాలు సాగించినా నామమాత్రమే అయ్యింది. అయితే, ఇప్పుడు టీడీపీకి కూడా ఇక్కడ అవకాశం దొరికినట్లయింది. కేసీఆర్ తమ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చడం.. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో ఊపిరి పోసినట్లయింది. ఫలితంగా చంద్రబాబు నాయుడు తిరిగి ఇక్కడ రాజకీయయాత్ర మొదలుపెట్టారు.

ఖమ్మం జిల్లాలో టీడీపీ ఇటీవల భారీ బహిరంగ సభ నిర్వహించింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆ సభలో పాల్గొన్నారు. ఒకరకంగా తెలంగాణలో తిరిగి ప్రవేశానికి బలనిరూపణ మాదిరిగా ఆ సభను నిర్వహించారు. అంతేకాదు.. ఇటీవలే తెలుగుదేశం పార్టీ తెలంగాణ విభాగానికి కొత్త అధ్యక్షుడిని కూడా నియమించారు. వాస్తవానికి మునుగోడు ఉపఎన్నికల్లోనే పోటీ చేయాలని ఆ పార్టీ ఆలోచన చేసింది. కానీ, ఎందుకో వెనుకడుగు వేసింది.

మరోవైపు.. బీఆర్ఎస్‌ని అనుసరించాలని తెలుగుదేశం పార్టీ సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. జాతీయ పార్టీ, జాతీయ రాజకీయాల పేరుతో భారత రాష్ట్ర సమితి ఎక్కడెక్కడికి వెళ్తే.. అక్కడక్కడికి తెలుగుదేశం పార్టీని కూడా తీసుకెళ్లాలని చంద్రబాబు ప్రణాళిక




చేస్తున్నట్లు చెబుతున్నారు. రాజకీయ విశ్లేషకులు కూడా కేసీఆర్ ఎక్కడికి వెళితే అక్కడికి టీడీపీ కూడా వస్తుందని, బీఆర్ఎస్ పోటీ చేసిన చోట టీడీపీ కూడా పోటీ చేయబోతోందని అంచనా వేస్తున్నారు.

తొలి నుంచి ప్రత్యర్థులుగా కత్తులు నూరుకుంటున్న కేసీఆర్, చంద్రబాబు మధ్య రాష్ట్రం విడిపోయిన తర్వాత విభేదాలు మరింత ముదిరాయి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టుకట్టి కేసీఆర్‌ను ఓడించడానికి చంద్రబాబు ప్రయత్నించారు. గెలుపొందిన తర్వాత రిటర్న్ గిఫ్ట్ ఇస్తానంటూ వ్యాఖ్యానించిన కేసీఆర్ ఏపీలో 2019లో జరిగిన ఎన్నికల్లో జగన్ గెలిచేందుకు సహాయపడ్డారు.

ఇప్పుడు ఆంధ్రుల పార్టీ, సెంటిమెంట్, ప్రత్యేక తెలంగాణ అనడానికి అవకాశం లేకుండా కేసీఆరే చేశారు. దీంతో చంద్రబాబు ఎటువంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా రాజకీయం చేసుకోగలుగుతున్నారు. బీఆర్ఎస్ ఏపీలోను రాజకీయం చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే కార్యాలయ నిర్మాణానికి అవసరమైన పనులను పర్యవేక్షిస్తున్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ ద్వారా ఏపీలోకి వస్తుండగా, చంద్రబాబు అదే తెలుగుదేశం పార్టీతో తెలంగాణలో బలోపేతమయ్యేందుకు కృషి చేస్తున్నారు. ఇరువురు నేతల మధ్య ఉన్న వైరం కారణంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మంచిరోజులు వచ్చాయని సీనియర్ రాజకీయవేత్తలు సైతం అభిప్రాయపడుతున్నారు.

అయితే, తెలుగుదేశం పార్టీ తిరిగి తెలంగాణలో పుంజుకుంటే ఏ పార్టీకి లాభం? ఏ పార్టీకి నష్టం? అన్న అంచనాలపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు 12 నెలలు మాత్రమే సమయం ఉండగా.. ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ పార్టీలు కార్యాచరణ మొదలుపెట్టాయి. ప్రధానంగా అధికార బీఆర్ఎస్‌తో పాటు.. బీజేపీ, కాంగ్రెస్‌లతో త్రిముఖ పోటీ నెలకొంటుందన్న విశ్లేషణలు సాగుతుండగా.. టీడీపీ కూడా బరిలో నిలిచే అవకాశం ఉందని వినిపిస్తోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




**ఆంధ్రప్రదేశ్‌లో మద్యం కేంద్రంగా రాజకీయం సాగుతోంది. మద్యాన్ని దశలవారీగా నిషేధిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైసీపీ , తమ ప్రభుత్వం ఏర్పడ్డాక అందుకు వ్యతిరేకంగా పనిచేస్తోంది. దుకాణాలను తగ్గించినట్లు నటించి అమ్మకాలు పెంచింది. విజయనగరంలో పర్యటిస్తోన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, తాము అధికారంలోకి వస్తే మద్యం షాపుల్లో 20 శాతం గీత కార్మికులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అంటే మద్యాన్ని నిషేధిస్తామని ఆయన హామీ ఇవ్వలేదు. ఇప్పుడు చంద్రబాబుకు అవకాశం ఇవ్వరాదని భావిస్తోన్న తమ ప్రభుత్వం మద్యం నిషేధిస్తుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మీడియాకు చెప్పారు. పేరుకు ఎన్నికలకు ఒకటి రెండు నెలల ముందు నిషేధించి, గెలిస్తే ప్రజలే డిమాండ్ చేస్తున్నారని చెప్పి తిరిగి దుకాణాలను ప్రారంభిస్తారని భావించవచ్చు. వైసీపీ హామీ మేరకు మద్యం దుకాణాలను నిషేధించాలని విపక్షాలు పట్టుబడినా ఏడాదికి రూ.24 వేల కోట్ల ఆదాయాన్నిచ్చే మద్యం అమ్మకాలను ఏ ప్రభుత్వమూ వదులుకోదు. సంక్షేమ పథకాలకు ఇచ్చే నిధులన్నీ మద్యం ఆదాయంతో ముడిపడి ఉండడమే అందుకు కారణం.**

తమ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే సంపూర్ణ మద్య నిషేధాన్ని దశల వారీగా అమలు చేస్తూ, పేద మహిళల కన్నీళ్లు తుడుస్తామని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో హామీ ఇచ్చారు. ఏటా దుకాణాలను 20 శాతం తగ్గిస్తామన్నారు. ఆయన మాట నమ్మిన మహిళలు ఓట్లేసి గెలిపించారు. దశలవారీగా మద్య నిషేధం విధిస్తామని అధికారానికి వచ్చిన తరువాత పునరుద్ఘాటించింది. ప్రైవేటు దుకాణాలకు ఇచ్చిన లైసెన్సులు రెన్యూవల్ చేయలేదు. ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని ప్రకటించి దుకాణాలు తెరిచారు. ఇతర రాష్ట్రాల్లో తయారయ్యే పాపులర్ బ్రాండ్లను అమ్మకుండా స్థానికంగా తయారు చేసిన బ్రాండ్‌లను రెండు రెట్లు అధిక ధరకు అమ్ముతోంది. గత ప్రభుత్వ హయాంలో 4,380 మద్యం షాపులు ఉండగా, ఏటా రూ.18 వేల కోట్ల ఆదాయం వచ్చేది. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 శాతం దుకాణాలు తగ్గించవలసి ఉండగా, అది పది శాతానికే పరిమితమైంది. ఇప్పుడు వీటి సంఖ్య 2,934. అయినా అమ్మకాలు మాత్రం తగ్గలేదు సరికదా పరిమాణం, వాటి ద్వారా వచ్చే ఆదాయం పెరిగింది. అమ్మకాలు తగ్గిన ప్రాంతాల్లోని దుకాణాలను రద్దీ ప్రాంతాలకు మార్చారు. పాపులర్ బ్రాండ్లు దొరకడం లేదని, పక్క రాష్ట్రం నుంచి మద్యం అక్రమంగా దిగుబడి అవుతుందనే విమర్శలతో మాల్స్‌లో కూడా ప్రత్యేక దుకాణాలకు ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. ఇప్పుడు తాజాగా పర్యాటక ప్రాంతాల్లో కూడా 'టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్ (టీఎఫ్సీ)ల పేరుతో వంద వరకు మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు.




### సంక్షేమానికి ఆధారం

వైసీపీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలైన నవరత్నాల పథకాలకు మద్యం ఆదాయం ప్రధాన వనరుగా మారింది. ప్రభుత్వం ఏటా సుమారు 50 వేల కోట్ల విలువైన మొత్తాన్ని సంక్షేమ పథకాలకు నగదుగా పంపిణీ చేయాలి. అయితే గెలిచినప్పటి నుంచి ప్రభుత్వం కొన్నిటిని పూర్తిగా, కొన్నిటిని పాక్షికంగా అమలుచేస్తూ నెట్టుకువస్తోంది. సుమారు రూ.35 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లు వీటికై ఖర్చుచేస్తోంది. వీటిలో 60 నుంచి 70 శాతం నిధులు మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం నుంచి సమకూర్చుకుంటున్నారు. అంటే సంక్షేమ పథకాలకు మద్యం అమ్మకాలే ప్రధాన ఆధారం అయింది. అందువల్ల ప్రభుత్వం కూడా మద్య



# సుడిలో రాజకీయం

నిషేధాన్ని విధించే ఆలోచన చేయడం లేదు. ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికి మూడేళ్లు దాటింది. అంటే ఏడాదికి 20 శాతం చొప్పున ఇప్పటికి 2,600లకు పైగా దుకాణాలు తగ్గించాలి. కేవలం 1700 దుకాణాలు మాత్రమే ఉండాలి. అమ్మకాలు కూడా తగ్గి రూ.5 వేల కోట్లకు దిగిరావాలి. కాని వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దుకాణాల సంఖ్య 3 వేల వరకు ఉంది. అమ్మకాలు రూ.25 వేల కోట్లు పెరిగాయి. మద్య నిషేధంపై విపక్షాలు ఎంతగా డిమాండ్ చేస్తున్నా దీనిపైనే దీనినే ప్రధాన ఆదాయ వనరుగా ఆధారపడిన ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవడం లేదు. పైగా మద్యంపై ఆదాయాన్ని అపరిమితంగా పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మద్యం ఆదాయాన్ని మరో పాతికేళ్ల పాటు తాకట్టు పెట్టి.. అప్పులు తెచ్చుకుని విచ్చలవిడిగా ఖర్చు పెట్టేసింది. ఇప్పుడు దీనిపై ఎంతగా ఆధారపడిందంటే మద్య నిషేధం కాదు



**తురగా నాగభూషణం**
**సీనియర్ జర్నలిస్ట్**

కదా కనీసం దుకాణాల్ని కూడా నియంత్రించ లేదు. ఎందుకంటే ఈ మూడున్నరేళ్లలో ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏం లేదు...కేవలం నగదు పంపిణీకి మీటలు నొక్కడం తప్ప.

**మద్యంతో లక్ష కుటుంబాలు ఛిద్రం**

రాష్ట్ర ప్రభుత్వ దుకాణాల్లో అమ్ముతున్న మద్యం లక్షల కుటుంబాలను ఛిద్రం చేసింది. ప్రైవేటు దుకాణాల లైసెన్సులు రద్దుచేసి తామే మద్యం అమ్ముతామని ప్రభుత్వం ప్రకటించ దంతో, దీనివల్ల ధరలు తగ్గుతాయని మద్యం ప్రియులు సంబరపడ్డారు. తీరా దుకాణాలకు వెళ్లాక కంగుతిన్నారు. అప్పటి వరకు లభించిన పేరెన్నికగన్న బ్రాండ్లేవీ అక్కడ లేవు. ఎప్పుడూ వినని, తెలియని పేర్లతో మద్యం సీసాలు కనిపించాయి. పైగా ధరలు రెండు రెట్లు పెంచి అమ్ముతున్నారు. గతంలో రూ.50 లకు లభించే క్వార్టర్ చీప్ బాటిల్ ధర రూ.160లుగా ఉంది.

వైసీపీకి చెందిన నాయకులే మద్యం తయారీని చేపట్టి ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నారని విపక్షాలు ఆరోపించడం కూడా తెలిసిందే. నాసిరకం మద్యాన్ని రెండు మూడు రెట్ల ధరలకు అమ్మడంతో మద్యం మాఫియా చెలరేగిపోయింది. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల నుంచి కూడా మద్యాన్ని అక్రమంగా తెచ్చి విక్రయించడంతో ప్రభుత్వం మద్యం ధరలు కాస్త తగ్గించింది. అయినా గతంతో పోలిస్తే వాటి ధరలు రెట్టింపుగానే ఉన్నాయి. పెరిగిన మద్యం ధరలతో నాటుసారా సరఫరా కూడా యధేచ్ఛగా సాగుతోంది. నాటుసారా తాగి జంగారెడ్డిగూడెంలో 17 మంది మరణించడం తాజా సంఘటన. భవన నిర్మాణ కార్మికులైతే మద్యం అలవాటును మానుకోలేక సంపాదన మొత్తాన్ని ప్రభుత్వ మద్యం దుకాణాలకే అర్పించి జేబులు, ఆరోగ్యం గుల్లచేసుకుంటున్నారు. మొత్తంగా మద్యం వల్ల ఏపీలో పేదల బతుకులు చితికిపోయాయి.

**మద్యం కేంద్రంగా రాజకీయం**

మరో పదహారు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానుండగా, గెలుపు దిశలో అన్ని పార్టీలు ప్రజలకు పలురకాల హామీలు ఇస్తున్నాయి. తమ పార్టీ అధికారంలోకి వస్తే 20 శాతం మద్యం దుకాణాలను గీత కార్మికులకు కేటాయిస్తామని ఉత్తరాంధ్రలో పర్యటిస్తోన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. వేరే ప్రభుత్వం వచ్చినా ఇప్పుడు అమలవుతున్న నవరత్నాల పథకాలను పేర్లు మార్చి కొనసాగిస్తారే తప్ప నిలిపివేసే ప్రయత్నం మాత్రం చేయరు. అందుకే పథకాల అమలును విమర్శిస్తున్నారు తప్పించి తాము అధికారంలోకి వస్తే మద్యాన్ని నిషేధిస్తామని చెప్పడం లేదు. ఆ కోణంలోనే టీడీపీ కూడా 'నిషేధం'పై మాట్లాడటం లేదు. టీడీపీ ప్రభుత్వం వస్తే దుకాణాలను తెరిచి ప్రైవేట్ వారితో అమ్మిస్తుంది తప్ప మద్యం నిషేధం విధానాన్ని పాలసీని అమలు చేయదు. ఆ ఆలోచనలో పడిన వైసీపీ ప్రభుత్వం కూడా రాజకీయం చేస్తోంది. మద్యనిషేధం తప్పక విధిస్తామని, ప్రస్తుతం ఎన్ని షాపులు ఉన్నాయన్నది ముఖ్యం కాదని, షాపులు ఎన్ని ఉన్నా 'నిషేధం' విధిస్తే మూసేయాల్సిందేనని కోలగట్ల వీరభద్రస్వామి చెబుతున్నారు. ఈ మాటలను బట్టి ఎన్నికల ముందు మద్యాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చే వీలుందని తెలుస్తోంది.

ఎన్నికలు జరిగే రెండు, మూడు నెలల మధ్య మాత్రమే నిషేధం ఉంటుంది. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మద్యం నిషేధించినట్లు ప్రచారం చేసుకోవచ్చు. తాము గెలిస్తే ప్రజలే నిషేధాన్ని తీసేయమన్నారంటూ వాదించి మద్యం దుకాణాలు తెరవవచ్చన్నది ప్రభుత్వ ఆలోచన. ఒక వేళ చంద్రబాబు గెలిస్తే మద్య నిషేధం తీసేస్తారని, అప్పుడు తాము మద్యనిషేధం విధించగా, ఆయన తీసేశారని ప్రచారం చేసుకోవచ్చన్నది వైసీపీ భావనలా ఉంది. ఏదైనా ప్రజల రక్తం పీల్చి దానిని మరల వారికే సంక్షేమాల పేరుతో ఇచ్చి రాజకీయం చేయడం మాత్రం ప్రాంతీయ పార్టీలకు అలవాటైపోయింది. ★



# 'సురస' పరీక్షలో

రామాయణం ఒక మహాసాగరం అయితే, ఆ సాగరంలో లభించే రకరకాల ముత్యాలు, రత్నాలు, పగడాలు, ఇతర అమూల్యమైన సంపద వంటివే అందులోని పాత్రలు. అలాంటి పాత్రలలో నాగమాత సురస పాత్ర కూడా చెప్పుకోదగ్గదే.

సీతాన్వేషణకు హనుమ దక్షిణ దిక్కున నూరుయోజనాల సముద్రాన్ని లంఘించవలసి ఉంది. ఆయన ప్రయత్నాన్ని ఆకాశం నుంచి గమనిస్తున్న దేవతలు, 'ఈ కార్యాన్ని హనుమంతుడు సాధించగలడా? అందుకు తగిన పట్టుదల, చాతుర్యం, బుద్ధికుశలత, శారీరక శక్తి ఆతనికి ఉన్నాయా? పరీక్షించాల్సిందే' అనుకున్నారు. నాగుల తల్లి 'సురస' ను రప్పించి, కొండంత పరిమాణంలో, పెద్ద కోరలతో – భయంకరమైన రాక్షసిలా మారవలసిందిగా ఆదేశించారు. వారి ప్రణాళిక మేరకు, హనుమ సముద్రాన్ని లంఘిస్తున్న సమయంలో ఆమె అకస్మాత్తుగా పైకి లేచి ఆయన శక్తియుక్తుల్ని పరీక్షించాలి.

దేవతల ఆనతిని ఆచరణలోకి తెచ్చింది సురస. 'హనుమా! నా అంగీకారం లేకుండా నన్ను దాటిపోలేవు. నా నోటిలోకి పోవాల్సిందే. నేను మళ్లీ నోరు మూసే లోపల నువ్వు బయటికి రాగలిగితేనే బతికిపోతావు. లేదా, నీ కంటే ముందు వేలాదిమంది లానే నీ జీవితమూ నా పాలౌతుంది!' అన్నది.

ఆమె హెచ్చరికలకు హనుమ సమాధానమిస్తూ, 'సీతమ్మ జాడ కనిపెట్టడం కోసమని వెళుతున్నాను. ఆమె ఆచూకీ తెలుసుకుని, రాముడికి ఆ సమాచారం తెలిపి నీవు చెప్పిన ప్రకారం చేస్తాను. ప్రస్తుతానికి నన్ను వదిలిపెట్టు తల్లీ! నేను సత్యమే మాట్లాడుతున్నాను. మాట తప్పను' అన్నాడు.

'కుదరదు. నీకెంత పని ఉన్నా..లేకున్నా సరే. ఇప్పుడే నా నోటిలో ప్రవేశించాలి. నేను నిన్ను ముందుకు పోనివ్వను' అటకాయించింది.

ఓం ఆధ్యాత్మికం

❋ తాత్వికత ❋

# ఫలించని పయనం

అది ఓ ఆదివారం. ఓ ధనవంతుడు తన ఇంటి బాల్కనీలో పడకుర్చీలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇంతలో ఆయన దృష్టి ఓ మూలగా వెళ్తున్న చీమ మీద పడింది. అది తనకన్నా అనేక రెట్లు పెద్దదయిన ఓ ఆకును తీసుకుపోతోంది. అదేమీ హడావుడి పడటం లేదు. ఎంతో జాగ్రత్తగా నెమ్మదిగా సాగుతోంది.

ధనవంతుడికి అది ఆశ్చర్యం కలిగించింది.

ఆయనకు ఇప్పుడు మరింత ఆశ్చర్యం కలిగింది. కారణం, దానికి నేల మీద ఓ తీపి పదార్థం కనిపించగా దాన్ని ఆకు మీదకు తీసుకుని పోతోంది. మధ్యలో దానికి కొన్ని అడ్డంకులు రావడంతోనే అది వాటిని ఎంతో నేర్పుతో ఓర్పుతో అధిగమించి ముందుకు పోతోంది.

చీమ పట్టుదల ప్రయాణం ఆయనను ఆలోచనలో పడేసింది. అది చివరికి తన గమ్యస్థానానికి చేరుకుంది. అది చీమలపుట్ట. అది చిన్నదే కానీ లోతైనదిలా కనిపించింది. చీమ తన దగ్గరున్న ఆకుతో సహా అందులోకి ప్రవేశించలేక పోయింది. తను మాత్రమే వెళ్లే

**దోర్బల పూర్ణిమాస్వాతి**

సూక్ష్మగ్రాహి అయిన హనుమ 'అయితే సరే! నీ నోరు బాగా తెరువు' అనడంతో సురస రెండు యోజనాల బారున నోరు తెరిచింది. హనుమంతుడు నాలుగు యోజనాల ఎత్తుకు పెరిగాడు. పోటీగా సురస ఐదు యోజనాల వెడల్పున నోరు తెరిచింది. హనుమంతుడు ఇంకో నాలుగు యోజనాల పెరిగాడు. సురస కూడ పోటీగా తన నోటిని పది యోజనాలు చేసింది. మరుక్షణంలో హనుమంతుడు దోమంత చిన్నగా మారిపోయి, సురస నోట్లోకి దూరాడు. అంతలా తెరిచి ఉంచిన ఆమె నోరు మూత పడేలోగా తిరిగి బయటకు వచ్చి నిలబడ్డాడు!

సురస నవ్వి హనుమంతుడి చాతుర్యానికి ముచ్చటపడింది. 'ఎంత బుద్ధిబలమయ్యా నీది! సీతమ్మను రాముడితో కలిపినవాడు హనుమ' అన్న ప్రఖ్యాతిని పొందుతావు' అనుకుంది. 'నిన్ను చూస్తుంటే సంతోషం కలుగుతోంది హనుమా! నేను పెట్టిన పరీక్షలో నెగ్గావు. ఇంత సునిశిత బుద్ధి కలిగిన నీవు సీత జాడను కనుగొని, కాపాడగలవు. నీ అన్వేషణ తప్పక ఫలిస్తుంది. వెళ్లిరా నాయనా' అని ఆశీర్వదించింది.

# విజేత హనుమ

'సురస' అంటే ఎవరో కాదు.. మన అహంకారమే. అది ఎంతగానైనా విస్తరించగలదు. దానికి అంతంటూ ఉండదు. ఒకసారి పెరిగితే తగ్గించటం కష్టం! మన చుట్టూ ఉన్న వారి అహంకారం పెరిగిపోయినప్పుడు, మనం ఇంకా ఒదగాలి.

అలా కాకపోతే ఆ వైరుధ్యాలు మనల్ని మింగేస్తాయి. హనుమంతుని మాదిరి, మన మనసూ సూక్ష్మంగా ఉంటే మనల్ని మనం కాపాడుకోవటమే కాదు.. అహంకారంతో ఉబ్బిపోయి ఊపిరాడకుండా ఉన్న వారికీ సాయం చేయగలుగుతాం. ★



వీలుంది. ఓ గంట పాటు ఆకును తీసుకుని ప్రయాణించిన చీమ ఇప్పుడేం చేయాలి. ఆకును పుట్ట బయటే విడిచిపెట్టి తను మాత్రమే లోపలికి వెళ్లవలసిన పరిస్థితి. అటువంటప్పుడు చీమ ఇంతసేపూ చేసిన ప్రయాణం వృథానే కదా! అనిపిస్తుంది. ఇంతోటి దానికి అది ఇంతగా శ్రమించకుండా ఉండాల్సింది కదా అనిపిస్తుంది చూసేవారికి. ★

❄ 'మొక్క'బడి ❄

# సకల వ్యాధులకు ఔషధం శంఖపుష్పి



శంఖపుష్పి, శంకుపుష్పం అనేది... పాకుతూ పెరిగే మొక్క సాధారణంగా అలంకరణ కోసం దీనిని పెంచుతుంటారు. వినాయకచవితి పత్రి పూజలో కూడా దీనిని వాడతారు. నీలం, తెలుపురంగు పూలు పూసే ఈ మొక్క ఎన్నో ఔషధ గుణాలు కలిగిన ఇది కేవలం అలంకరణకు, పూజకు మాత్రమే కాక ఔషధాల తయారీలోనూ ఉపయోగపడుతోంది. దీని ఆకులు, వేర్లు, విత్తనాలు, పువ్వులు అన్నింటినీ రకరకాల వ్యాధుల నివారణకు ఆయుర్వేదంలో వాడతారు.

శంఖపుష్పం మెదడుకు మంచి టానిక్‌లా పనిచేసి, మేధాశక్తిని, ధారణశక్తిని, తెలివితేటల్ని పెంచుతుంది. రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగు పరుస్తాయి. కళ్లు, గొంతు సమస్యల్ని నివారిస్తుంది. చర్మం, మూత్ర సంబంధ వ్యాధుల్ని నయం చేస్తుంది. ఒత్తిడి, నీరసం, మతిమరపు, నిద్రలేమి, కంటిచూపు సమస్యలు, జుట్టు రాలిపోవటం, చర్మం వదులుగా అవటం వంటి సమస్యలకు ఈ పూలను ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. ఇంకా ఈ మొక్క చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఈ పూల కషాయాన్ని లేదా టీని తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది. శరీరంలో హానికరమైన కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తగ్గుతాయి.

కంటి చూపు మెరుగుపడుతుంది.చాలా వంటల్లో రంగు కోసం ఈ పువ్వుల్ని వాడుతారు. వీటిని పిండిలో ముంచి, వేయించుకుని తింటారు. కాబట్టి ఈసారి నర్సరీకి వెళ్లినప్పుడు ఓ శంకుపూల మొక్కను తెచ్చుకోవడం మరచిపోవద్దు. ★




సాయం సమయంలో మిహిరుడు నదీతీరంలో కూర్చుని ఉన్నాడు. విక్రమాదిత్య మహారాజు పట్టాభిషేక మహోత్సవం జరిగి నాలు గేళ్లు గడచిన సందర్భంగా నగరమంతా వేడుకలు జరుగుతున్నాయి. మహారాజు రాజ్యమంతటా ఉన్న శకులను పారద్రోలి దేశంలో శాంతిభద్రతలను నెలకొల్పాడు. పట్టాభిషేకమయిన తరువాత తాను మిత్రుని దర్శించనే లేదు. బహు వ్యాపకాలలో నిమగ్నుడైన మహారాజు తనను పిలిపించలేదు.

"మిహిరా!" అన్న పిలుపుతో తల తిప్పి చూసిన మిహిరునికి తండ్రి శిష్య సమేతుడై కన్పించాడు. ఉజ్జయినీ నగరంలో తన తండ్రి గురుకులం ప్రసిద్ధి చెందినది. భరతఖండమంతటా ఆయన విద్యా బోధన పేరు పొందినది. ఎందరో విద్యార్థులు ఆదిత్య దాసు వద్ద చదువుకుంటున్నారు.

మిహిరుడు లేచి నిలబడి "జనకుల రాకను గమనించ లేదు. క్షంతవ్యుడను" అని అన్నాడు. ఆదిత్య దాసు "వీరికి ఈనాడు భూభ్రమణం గురించి తెలియ చెప్పాను. నీవు మరింతగా వివరించి చెప్పు!" అని చెప్పి వెళ్లిపోయాడు.

మిహిరుడు మనసులోనే సూర్యదేవునికి నమస్కరించి, తండ్రి పాదపద్మములకు ప్రణమిల్లి, విద్యార్థులతో వివరణాత్మకంగా చెప్పసాగాడు.

"మనకు కన్పించినవే నిజమని విశ్వసించడం మానవ నైజం. సూర్యుడు తూర్పున ఉదయించడం, పశ్చిమాన అస్తమించడం ప్రత్యక్షంగా కనిపిస్తుంది. వాస్తవానికి భూమి తన చుట్టూ తాను తిరుగు తున్నది. సూర్యుడే భూమి చుట్టూ తిరుగుతున్నట్లు అన్పించడం భ్రమ మాత్రమే."

"కానీ అలా విశ్వసించాలంటే కష్టంగా ఉంది" అని ఒక శిష్యుడన్నాడు.

"ప్రత్యక్ష విషయాన్ని కాదనడం ఎలా?" అని మరో శిష్యుడన్నాడు.

"సత్యానికీ, భ్రమకూ ఉన్న తేడాను గమనించవచ్చును. మనమొక పర్యాయం నౌకా విహారం చేద్దాం, రండి!" అని చెప్పి మిహిరుడు నదీ తీరానికి దారితీసి, చిన్న నావలో శిష్యులను ఎక్కించి, తానూ ఎక్కి, నావను నడవసాగాడు.

"ప్రవాహ వేగంతోనే నావ కదులుతోంది కదా! మీరు కూడా నడపడం ఎందుకు?" ఎవరో అన్నారు.

మిహిరుడు మరింత వేగంగా తెడ్డు వేస్తూ, "ఒకసారి మీరందరూ ఒడ్డు వైపు దృష్టి సారించండి!" అన్నాడు.

"నావ ఎంత వేగంగా కదులుతోంది!" అన్న ఒక శిష్యుడితో మిహిరుడు అన్నాడు. "ఒడ్డున ఉన్న చెట్లు కదలడం లేదా?" అని.

"అవును, చెట్లు రెండవ దిక్కుగా కదులుతున్నాయి."





పాలంకి సత్య

“చెట్లు కదలడం లేదు. కదులుతున్నట్లుగా మీకు అన్పిస్తోంది. అలాగే భూమి కదులడం కూడా వాస్తవం. సూర్యుడే కదులుతున్నట్లనిపించడం భ్రమ.”

“గురుపుత్రా! ఈ విషయాన్ని మీరెట్లు కని పెట్టినారు?”

“నేను కనుగొనలేదు. ఈ విషయం తెలిసిన వారు ఎప్పటి నుంచో భరతఖండంలో ఉన్నారు. ఆర్యభట్టు ఈ సంగతి ఎప్పుడో గ్రంథస్థం చేశాడు.

***అనులోమ గతిర్నౌస్థః***
***పశ్యత్య చలం విలోమగః యద్వతే***
***అచలాని భాని తద్వతే***
***సమపశ్చిమగాని లంకాయాం”***

“ఆర్యభట్టు జైన ధర్మావలంబి కదా!” అన్న శిష్యునితో మిహిరుడు “అయిననేమి?” అని ప్రశ్నించాడు.

శిష్యుడు మౌనం వహించాడు.

“ముక్తి పొందడానికి అనేక మార్గాలున్నాయి. ఏ మార్గమైనా అవలంబించవచ్చు. ఖగోళ శాస్త్రానికి జైనులూ, వైద్యశాస్త్రానికి బౌద్ధులూ చేసిన సేవ మరచి పోకూడదు. పారసీక దేశంలో అగ్నిని ఆరాధించే సంప్రదాయమున్నదట. ఎవరినీ కించ పరచకూడదు. ఏ మార్గం



గొప్పదో చెప్పడం ఎవరికి సాధ్యం?” అంటూ మిహిరుడు నావను ఆపి, నెమ్మదిగా శిష్యులు దిగిన తరువాత తాను దిగాడు.

“తిరుగుతున్నది భూమేనని గ్రహించారు కదా! మనకు కనిపించేదంతా వాస్తవం కాదు. మహర్షు లందుకే ‘సర్వమూ మాయ’ అని ప్రవచించారు.”

* * *

విక్రమాదిత్యుడు రథం మీద తండ్రి నివసిస్తున్న వనానికి చేరుకున్నాడు. ఆశ్రమానికి యోజన దూరంలోనే రథాన్ని నిలిపి, కాలి నడకన తండ్రి కుటీరానికి చేరుకుని, జననీ జనకులకు సాష్టాంగ ప్రణామం చేశాడు. వారి అనుమతిపై దర్భాసనం మీద కూర్చున్నాడు.



“కుమారా! అవంతీ రాజ్యంలో శాంతిభద్రతలు నెలకొల్పావనీ, శకులను పారద్రోలావనీ తెలిసింది. పరమశివుని ప్రసాదంగా లభించిన పుత్రుడవు నీవు. పుత్రపౌత్రాభివృద్ధిగా చిరకాలం వర్ధిల్లాలని ఎల్లవేళలా ప్రార్థిస్తున్నాం. నీ రాజ్యంలోని ప్రజల వలెనే భరతఖండ వాసులందరూ సుఖంగా ఉండేటట్లు చేయడం నీ కర్తవ్యం.”

“జనకుల ఆజ్ఞను శిరసావహించగలను.”

“గుప్తవంశీయులు మగధ చక్రవర్తులుగా పాలించిన కాలంలో భరతభూమి వైపు అన్యదేశాధి నేతలెవరూ కన్నెత్తి చూడడానికి సాహసించలేదు. పారశీరాజు, అస్సీరియా రాణి ప్రయత్నించి విఫలు లైనారు. ఆపైన గ్రీకు రాజు అలెగ్జాండరు, అతని వారసుడు సెల్యూకస్ సింధునదిని దాటారు. కానీ వితస్తా (నేటి జీలం)నది నుండి వారికి తిరుగోమనం తప్పలేదు. గ్రీకులనే స్కంధగుప్త చక్రవర్తి శ్వేత హూణులని అన్నాడు.”

విక్రమాదిత్యుడు తండ్రి మాటలను భక్తిశ్రద్ధ లతో వింటున్నాడు.

“ఇవి నీకు తెలియనివి కావు. భరతవర్షమంత టినీ ఏకచ్ఛత్రం క్రిందకి తీసుకొనిరావడం నీ ప్రస్తుత కర్తవ్యం. ఏనాడైతే భరతభూమిలో అంతఃకలహాలు ఆగిపోతాయో ఆనాడే దురాక్రమణలు ఆగిపోగలవు. రాబోవు శరదృతువులో నీ దిగ్విజయయాత్ర ఆరంభ మగును గాక.”

“పితృదేవుల ఆజ్ఞ”

ప్రొద్దుట జపమూ, పూజా కార్యక్రమమూ పూర్త యిన తరువాత ఆదిత్యదాసు మిహిరునితో “కుమారా, నీ విద్యాభ్యాసం ముగిసిన సందర్భంగా నీకు స్నాతకం నిర్వహించవలసి ఉన్నది. ముహూర్తం నిర్ణయిం చాను. బంధువులు సన్నిహితులైతే మంగళ ప్రదమవు తుంది. ఇవాళే అందరకూ ఆహ్వాన పత్రికలు పంపాలి!” అన్నాడు.

బ్రహ్మచర్య దీక్షలో ముప్పది మూడు నియ మాలకు లోబడి విద్యను అభ్యసించాలని సనాతన ధర్మం. తెలిసి కానీ, తెలియక కానీ, ఆపద్ధర్మంగా కానీ నియమాలను ఉల్లఘించవలసి రావచ్చు. అటువంటి పొరపాట్లకు చేసికొనవలసిన ప్రాయశ్చిత్త కర్మకు స్నాతకమని పేరు. స్నాతక క్రియ తరువాతే వివాహ అర్హత లభిస్తుంది. మిహిరుడు

“మీ ఆజ్ఞ ప్రకారం ఆహ్వాన పత్రిక లను రాయగలను” అన్నాడు.

* * *

స్నాతక క్రియకు మిహిరుని మేనమామ తన భార్యతో, కుమార్తెతో వచ్చినాడు. మేనకోడలే కోడలుగా రావలెనన్నది మిహిరుని తల్లి ఛాయాదేవి కోరిక. ప్రాయశ్చిత్త కర్మకాండ పూర్తయ్యాక మేనమామ “నీ భవిష్యత్కార్య క్రమమేమిటి?” అని మిహిరుడిని అడిగాడు. ఖగోళశాస్త్రంలోని విశేషాం శాలు నేర్చుకోవడానికి పాటలీపుత్రం లేదా వారణాసి వెళ్లాలనుందని మేనల్లుడు సమాధానమిచ్చినాడు.

“శిల్పశాస్త్రం కానీ, చిత్రలేఖనం కానీ పఠించావా?”

“ఖగోళ, జ్యోతిషశాస్త్రాలే నాకు ఆనందదాయ కములు. వాటికి అనుబంధంగా శిల్ప, వాస్తు, వైద్యశాస్త్రాలను నేర్చుకోవాలని కూడా ఉంది. ఏ

**ఎండీవై రామమూర్తి స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**

విద్యలోనైనను ప్రాథమికాంశాలు నేర్చుకొవడం మంచిది కదా!”

మేనమామ సంభాషణను పొడిగించలేదు.

* * *

స్నాతకమైన వారానికి ఆదిత్యదాసు “కుమారా, ఖగోళశాస్త్రంలో విశేషజ్ఞాన సముపార్జనమనకు సూర్యదేవుని దయ ముఖ్యం. ఉజ్జయినికి కొంచెం దూరంలోనే కాపిత్థక క్షేత్రంలో భానుని మందిర మున్నది. అక్కడే ఉండి సూర్యుని ఆరాధించడం నీకు శ్రేయస్కరం. అను నిత్యమూ సూర్యదేవుని పూజిస్తూ, త్రిసంధ్యలలోనూ గాయత్రీ మంత్ర జపం కావిస్తూ ఆరుమాసాలైనా గడపడం మంచిది. ఏకభక్తం, అథశ్శయనం వంటి నియమాల గురించి మీకు చెప్పనవసరము లేదు” అన్నాడు.

“జనకుల ఆజ్ఞను శిరసావహించగలను.”

“రాబోవు రవివారం భానుసప్తమి. హస్త నీకు సాధన తార, ఆనాడే నీ సూర్యారాధన ప్రారంభ మగునుగాక.”



“కుమారా! నీవు బోధించిన తీరు బాగున్నది. త్వరలోనే నీవు ఈ గురుకులంలో బోధనాబాధ్యతను సంపూర్ణంగా స్వీకరించెదవుగాక. నాకు వానప్రస్థం స్వీకరించే అవకాశం శీఘ్రముగా లభించుగాక.” “పుత్రా! నీ వివాహం కూడా తొందరలోనే జరిగి గృహ నిర్వహణను కోడలు చేపట్టుగాక” అని అతని తల్లి అన్నది.

“చిత్తం.”

“విద్యార్థులకు పాఠాలు చెప్పే సమయమైంది. ఇవాళ నీవే వారికి అగస్త్య నక్షత్ర చలనాన్ని వివరించు!”

“పితృదేవుల ఆజ్ఞ” అని చెప్పి, తండ్రికి నమస్కరించి, మిహిరుడు శిష్యులు కూర్చున్న కుటీరంలోనికి ప్రవేశించినాడు. గురుప్రార్థన, సూర్యస్తుతి పూర్తి అయిన తరువాత పాఠం ప్రారంభమైంది.

“అగస్త్యుని గురించి పురాణగాథలలో విస్తారంగా ఉంది. వింధ్య పర్వతానికి గర్వభంగం చేశాడనీ, వాతాపి, ఇల్వలులనే రాక్షసులను సంహరించినాడనీ మీరు చదువుకొని ఉంటారు. అట్లే అగస్త్యమహర్షి సముద్ర జలమంతటినీ తాగి వేసినాడనీ, సముద్రంలో ఉన్న రత్నాలూ, ప్రకాశ వంతంగా కనినిపించాయనీ గ్రంథాలలో ఉన్నది.”

మరికొన్ని ఖగోళ విషయాలు వివరించి, పాఠం ముగించి, కుటీరం వెలుపలకు వచ్చిన మిహిరునకు తండ్రి కన్పించాడు.

“కుమారా! నీవు బోధించిన తీరు బాగున్నది. త్వరలోనే నీవు ఈ గురుకులంలో బోధనాబాధ్యతను సంపూర్ణంగా స్వీకరించెదవుగాక. నాకు వానప్రస్థం స్వీకరించే అవకాశం శీఘ్రముగా లభించుగాక.”

“పుత్రా! నీ వివాహం కూడా తొందరలోనే జరిగి గృహ నిర్వహణను కోడలు చేపట్టుగాక” అని అతని తల్లి అన్నది.

“మీ ఆశీర్వాదమే నాకు శ్రీరామరక్ష” మిహిరుడు అన్నాడు.

* * *

మిహిరుడు కాపిత్థక క్షేత్రంలోనే ఉంటూ, సూర్యదేవుని ఆరాధించ సాగాడు. ఉదయమే నదిలో స్నానం, ఆపైన సంధ్యావందనం, జాముసేపు గాయత్రీ మంత్ర జపం పూర్తి చేసికొని ఆలయ పూజా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం, మధ్యాహ్న సంధ్యావందనం, గాయత్రీ మంత్ర జపం, స్వామికి నివేదించిన పదార్థాలతో భోజనం, సాయం సమయంలో నదిలో స్నానం, గాయత్రీ జపం, సంధ్యా వందనం, రాత్రి దేవాలయ ప్రాంగణంలో నేల మీద నిద్ర. భగవదారాధన తప్ప వేరే ఆలోచన లేదు.

శరదృతువు ప్రారంభమైనది. వానలు వెనుక పట్టాయి. ఒకనాటి సాయంకాలం భగవత్సన్నిధిలో మహారాజు విక్రమాదిత్యుడు పూజా సమయంలో కన్పించినాడు. సేవ పూర్తయిన తరువాత వెలుపలకు వచ్చిన మిత్రునివైపు మిహిరుడు ప్రశ్నార్థకంగా చూపులు పరపాడు.

“యుద్ధ యాత్రకై రాబోవు అష్టమీ మంగళ వారం ప్రయాణమవుతున్నాను. నా యాత్ర దిగ్విజయంగా సాగాలని స్వామిని ప్రార్థించడానికై వచ్చాను”.

ఆలయ ప్రాంగణంలో ఇద్దరూ ఆసీనులైనారు.

“జనకుల వద్ద నా విద్యాభ్యాసం పూర్తయింది. పాటలీపుత్రంలో, కాశీనగరంలో ఆచార్యుల వద్ద విశేషాంశాలను నేర్చుకోవలసి ఉన్నది. ముందుగా గ్రహరాజు రవిని ప్రార్థించి, ప్రసన్నుని కావించుకునే ప్రయత్నంలో ఉన్నాను”.

విక్రముడు నాలుగు సంవత్సరాలుగా రాజ్య నిర్వహణ ఎలా నిర్వహిస్తూ ఉన్నవాడో చెప్పి “మిహిరా, కర్తవ్య దీక్షలో కాలం గడచిపోతోంది. పురుషార్థాలలో ధర్మమే ప్రథమ స్థానంలో నిలబడుతుంది. సుఖమనే మాట పాలకుల విషయంలో ఉండనే ఉండదు కాబోలు. మనసులోని భావాలు ముఖం మీద కనిపించనివ్వరాదు. శత్రువులపై విజయం సాధించడం మీదనే దృష్టి నిలపాలి. ఏది కర్తవ్యం, ఏది నిషిద్ధం అని అనుక్షణం ఆలోచిస్తూ రాజతంత్రంలో నిమగ్నమవుతూ, మంత్రుల సలహాలతో కార్య నిర్వహణ చేస్తూ, అన్ని దిక్కులా అపాయ ముందని గుర్తుంచుకుంటూ, ఎవరినీ నమ్మలేని పరిస్థితిలో ఉండే రాజులకు...” అన్న స్నేహితుని వ్యాక్యాలను మిహిరుడు “ఆనందం ఇవ్వగలిగినది ఒక్కటే, అది ప్రియమైన కాంతతో సమాగమం” అని పూర్తి చేశాడు. వాక్యపూరణ చేసిన తర్వాత అతడు ఆశువుగా శ్లోకరూపంలోనూ తన భావాన్ని వర్ణించాడు.

***‘ఆకారం వినిగూహతాం రిపు బలం జేతుం సముత్తిష్ఠతాం***

***తంత్రం చింతయితాం కృతాకృత శత వ్యాపార శాఖాకులం***

***మంత్రి ప్రోక్త నిషేవితాం క్షితి భుజామా శంకినాం సర్వతో***

***దుఃఖాంభోనిధి వర్తినాం సుఖలవః కాంతా సమాలింగనం’*** అంటూ.

విక్రమాదిత్యుడు ఆశ్చర్యంగా “మిహిరా!” అన్నాడు

“ఆశ్చర్యమెందుకు? నేను శ్లోకం రచించినందుకా?

“నీవు కవిత్వం చెప్పలేవని నేనేనాడూ అనుకొనలేదు. అను నిత్యం దుఃఖసాగరంలో మునిగి తేలుతూ ఉండే వారికి సుఖ లేశమైనా లభించేది మిత్రుల సన్నిధిలోనని నేను చెప్పవలెననుకున్నాను. నీవు ప్రేయసీ ప్రసక్తి తేవడం ఆశ్చర్య కారకమైనది. నా కంటే వయసులో చిన్నవాడివి కదా!”

“నేను నిన్ను ఉద్దేశించి మాత్రమే అన్నాను”

“సఖుడా! కౌటిల్యుని అర్థశాస్త్రం చదవలేదా; భార్యా సన్నిధిలో సైతం జాగ్రత్త వహించవలెనని ఆయన చెప్పలేదా?

“అది సామాన్య మానవులకు వర్తింప చేయ తగిన నియమం. నీ వంటి సుందరుని, మహావీరుని, విద్యావంతుని, కళాకోవిదుని పొందిన యువతి ఏనాడూ ద్రోహచింతనను చేయదు.

విక్రమాదిత్యుడు సన్నగా నవ్వి “మిత్రధర్మంలో నిన్ను మించినవారు లేరు” అన్నాడు.

స్నేహితులిద్దరూ శయనించిన తర్వాత మిహిరుని మనసులో సందేహం తలెత్తింది. “ప్రియా సమాగం ప్రసక్తిని తాను విక్రముని పరంగానే చేసినాడా? తన మనస్సులో వివాహ వాంఛ కలుగుతున్నదా? సూర్యారాధనలో నిమగ్నుడై ఉండాలే తప్ప వేరే ఊహలు రానివ్వరాదు. తన మనస్సు చంచలం కాకుండా ఆదిత్యుడే అనుగ్రహించుగాక”. **(సశేషం)**

20. సభలో ఉన్న న్యాయమూర్తులు, న్యాయ సలహాదారులు న్యాయాన్ని ప్రకటించటంలో రాజుకు తోడ్పడాలి. వారు నిర్భయులుగా, స్వతంత్రులుగా ఉంటూ, రాజు పొరపాటు చేయకుండా నిరోధించ గలిగేవారు కావాలి. వివాదానికి దిగినవారిపై రాజు అనుచిత శిక్ష విధిస్తున్నట్లయితే, సలహాదారులు, న్యాయమూర్తులు రాజును వారించాలి. విచారణ ప్రక్రియలో సహకరించే న్యాయమూర్తి తన అభిప్రాయాన్ని కచ్చితంగా ప్రకటించాలి. ఒకవేళ రాజు దానిని పెడచెవిన పెట్టినా, న్యాయమూర్తి తన ధర్మాన్ని నిర్వర్తించిన వాడవుతాడు. రాజుకు ప్రియమైన మాటలు చెప్పటంగాక, తన కర్తవ్యాన్ని నిర్వహించి తీరాలి. ఇందులో విఫలుడైన న్యాయ మూర్తి దోషి అవుతాడు.

21. నాగరికత ముందుకు సాగినకొద్దీ, రాజుపైన కార్యభారం పెరగటంతో, వివాదాలనన్నింటినీ స్వయంగా విని తీర్పునివ్వటం అలవికాని పని అయ్యింది. అప్పుడు వృత్తిపరంగా న్యాయ మూర్తులను నియమించడం ఆరంభమైంది. న్యాయమూర్తి కావడానికి ఉన్నతమైన అర్హతలు ఉండాలి. నిరాడంబరునిగా, నియంత్రణ కల్గిన వానిగా ఉండాలి. నిష్పాక్షిక వైఖరితో, అచంచలంగా, దైవభీతి గలవాడై ఉండాలి. కోపానికి దూరంగా ఉండి, ధార్మిక జీవనం గడిపేవాడు కావాలి. శ్రమించే స్వభావం గలవాడు కావాలి. మంచి వంశంలో పుట్టినవాడై ఉండాలి.

## దొంగ సాక్ష్యం ఆనాడు పరమ నీచమైనది






జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్
సుప్రీంకోర్టు న్యాయమూర్తి

22. కాలక్రమేణ న్యాయాధికారుల బృందాలు పెరిగి, రాజుకు ఈ పని నుండి వెసులుబాటు నిచ్చాయి. అయితే, ఆనాటికీ అత్యున్నత స్థాయిలో తీర్పు చెప్పే బాధ్యత, అవకాశమూ రాజుపై ఉండేది. మౌర్యుల పాలనాకాలానికే, స్వతంత్రంగా వ్యవహరించే న్యాయవ్యవస్థ రూపుదిద్దుకొంది.

చ) ప్రాచీన హిందూ దేశ న్యాయవ్యవస్థలో నీతి–నిజాయితీ.

23) ఇప్పుడు నేను ఆనాటి న్యాయమూర్తుల సామర్థ్యం ఏ స్థాయిలో ఉండేదో, వారు పాటింప వలసిన నియమ నిబంధనలు ఏమిటో కొద్దిగా చెప్పాలని అనుకుంటున్నాను. న్యాయమూర్తికి ఉండవలసిన అత్యంత ప్రాథమిక లక్షణం– నీతి నిజాయితీలతో వ్యవహరించటం, వ్యక్తులపట్లగాని, సమూహాలపట్ల గాని రాగం (అభిమానం) ద్వేషం (వ్యతిరేక భావన) లేకుండా నిష్పాక్షికంగా ఉండటం అందులో ప్రధానాంశం. నిజాయితీ అనే భావనకు చాలా విస్తృతమైన అర్థం చెప్పారు. న్యాయాధి కారులకు వర్తించే నిజాయితీ సంబంధమైన నిబంధనావళి చాలా కఠినంగా అమలయ్యేది. బృహస్పతి చెప్పినది ఇలా ఉంది : "న్యాయమూర్తి తనకు లభించగల ప్రయోజనాలనుగాని, ఎదురు కాగల ప్రమాదాలనుగాని పట్టించుకోకుండా / సరకు చేయకుండా శాస్త్ర గ్రంథాలలో నిర్దేశించిన విధంగా విచారణ జరపాలి. ఈ విధంగా తన కర్తవ్యాన్ని నిర్వహించే న్యాయమూర్తి ఒక యజ్ఞాన్ని చేసినవానితో సమానంగా పుణ్యం సంపాదించుకొన్నవాడవుతాడు!"

24. న్యాయమూర్తులు నిష్పాక్షికంగా వ్యవహరించేవారుగా ఉండేందుకు చాలా జాగ్రత్తలు తీసుకొనేవారు. విచారణ న్యాయస్థానంలో నలుగురి ముందు జరగాలి. వివాదంతో సంబంధం ఉన్న వారితో న్యాయమూర్తులు విడిగా (అంతరంగికంగా) మాట్లాడరాదు. అలా మాట్లాడినట్లయితే పక్షపాతానికి దారితీయవచ్చు. "అభిమానం, ఆశ, భయం, శత్రుత్వం, అంతరంగికంగా మాట్లాడడం– ఈ ఐదూ నిష్పాక్షికతను దెబ్బతీస్తాయి, న్యాయ మూర్తులు ఏదో ఒకవైపునకు మొగ్గుచూపేటట్లు చేస్తాయి." అని ఈ శుక్రనీతిసారం చెప్పింది.

25. ఏ వివాదమైనా ఒకే న్యాయమూర్తితో విచారించి, తీర్పు ప్రకటించడం సరికాదన్న నియమమూ ఉండేది. న్యాయాధికారులు నిజాయితీ తప్పి వ్యవహరించకుండా తీసుకున్న జాగ్రత్తలలో ఇదొకటి. రాజుకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇద్దరు కలిసి, తమలో తాము తర్కించుకొని నిర్ణయం చేసినపుడు తప్పిదాలు, అవినీతి తక్కువగా జరుగుతాయని మన పూర్వికులు గుర్తించారు. న్యాయవిచారణ సమయంలో రాజు సైతం న్యాయ సలహాదారులతో కూడి, వివాదాన్ని విచారించాలి. న్యాయమూర్తులు బేసి సంఖ్యలో ఉండాలి. వేదవిదులై, వ్యవహార జ్ఞానం ఉన్న న్యాయాధికారులు ముగ్గురు లేదా ఐదుగురు లేదా ఏడుగురు ధర్మాసనంలో ఉండాలని శుక్రనీతిసారం చెబుతున్నది. ధర్మాన్ని నిర్ణయించి చెప్పేందుకు, ముగ్గురు న్యాయమూర్తులు వివాదాలను వినవలసి ఉంటుందని కౌటిల్యుడు చెప్పాడు.

26. బ్రిటిష్‌వారు ఏర్పరచిన నేటి న్యాయవ్యవస్థ మన దురదృష్టం కొద్దీ అద్భుతమైన ఈ జాగ్రత్త పట్ల శ్రద్ధ వహించడం లేదు. పొదుపు పేరుతో దిగువ న్యాయస్థానాలన్నింటిలోనూ ఒకే మున్సిఫ్ లేదా ఒకే సివిల్ జడ్జ్, లేదా ఒకే జిల్లా జడ్జ్ వివాదాలను విని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రాచీనకాలంలో వ్యయాన్ని తగ్గించాలన్న దృష్టితో కాకుండా నాణ్యమైన తీర్పులపై దృష్టి పెట్టారు.

27. న్యాయవ్యవస్థ నిజాయితీగా పనిచేసేదిగా ఉండాలని స్మృతులన్నీ కూడా నిర్దేశిస్తున్నాయి. శుక్రనీతిసారం, 'న్యాయమూర్తిగా రాజు నియమించే వ్యక్తి వివేకి, నీతిమంతుడు, సత్యవాది, న్యాయ విదుడు, కార్యవిధానాలు తెలిసినవాడూ కావాలి. చురుకుగా ఉండాలి, ఆశపోతు, కోపస్వభావి

కాకుండా ఉండాలి' అంటుంది. అవినీతి చాలా నీచమైన నేరమని భావించేవారు. నీతి తప్పిన న్యాయమూర్తికి అత్యంత కఠిన దండన విధించాలని ఆనాటి గ్రంథాలు ముక్తకంఠంతో పేర్కొంటున్నాయి. లంచం తీసుకొని, న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం సడలిపోయేలా ప్రవర్తించివానికి రాజ్య బహిష్కరణ శిక్ష విధించాలని బృహస్పతి ఆదేశించాడు. అవినీతిపరుడైన న్యాయమూర్తి, దొంగ సాక్ష్యం చెప్పే సాక్షి, బ్రాహ్మణుని మట్టుపెట్టిన హంతకుడు-ఈ ముగ్గురినీ సమానమైన అసాధారణ నేరం చేసిన వారిగా పరిగణించేవారు. అవినీతిపరుడైన న్యాయమూర్తి ఆస్తినంతటినీ స్వాధీనం చేసుకొని రాజ్యంనుండి వెళ్లగొట్టాలని విష్ణువు నిర్దేశించాడు.

జ) ప్రాచీన హిందూ దేశంలో న్యాయశాస్త్ర గ్రంథాల మీద వివరణలు, విశ్లేషణలు చేయడానికి కూడా కొన్ని నియమాలను అనుసరించారు.

28. న్యాయసూత్రాలను వివరించేందుకు, వ్యాఖ్యానించేందుకు, ఇదమిత్థమని నిర్ణయించేందుకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సూత్రాలు అమలైనాయి. సమ్యక్-యత్ శాస్త్రం, శాస్త్రోదితేన విధినా- అంటే శాస్త్రం నిర్దేశించిన సూత్రాల కనుగుణంగా వ్యాఖ్యానించడం న్యాయమూర్తుల పని. గ్రంథాలలో చెప్పిన వాటిని అన్వయించడం న్యాయమూర్తుల పని. ఈ పనిలో ఎన్నో సమస్యలు తలఎత్తేవి. కొద్దిమందికి మాత్రమే తెలిసిన అస్పష్టమైన, గూఢమైన శబ్దార్థాలను విశదీకరించడం, ఒకే చట్టంలో పరస్పర విరుద్ధంగా కనపించే అంశాలను సమన్వయం చేయడం కూడా వారి బాధ్యతే. సమన్యాయం, అందరికీ న్యాయం వంటి విస్తృత న్యాయసూత్రాలకూ, ఏదైనా చట్టంలోని అంశాలు పరస్పర విరుద్ధంగా కనిపిస్తే ఆ ఘర్షణకు పరిష్కారం వెదకడం, ప్రజలు పాటిస్తున్న ఆచారాలకూ, స్మృతులకూ మధ్య తేడా ఉంటే సర్దుబాటు చేయడం... ఇలా అనేక సమస్యలు ఉత్పన్నమౌతూ ఉండేవి. న్యాయస్థానాల నిర్వహణపైనా అనేక న్యాయసూత్రాలు రూపొందించారు. వీటిలో ధర్మశాస్త్రం, అర్థశాస్త్రాలకు మధ్య ఘర్షణ ఏర్పడే సందర్భాలను కీలకమైనవిగా భావించేవారు.

29. తీర్పు ఇవ్వడానికి ప్రాతిపదిక చేసుకోదగిన మూడు విధానాలు.

1. ధర్మశాస్త్రం, 2. అర్థశాస్త్రం, 3. ఆ ప్రాంతంలోని ఆచార వ్యవహారాలు (సదాచారం)- అని న్యాయస్థానాలు గుర్తించాయి. అర్థశాస్త్రం, స్మృతులు ఆమోదించిన న్యాయసూత్రాలే ధర్మశాస్త్రాలు. ఈ రెండు గ్రంథాల నుంచి తీసుకున్న సూత్రాలు కొన్నిసార్లు పునరుక్తికి గురైనట్లు కనిపించేవి. కొన్ని సందర్భాలలో ఒక్కొక్క వివాదంలో ఆ రెండింటి మధ్య ఘర్షణ తలెత్తేది. అలాంటి సందర్భాలలో న్యాయస్థానాలు ఏమిచేసేవి?

30. అవిరోధ అనేది మొట్టమొదటి సూత్రం. ఇరువురు ఘర్షణ పడుతున్నపుడు, వారి మధ్య ఘర్షణను పరిష్కరించే ప్రయత్నం న్యాయస్థానం చేయాలి. ఇప్పుడు దీనిని (The Principle of Harmonius Construction) అని వ్యవహరిస్తున్నారు. ఘర్షణకు సామరస్యంగా పరిష్కరించటం, కుదరనపుడు ధర్మశాస్త్రం చెప్పిన విధంగా నిర్ణయం జరగాలి. అది అభిలషణీయం. "స్మృతి -అర్థశాస్త్రం భిన్నమైన వైఖరులతో ఉన్నచోట అర్థశాస్త్రాన్ని తోసిపుచ్చి స్మృతికి అనుగుణమైన నిర్ణయం జరగాలి. కాగా రెండు స్మృతుల మధ్య లేదా ఒకే స్మృతిలోని రెండు అధికరణాల మధ్య భిన్నత్వం వ్యక్తమైన సందర్భాలలో ఏది సమన్యాయమో దానిని ఎంచుకోవాలి" అని భవిష్య పురాణం చెబుతున్నది. నారద స్మృతి కూడా ఇటువంటి సందర్భాలలో-రెండు స్మృతుల మధ్య విభేదం ఉన్నపుడు-వ్యాఖ్యానం ఇదేవిదంగా ఉండాలని నిర్దేశిస్తున్నది. లిఖిత పూర్వకంగా ఉన్న గ్రంథాలను ఆధారం చేసుకొని తీర్పు వెలువరించే సందర్భాలలో- గ్రంథాన్ని గుడ్డిగా అనుసరించటం కాక, న్యాయం చేయటమే తమ మౌలిక కర్తవ్యమనే స్పృహతో నాయ్యస్థానం వ్యవహరించాలని కూడా ఈ స్మృతి గుర్తు చేసింది. "కేవలం శాస్త్ర గ్రంథాలలోని మాటలను పట్టుకొని నిర్ణయాలు చేసే పద్ధతి పట్టుకొని వేలాడరాదని, నిర్ణయం గనుక హేతుబద్ధంగా లేనట్లయితే ధర్మహానికి పాల్పడినట్లు కాగలదంటూ" బృహస్పతి చేసిన హెచ్చరికను గమనించాలి. ఏ దేశంలో (ప్రాంతం) నిర్ణయం జరుగవలసి ఉన్నదో అక్కడి ప్రజలలో ఉన్న రూఢి (ఆచారములు, అలవాట్లు, కాణాచి) పరిగణనలోకి తీసికొని న్యాయస్థానం నిర్ణయం ప్రకటించవలసి ఉంటుందని కూడా బృహస్పతి వెల్లడించాడు. ఈ విషయంలో పొరబాట్లు జరిగిన సందర్భాలలో సాంఘిక పరిస్థితులు, దిగజారిన ఉదాహరణలను బృహస్పతి ఉదహరించాడు. "మత్స్య మాంసాలు, మద్యం, మేనరిక వివాహాలూ బ్రాహ్మణులు వర్జింపవలసినవి అయినప్పటికీ, దక్షిణ హిందూ దేశంలోని బ్రాహ్మణులలో మేనరికాలు వరిపాటి. మధ్యదేశ (ఉత్తరదేశంలో) బ్రాహ్మణులు కాయకష్టం చేస్తారు. కాబట్టి వారు మాంసాహారులు కావటం కద్దు. తూర్పు ప్రాంతాలలోని (బెంగాల్, అస్సాం) బ్రాహ్మణులు చేపలు తినడానికి అలవాటు పడినవారు, పశ్చిమ ప్రాంత బ్రాహ్మణ స్త్రీపురుషులు మద్యపానానికి అలవాటుపడినవారు కాబట్టి అక్కడ ఆచారంగా చెల్లుబాటవుతున్న పనులు చేసినవారిని దోషులుగా పరిగణించరాదు" అంటాడు బృహస్పతి.



**చాలా సందర్భాలలో వివాదాల మీద ధర్మ నిర్ణయం చేసినప్పుడు అందుకు సంబంధించి ఒక ఆచారం అమలులో ఉన్నదని రుజువు చేయటం ద్వారా జరిగేది. న్యాయ నిర్ణయం చేసేందుకు ఆధారం ఈ నాలుగింటిలో ఏదైనా కావచ్చునని నారదుడు స్పష్టం చేశాడు- 1.ధర్మశాస్త్రం 2. గతంలో న్యాయస్థానాలు చెప్పిన తీర్పు 3. ఆచారం (చరిత్ర), 4. రాజశాసనం లేదా నిర్దేశం.**

**5. ప్రాచీన హిందూ చట్టాల నిర్మాణం- ఆచారాలకు ఇచ్చిన ప్రాధాన్యం.**

31. సమాజంలో ఆచారం లేదా సదాచారం (కాణాచి) నిర్వహిస్తున్న పాత్రకు ఉన్న ప్రాధాన్యాన్ని ప్రాచీన కాలంలో ప్రభుత్వాలు గమనంలోకి తీసుకునేవి. వివిధ ప్రాంతాలలో ఎలాంటి ఆచారాలు రూఢిగా ఉండేవో వాటిని సాధికారికంగా నమోదు (రికార్డు) చేసేవి. ఒకచోట ఒక ఆచారం పాటిస్తున్నట్లుగా స్పష్టమైనపుడు, అది గౌరవించదగినది/ పాటించదగినది (ధార్యము) అని రాసి పెట్టి రాజముద్ర వేసి భద్రపరిచేవారు. అయితే అలాంటి ఆచారాలలో సమన్యాయం లేదని స్పష్టమైతే వాడుకలో ఉన్నప్పటికీ తొలగించేవారు. కాలం చెల్లిన, తప్పుదారి పట్టిన, భ్రష్టమైపోయిన ఆచారాలను (లేదా వాటిలోని కొన్ని భాగాలను) తొలగించడం సార్వభౌమాధికారి అయిన పాలకుని కర్తవ్యంగా ఉండేది. "ఏ ఆచారమైనా న్యాయ విరుద్ధంగా ఉన్నదని స్పష్టమైనపుడు గతంలో దానిని రాజముద్ర వేసి గుర్తించిన విధంగానే - మరల సమష్టి నిర్ణయ ప్రక్రియ ద్వారా రద్దు చేయాలి" అని కాత్యాయనుడు సూత్రీకరించాడు.

విశేష ప్రాధాన్యం గల ఏర్పాట్లను గమనిస్తే ప్రాచీన హిందూ న్యాయ వ్యవస్థ ఎంత అభివృద్ధి చెందినదో అర్థమవుతుంది.

32. చాలా సందర్భాలలో వివాదాల మీద ధర్మ నిర్ణయం చేసినప్పుడు అందుకు సంబంధించి ఒక ఆచారం అమలులో ఉన్నదని రుజువు చేయటం

ద్వారా జరిగేది. న్యాయ నిర్ణయం చేసేందుకు ఆధారం ఈ నాలుగింటిలో ఏదైనా కావచ్చునని నారదుడు స్పష్టం చేశాడు– 1.ధర్మశాస్త్రం 2. గతంలో న్యాయస్థానాలు చెప్పిన తీర్పు 3. ఆచారం (చరిత్ర), 4. రాజశాసనం లేదా నిర్దేశం. ఈ వరుసలో ముందు చెప్పిన దానికంటే తర్వాత పేర్కొన్నదే ఎక్కువ ప్రభావవంతమైనదిగా పరిగణిం చారు. అర్థశాస్త్రం లోనూ ఈ ప్రస్తావన ఉంది.

33. నిజానికి ఈ విధమైన ఏర్పాట్ల ప్రాముఖ్యం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అవసరం లేదు. మారుతున్న ఆచారవ్యవహారాలకు అనుగుణంగా, అదే వేగంతో న్యాయాన్ని కూడా నడిపించి ప్రాచీన హిందూ దేశ న్యాయవ్యవస్థ చట్టానికి లౌకిక భావనను ఆపాదించింది. కాలాను గుణంగానే చట్టం కూడా రూపును సంతరించు కుంటుందన్న కల్పనను మన ముందుంచింది. చట్టం శాశ్వతమైనది, కాలాతీతమైనది, స్వయం శుద్ధమైనది అనే భావనలను తోసిపుచ్చింది. కృతయుగం నాటి చట్టాలు త్రేతా ద్వాపర యుగాల నాటి చట్టాలకు భిన్నమైనవి. అలాగే కలియుగంలోని చట్టాలు కూడా. యుగరూపానుసరతః ఏ యుగంలోని చట్టాలు ఆ యుగంలోని అవసరాలకూ, సందర్భాలకూ తగినవిగా ఉంటాయి.

**6. ప్రాచీన హిందూ దేశంలో సాక్ష్యాన్ని సేకరించే చట్టం ఎలా ఉండేది?**

34. సాక్ష్యాలకు చెందిన చట్టం, సాక్ష్యాధారాలను సేకరించే విధానాలు, ప్రమాణాలు ఎంత పటిష్టంగా, దృఢంగా ఉండేవో, దానినిబట్టి ఆనాటిది ఎంత నాణ్యమైన న్యాయవ్యవస్థో గుర్తించవచ్చును. ఈ కోణం నుంచి సమకాలీన ప్రపంచంలోని ఇతర దేశాల న్యాయవ్యవస్థల కంటే, హిందూ న్యాయవ్యవస్థ ఎంత బాగా అభివృద్ధి చెందిందో అర్థమవుతుంది.

35. ప్రాచీన సమాజాలలో మానవాతీతమైన పద్ధతులతో దోషులు తమ నిరపరాధత్వాన్ని రుజువు చేసుకోవలసి వచ్చేది. అగ్నిపరీక్షలను ఎదుర్కోవలసి వచ్చేది. మధ్యయుగం ముగింపు వరకు ఇంగ్లండ్‌లో కూడా ఇవే పద్ధతులు అమలులో ఉండేవి. తమ కళ్లతో చూచినవారు నోరు తెరచి సాక్ష్యమీయగల పరిస్థితి ఉంటే– మానవాతీతమైన పద్ధతులను ఆశ్రయించడాన్ని మన న్యాయవ్యవస్థ నిషేధించింది.

36. ఏ న్యాయవ్యవస్థకైనా నిజమైన పరీక్ష ఏది? సత్యాన్ని వెలికితీసే సామర్థ్యం కలిగి ఉండటం. అలాంటి పరీక్షలో నాటి హిందూ న్యాయస్థానాలు ఉన్నత స్థాయి కనబరిచేవి. "తమ ముందుకు వచ్చిన వివాదంలో ఏది సత్యమో, ఏది అసత్యమో సాక్షుల ద్వారా రాబట్టి న్యాయస్థానం నిర్ధారించవలసి ఉన్నది" అని గౌతమ న్యాయ నిర్ణయ విధానం చెబుతుంది.

మనకు లభిస్తున్న సాక్ష్యాధారాలు ఒక విషయం స్పష్టం చేస్తున్నాయి. దొంగ సాక్ష్యం లేదా తప్పుడు సాక్ష్యం చెప్పిన వ్యక్తిని ప్రాచీన హిందూదేశంలో అత్యంత నీచునిగా పరిగణించేవారు. క్రీ.పూ.3వ శతాబ్దంలో ఇక్కడకు వచ్చిన మెగస్తనీస్, క్రీ.శ.7వ శతాబ్దంలో వచ్చిన హ్యూయాత్సాంగ్ – "ప్రాపంచిక విషయాలలో కూడా హిందువులలో సత్యంతో కూడిన వ్యవహారమే ఉండేది" అని పేర్కొన్నారు. హర్షవర్ధనుడి కాలంలో హిందూ దేశానికి వచ్చిన విదేశీ యాత్రికులు కూడా అటువంటి అనుభవాలనే నమోదు చేశారు. వేల సంవత్సరాలుగా పాటించిన ఒక ఉత్తమ గుణం న్యాయ నిర్ధారణలో సత్సంప్ర దాయంగా రూపుదిద్దుకొన్నది.

నిజానికి న్యాయస్థానాలలో అనుసరించిన విధి విధానాలు, పద్ధతులు, అక్కడ ఉన్న వాతావరణం అబద్ధాలు చెప్పేందుకు అవకాశమిచ్చేవి కావు. సాక్షిచేత న్యాయమూర్తి ప్రమాణం చేయించేవాడు. ఈనాటి మాదిరిగా కోర్టు గుమాస్తాలు ప్రమాణం చేయించే పద్ధతి లేదు. సాక్షి చేత ప్రమాణం చేయించే సమయంలోనే సత్యసంధత ఎంతటి ఉ త్తమ గుణమో, దొంగ సాక్ష్యం లేదా తప్పుడు సాక్ష్యం ఎంత ఘోర పాపమో న్యాయమూర్తి వారికి వివరించేవాడు.

37. నిజానికి న్యాయస్థానాలలో అనుసరించిన విధి విధానాలు, పద్ధతులు, అక్కడ ఉన్న వాతావరణం అబద్ధాలు చెప్పేందుకు అవకాశమిచ్చేవి కావు. సాక్షిచేత న్యాయమూర్తి ప్రమాణం చేయించేవాడు. ఈనాటి మాదిరిగా కోర్టు గుమాస్తాలు ప్రమాణం చేయించే పద్ధతి లేదు. సాక్షి చేత ప్రమాణం చేయించే సమయంలోనే సత్యసంధత ఎంతటి ఉత్తమ గుణమో, దొంగ సాక్ష్యం లేదా తప్పుడు సాక్ష్యం ఎంత ఘోర పాపమో న్యాయమూర్తి వారికి వివరించేవాడు. ధర్మశాస్త్రాలలో పట్టు కలిగిన న్యాయమూర్తులు సత్యానికి ఉన్న ఉత్కృష్టతను ప్రశంసిస్తూ, ఎదుటి వ్యక్తి అంతరంగం నుంచి అబద్ధం చెప్పాలన్న దురాలోచనలను పారద్రోలేవారు. సాక్షితో న్యాయమూర్తి మాట్లాడే సమయంలో నిర్ధారించిన పడికట్టు పదాలు వల్లించడానికే పరిమితం కాకుండా, దైవం పట్ల భక్తి భావన నిలిపి, పాపభీతిని కల్పించే వారు. ప్రాచీన గ్రంథాలన్నీ ఈ విషయాన్ని ముక్తకంఠంతో నిర్ధారిస్తున్నాయి. "న్యాయమూర్తిని చూడగానే సాక్షిగా వచ్చినవానిలో గౌరవభావం కలగాలి. సత్యానికి ఉన్న ఔన్నత్యం, అసత్యానికి ఉన్న నీచస్థానం ఆయన పలుకులలో వ్యక్తం కావాలి" అని నారదుడు అంటాడు. న్యాయస్థానంలో అబద్ధం చెప్పడం ఒక నీచకృత్యమే కాక, తీవ్ర నేరమని స్మృతులన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి. అంటే అబద్ధాలు చెప్పే అవకాశాలను తగ్గించడానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకొనేవారు. వీలయినంత త్వరగా విచారించి, సాక్ష్యం నమోదు చేయించే బాధ్యత/ విశేషాధికారం రాజుకు ఉంది. సాక్ష్యం నమోదులో ఆలస్యమైతే సాక్షి తాను చూసిన విషయాలు మరిచిపోయి, కల్పనలు జోడించి చెప్పే ప్రమాదమున్నది. "సాక్ష్యం విని, నమోదు చేయడంలో తాత్సారం జరగకూడదు, అందుకు అవకాశం ఇవ్వరాదు. అదే జరిగితే సత్యదూరమైన, న్యాయ విరుద్ధమైన పద్ధతిని సాక్షి అనుసరించ వచ్చును. ఈ విషయంలో రాజు అప్రమత్తుడై న్యాయం అందించాలి" అంటాడు కాత్యాయనుడు.

**7. ప్రాచీన హిందూ దేశంలో ప్రశాసనిక విధులు అమలు జరిగిన తీరు.**

38. ప్రాచీన హిందూ దేశంలోనూ ప్రభుత్వ పరంగా పెద్ద స్థాయిలో పరిశ్రమలు, వ్యాపారం సాగేవి. మౌర్య చక్రవర్తుల పాలనలో గనుల నిర్వహణ, వస్త్ర పరిశ్రమ, వ్యాపార సంస్థల నిర్వహణ ప్రభుత్వం ద్వారా జరిగేవి. ఆ పనుల నిర్వహణకు నావాధ్యక్ష (నౌకల రాకపోకలను పర్యవేక్షణాధికారి) సూత్రాధ్యక్ష (వస్త్రపరిశ్రమ పర్యవేక్షణాధికారి) ఆకరాధ్యక్ష (గనుల నుండి ముడి లోహాన్ని వెలికితీసే పనుల పర్యవేక్షణాధికారి) వంటి అధికారులు ఉండేవారు. వాణిజ్యరంగానికీ పర్యవేక్షణాధికారులు ఉండేవారు. వారు తమ విధులను ఏ విధంగా నిర్వహించాలో అర్థశాస్త్రం నిర్దేశించింది కూడా. ఆ గ్రంథంలోని కొన్ని ఉదాహరణలు మీ ముందుంచు తాను–

39. సముద్రాలలో, నదులలో నావలను నడిపించే విధానాన్ని నిర్దేశించే నియమావళి అర్థశాస్త్రంలో ఉంది. నావాధ్యక్షుని బాధ్యతలు ఇవి. సముద్రాల మీదుగా, నదీ ముఖాలలో నుండి తీసుకొచ్చిన లేదా ఎగుమతి చేసే సరుకుల లెక్కలే గాక, సరస్సులలోను, కాలువలలోనూ స్థానికంగా రవాణా చేసే సరుకులకూ లెక్కలు ఉండాలి. నౌకాయానం భద్రంగా సాగేందుకు నియమాలనూ, నిబంధనలనూ పాటించాలి. చిన్న చిన్న సాధనాలలో దాటేందుకు వీలుకాని పెద్ద నదుల వద్ద తగినంత సిబ్బందితో పెద్ద పడవలు (భారీ నావలు– లాంచీల వంటివి కావచ్చు) ఉండాలి. వాటికి శాసకుడు (కెప్టెన్), నియామకుడు (పైలట్) ఉండాలి. తాళ్లు, కొడవళ్లతో సదా సిద్ధంగా ఉండే సిబ్బంది ఉండాలి (పడవలోనికి నీరు చేరితే, ఎత్తిపోయటం వారి పని).

**(ఇంకా ఉంది)**

**అను: డా॥ వడ్డి విజయసారథి**

జనవరి 2 ముక్కోటి ఏకాదశి



సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన తరువాత వచ్చే ఏకాదశిని 'వైకుంఠ ఏకాదశి', 'ముక్కోటి ఏకాదశి', మోక్ష ఏకాదశి', 'స్వర్గ ఏకాదశి' అంటారు. ఏడాదిలో వచ్చే ఇరవై ఏకాదశి తిథుల్లో దీనిని మాత్రమే సౌరమానం ప్రకారం గణిస్తారు. శ్రీమన్నారాయణుడు ఆషాఢ శుక్ల ఏకాదశి నాడు యోగనిద్రను (శయన ఏకాదశి) ఆరంభించి కార్తిక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొని (ఉత్థాన ఏకాదశి)ధనుః ఏకాదశి నాడు శ్రీదేవి, భూదేవి సమేతంగా గరుడ వాహనారూఢుడై వైకుంఠ ఉత్తర ద్వారం వద్ద ముక్కోటి దేవతలకు దర్శనమిస్తాడట. అందుకే 'ముక్కోటి ఏకాదశి'గా వ్యవహారంలోకి వచ్చింది. వైష్ణవ సంప్రదాయంలో జరుపుకునే పండుగలలో అతి ముఖ్యమైనది వైకుంఠ ఏకాదశి. ఈరోజున విష్ణ్వాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడతాయి. హరిహర అభేదానికి నిదర్శనంగా శైవక్షేత్రాలలోనూ ఉత్తర ద్వార దర్శనం నిర్వహిస్తున్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి, శ్రీశైలం, శ్రీకాళహస్తితో పాటు ప్రసిద్ధ శివాలయాలలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు.

# ముక్తిమార్గం ఉత్తర

నెలకు రెండు చొప్పున ఏడాదికి 24 ఏకాదశులు, అధికమాసంలో మరో రెండు వస్తాయి. అన్ని ఏకాదశులను చంద్రమానం ప్రకారం గణిస్తే ఈ ముక్కోటి ఏకాదశిని మాత్రం సౌరమానంతో గణిస్తారు. సూర్యుడు ఉత్తరాయనంలోకి ప్రవేశించే ముందు వచ్చే ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అంటారు. వైష్ణవ క్షేత్రాలలో ఉత్తరద్వార దర్శనం విశిష్ట ఉత్సవం, పెద్దపండుగ. దక్షిణాభిముఖుడైన స్వామిని ఉత్తరం వైపు నిలిచి సేవిస్తే సద్యోముక్తి లభిస్తుందని వైష్ణవ ఆగమాలు చెబుతున్నాయి. అందుకు శ్రీరంగంలోని రంగనాథ దర్శనాన్ని ఉదాహరణగా చెబుతారు. నిత్యం ఉత్తర ద్వార దర్శనాన్ని అనుగ్రహించే మహాక్షేత్రం శ్రీరంగం. అక్కడి సంప్రదాయం అన్ని వైష్ణవ ఆలయాలు వైకుంఠ ఏకాదశి నాడు ఆచరిస్తున్నారు.

*'ప్రణమ్య సర్వలోకేశం దేవ దేవేశ్వరం విష్ణుం*
*ఆర్యధర్మాన్ ప్రవక్ష్యామి సర్వ శాస్త్రార్థ సమ్మతం'*

(సమస్త లోకాలకు ప్రభువు, దేవ దేవేశ్వరుడైన విష్ణువుకు ప్రణమిల్లి, శాస్త్ర సమ్మతమైన ఆర్య ధర్మాలను ప్రవచిస్తున్నాను)

పురాణగాథను బట్టి దక్షిణాయనంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి)నాడు యోగనిద్రకు ఉపక్రమించి, కార్తిక శుద్ధ ఏకాదశి (ఉత్థాన ఏకాదశి) నాడు మేల్కొన్న శ్రీమహావిష్ణువు మార్గశిర శుద్ధ ఏకాదశి (ముక్కోటి/వైకుంఠ) నాడు సర్వాలంకార భూషితుడై శ్రీదేవి, భూదేవి సమేతంగా గరుడావాహనరూఢుడై వైకుంఠానికి చేరుకుని ఉత్తరద్వార దర్శనమిస్తాడు. ఈ దర్శనం ద్వారా 'మోక్షం'లోకి ప్రవేశిస్తారు కనుక ఈ ఏకాదశిని 'మోక్షోత్సవ' దివసమనీ వ్యవహరిస్తారు. దక్షిణాయనంలో కాలంచేసిన పుణ్యజీవులు ఇదే రోజున స్వర్గారోహణ చేస్తారనే విశ్వాసం నేపథ్యంలో ఈ తిథి 'స్వర్గ ద్వారం'గా ప్రసిద్ధమైంది. భద్రావతి రాజు సుకేతు దంపతులు ముక్కోటి ఏకాదశి వ్రతం ఆచరించి పుత్రసంతతిని పొందినందున దీనికి 'పుత్ర ఏకాదశి' అనే పేరు వచ్చిందట.

గరుడవాహనారూఢుడై ఉత్తర ద్వార దర్శనమిచ్చే దివ్యసుందరమూర్తి శ్రీమహావిష్ణువును సేవించుకునేందుకు దేవతలు భువికి దిగి వస్తారట. మూడు కోట్ల దేవతలను ఉద్దేశించినది కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చింది. ఒక మన్వంతరంలో 'వికుంఠ' అనే పుణ్యస్త్రీకి శ్రీమహావిష్ణువు పుత్రుడిగా జన్మించినందున ఆయనకు 'వైకుంఠుడు' అనే పేరు స్థిరపడిందని అమరకోశం పేర్కొంటోంది. మురాసుర సంహారం కోసం ఆయన వైకుంఠం నుంచి తరలి వచ్చిన తిథి కనుక 'వైకుంఠ ఏకాదశి' అనే మరో పురాణ కథనం. తన అరచేయి తాకిన వెంటనే భస్మమైపోవాలని బ్రహ్మవరం పొందిన మురాసురుడు వైకుంఠనాథుడిపై యుద్ధం ప్రకటించాడు. 'నీతో యుద్ధం ఆహ్వానింపదగినదే. అయితే యుద్ధ భయంతో నీ గుండె వేగంగా కొట్టుకుంటోందేమి?' అన్న శ్రీహరి ప్రశ్నకు, 'అదేమి లేదంటూ'నే చేతిని గుండెపై వేసుకున్న మురాసురుడు (భస్మాసరు వృత్తాంతం లాంటిదే) అంతమయ్యాడు. ఈ సంఘటన చోటుచేసుకున్నదీ ఈ తిథినాడే. మధుకైటభులు అనే దానవులు ఈ తిథి నాడే విష్ణు సాయుజ్యం పొందారు. శాపవిమోచనం పొంది దివ్యరూపులైన వారు 'దేవా! మాకు నిజరూపాలు కలిగిన ఈరోజు చరిత్రలో నిలిచేలా వైకుంఠంలాంటి మందిరాన్ని నిర్మించి ఈ రోజున ఉత్తర ద్వారంలో నిన్ను దర్శించి అర్చించే వారికి వైకుంఠప్రాప్తి ప్రసాదించు' అని ప్రార్థించారని పురాణగాథ. ఈ తిథికి 'హరివాసం, వైకుంఠ దినం' అనీ పేరు. దేవాసురులు జరిపిన క్షీరసాగర మథనంలో హాలాహలం, అమృతం పుట్టింది ముక్కోటి నాడేనని ఐతిహ్యం.

**భూలోక వైకుంఠం శ్రీరంగం**

శ్రీరంగం క్షేత్ర పురాణం ప్రకారం, మనువు కుమారుడు ఇక్ష్వాకు మహారాజు బ్రహ్మ గురించి తపస్సు చేసి ఆయన ఆరాధిస్తున్న శ్రీరంగనాథుడి ప్రతిమను పొందారు. అది శ్రీరాముడి ద్వారా విభీషణుడికి అందిన అపురూప కానుక. శ్రీరామ పట్టాభిషేకానంతరం లంకకు తిరుగు ప్రయాణ సమయంలో



శ్రీరంగ రాజగోపురం



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

శ్రీరామ వియోగాన్ని భరించలేక బాధ పడుతున్న ఆతనికి రాముడు తనకు గుర్తుగా రంగనాథ విగ్రహాన్ని అనుగ్ర హించాడు. ఆ ప్రతిమతో బయలు దేరిన విభీషణుడు ఉభయ కావేరుల మధ్యకు చేరే సరికి సంధ్యావందనం సమయమైంది. విగ్రహాన్ని కింద ఉంచి నదికి వెళ్లి తిరిగి వచ్చే సరికి రంగనాథుడు అక్కడే ప్రతిష్ఠితులు కావడంతో ఖిన్నుడయ్యాడు. ఆ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న ధర్మచోళుడు అతనిని ఓదార్చి, విగ్రహం ఉన్న చోటనే ఆలయాన్ని నిర్మించాడు. విభీషణుడి కోరిక మేరకు స్వామి దక్షిణ దిక్కుకు (లంక ఆ దిక్కునే ఉంది కనుక) తిరిగాడని ప్రతీతి. శ్రీరంగ దివ్య క్షేత్రంలో ఈ తిథి నుంచి 21 రోజులు పగలు( పగల్ పాథ్), రాత్రి (ఇరుల్ పాథ్) విష్ణునామ సంస్మరణాత్మక దర్శనభాగ్యం కలిగిస్తారు.

ఉత్తర ద్వార మాసీనం/ఖగస్థం రఘునాయకమ్/య: పశ్యతి స భద్రాద్రౌ

# ద్వార దర్శనం

యాతివై పరమాం గతిమ్' (భద్రాద్రిలో గరుడారూఢుడైన శ్రీ సీతా రామచంద్ర స్వామిని ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నవారికి సకల భోగాలు,విష్ణు సాయుజ్యం లభిస్తుంది' అని స్థల పురాణం.

కురుకుల పితామహుడు భీష్ముడు తండ్రి శంతనుడు ప్రసాదించిన 'స్వచ్ఛంద మరణం' వరంతో ఉత్తరాయణం ప్రవేశించిన తరువాతనే దేహత్యాగం చేశాడు. దక్షిణాయనంలో మొదలైన కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడి బాణాహతుడైన ఆయన అంపశయ్యపై పరుండి ఉత్తరాయణ పుణ్యకాలం కోసం నిరీక్షించాడు. ఈ మధ్యకాలం ధర్మరాజాదులకు విష్ణు సహస్రనామం ఉపదేశించారు. పూర్వం విఖానసుడు అనే రాజు పర్వత మహర్షి హితవు ప్రకారం, ఏకాదశి వ్రతాన్ని ఆచరించి, పితృదేవతలకు నరకలోకం నుంచి స్వర్గలోక ప్రాప్తి కలిగించాడట.

ముక్కోటి నాడు 'ఏకాదశ్యాం నిరాహారో భూత్వాహ మపరేహని భోక్ష్యామి పుండరీకాక్ష శరణం మే భవాచ్యుతే' అనే మంత్రంతో విష్ణువును పుష్పాలతో అర్చిస్తారు. శ్రీమహావిష్ణువు అలంకార, సామగానలోల ప్రియుడు. వైకుంఠ ఏకాదశి నాడు ఆలయంలో కానీ, ఇంటి వద్ద కానీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలతో అలంకరిస్తారు. అష్టాక్షరీ జపంతో పాటు స్తోత్రాలు మననం చేస్తారు. ఇలా అర్చన, జపం,ధ్యాన సాధనాల ద్వారా వైకుంఠపతి అనుగ్రహం కలుగుతుందని చెబుతారు.

**తిరుమలలో**

శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని మహావైభవంగా నిర్వహిస్తారు. ఏకాదశికి ముందువచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమం జనం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి నాడు మలయప్పస్వామి ఉభయ దేవేరుల సహితంగా భక్తుల గోవింద ఘోషలనడుమ బంగారుతేరుపై పురవీధులలో దర్శనమిస్తారు. ముక్కోటి ఉత్సవం ముగింపుగా పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు స్నానం చేయిస్తారు. వైకుంఠ ఏకాదశి నాడు సకల పుణ్య తీర్థాలు సూక్ష్మ రూపంలో స్వామి పుష్కరిణిలో ప్రవేశిస్తాయని, సకల దేవతలు అక్కడ ఆవహిస్తారని పెద్దల మాట. అందుకే చక్రస్నానానికి అంత విశిష్టత.

*'మంగళం భగవాన్ విష్ణు: మంగళం గరుడధ్వజా*
*మంగళం కమలాకాంతమ్ త్రైలోక్యం మంగళమ్ కురు'*

★



పురాతనమైన మన సంస్కృతి, నాగరికతలపై అంతులేకుండా కొనసాగుతున్న దాడులలో భారతదేశం తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నది. భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకొని వ్యూహాత్మకంగా ప్రపంచంలోని వివిధ కేంద్రాల నుండి దాడులు జరుగుతున్నాయి. మన సామాజిక వ్యవస్థను ఒక దురన్యాయాల పుట్టగా చిత్రీకరించ డానికి అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కుట్రను బహిరంగపరిచే యత్నం 12 సంవత్సరాల వెనుక జరిగింది. Breaking India: Western Intervention in Drevidian and Dalit Faultlines అనే ఒక మార్గదర్శక గ్రంథం ఒక భావ విప్లవానికి దారి తీసింది. "Making India Forces" అనే పదం, దానితో పాటు ఆ గ్రంథం ఇచ్చిన ఆలోచనా చట్రం, పదజాలం ఆ భావ విప్లవంలో భాగం అయ్యాయి. గ్రామీణ పేదలను మభ్యపెట్టి, ప్రలోభ పెట్టి, మతం మార్చి భారతదేశపు సంస్కృతి నాగరికతలను సమూలంగా నాశనం చేసే లక్ష్యంతో దేశం బయటా, లోపలా జరుగుతున్న కుట్రను ఆ గ్రంథం తిరుగులేని సాక్ష్యాధారాలతో బయట పెట్టింది.

# ఇవి హార్వర్డ్ కోరల విషపుచుక్కలు

విచ్ఛినకరశక్తుల కుట్ర గురించిన పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్త శక్తులు, కొత్త కుయత్నాలు తెరమీదకు వచ్చాయి. గుణాత్మకంగా ఈ కొత్త శక్తులు పాత శక్తులకంటే భిన్నమైనవి. 'బ్రేకింగ్ ఇండియా' గ్రంథ రచయిత రాజీవ్ మల్హోత్రా ఇంకొక గ్రంథం 'Snakes in the Ganga' ప్రచురించారు. అప్పటి 'బ్రేకింగ్ ఇండియా' శక్తుల కంటే 'బ్రేకింగ్ ఇండియా ఫోర్సెస్ 2.0' మరింత సమాచారాన్ని పాఠకుల ముందుకు తీసుకువచ్చింది. ఇప్పటి విచ్ఛిన్నకర శక్తులు మేధోపరమైన కుయత్నాలకు పాల్పడుతున్నాయి. వారి కార్యకలాపాల గురించి సునిశితమైన పరిశీలన, లోతైన పరిశోధన ఉంటేనే తప్ప కొత్త విద్రోహ శక్తుల కుట్రలను, కుయుక్తులను అర్థం చేసుకోలేం. రాజీవ్ మల్హోత్రా ఎంతో పరిశోధన చేసి, ఆ కీలక సమాచారాన్ని తన గ్రంథంలో ఇచ్చారు.

ఇక్కడి సమకాలీన సామాజిక ఘర్షణల వెనుక ఉన్న శక్తుల పాత్రను



రాజీవ్ మల్హోత్రా

ఈ గ్రంథం వెలుగులోకి తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర గురించి అవగాహన లేకపోతే 370వ అధికరణ రద్దు, పౌరసత్వ చట్ట సవరణలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల గురించి, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతుల తిరుగుబాటుతో పాటుగా ఇటీవలి నుపూర్ శర్మ ఉదంతం, అగ్నిపథ్ పథకాల గురించి జరిగిన ఆందోళనల వెనుక ఉన్న దురుద్దేశాలను మనం అర్థం చేసుకోలేం.

'Snakes in the Ganga'తో సిద్ధాంతపరమైన విషయాలను పొందుపరచి చర్చకు పెట్టారు. విమర్శనాత్మక జాతి సిద్ధాంతం (Crtical Race Theory)కు, మార్క్సిజంకు మధ్య ఉన్న సంబంధాన్ని వెలుగులోకి తెచ్చారు. ఆ విమర్శనాత్మక జాతి సిద్ధాంతం లేక వోకిజం (Wokeism) భారతదేశ సామాజిక పరిస్థితులను విశ్లేషించే నూతన పత్రం అయింది. కులం కావచ్చు, ముస్లింల ఫిర్యాదులు కావచ్చు, కశ్మీర్ సమస్య, స్వలింగ సంపర్కుల ఉద్యమం, మత ఘర్షణలు, ప్రజారోగ్యం, జల విధానాలు, పర్యావరణం, విద్యావిధానాలు... ఇలా భారతదేశానికి సంబంధించిన ఏ సమస్య అయినా, విధానమైనా విశ్లేషించేందుకు, తీర్పు ప్రకటించటానికి వోకిజాన్ని విరివిగా వాడుతున్నారని తెలిసినవారు బహు కొద్దిమంది. విమర్శనాత్మక జాతి సిద్ధాంతం భారతదేశంలో ఏ విధంగా చొరబడిందో, సమీప భవిష్యత్తులో దాని విక్షేప మార్గం ఎలా ఉండబో తుందో ఈ గ్రంథంలో లోతుగా చర్చించారు.

హార్వర్డ్ విశ్వవిద్యాలయం కనుసన్నలలో, భాగస్వామ్యంతో ఈ మొత్తం ప్రక్రియ జరుగుతున్నది. కొందరు నల్లజాతి మేధావులను, దళిత యువ మేధావులను ఒకచోటకు చేర్చటంలోనూ, వారికి మైత్రి కుదుర్చటంలోనూ, హార్వర్డ్ విశ్వవిద్యాలయా నిది ప్రధాన పాత్ర. విమర్శనాత్మక కుల సిద్ధాంతం (Crtical Caste Theory), విమర్శనాత్మక దళిత సిద్ధాంతం (Crtical Dalit Theory), విమర్శనాత్మక జాతి సిద్ధాంతం కోణాల నుండి వండివార్చి హార్వర్డ్ లోనూ ఇతర పేరెన్నిక గల విశ్వవిద్యాలయాలలో బోధనలు సాగుతున్నాయి. తద్భిన్నంగా ఉన్న సిద్ధాంతాలను, ఆలోచనా విధానాలను హార్వర్డ్ బోధిం చకపోగా, కనీసం చర్చకు గూడా అనుమతించటం లేదు.

నల్ల అమెరికన్లను దళితులతోనూ, తెల్ల అమెరి కన్లను బ్రాహ్మణులతోనూ సమానం చేసే కుయత్నాలు కిందటి దశాబ్దంలో ప్రారంభదశలో ఉన్నాయి. ఆ కుటిల ఉద్యమం ఇప్పుడు పూర్తిగా ఊపందుకొన్న వైనం గురించి రాజీవ్ వెలుగులోకి తెచ్చారు. బానిసత్వ రద్దు కోసం, పౌరహక్కుల కోసం నల్ల జాతీయులు చేపట్టిన మహోజ్జ్వల ఉద్యమానికి మనదేశంలో దళితుల ఉద్యమాలకు పొంతన లేక పోయినా, లేని సారూప్యాన్ని సృష్టించడానికి హార్వర్డ్ విశ్వవిద్యాలయ మేధావులు తలమునకలుగా ఉన్నారు. 'బ్లాక్ హెరిటేజ్ మూమెంట్'కు సమాం తరంగా 'దళిత లైవ్స్ మాటర్స్' మూమెంటును తీసుకు వచ్చారు. 'బ్లాక్ పాంథర్స్ పార్టీ' ఉన్నట్లుగానే 'దళిత పాంథర్స్ ఆర్గనేజేషన్' ఉంది. అదేవిధంగా అనేక సమాంతరాల మాయాబజార్‌ను సృష్టించే పనిలో హార్వర్డ్ మేధావులు ఉన్నారని ఈ గ్రంథంలో తెలిపారు.

అమెరికాలో రూపొందిన సిద్ధాంతాలను మన మేధావులు తగినంతగా పరిశీలించకుండానే ఆమోదించి ప్రవేశపెడతారు. విమర్శనాత్మక జాతి సిద్ధాంతం కోణం నుండి సిలికాన్ వ్యాలీలో కులగణన చేపట్టారు. ఆ సర్వేలో క్షణాలలో సేకరించిన సమాచారం ఆధారంగా, అగ్రకులాలకు చెందిన భారతీయులను జాతి వివక్షకు పాల్పడుతున్నారనే అభియోగం మోపి న్యాయస్థానాలకు ఈడ్చాలనే




దురుద్దేశం దాగి ఉంది. 'అత్యాచార సాహిత్యం'ను పెద్ద పెట్టున సేకరిస్తున్నారు. కృత్రిమ మేధ కలన గణితం (అల్గోరిథం) భారత వ్యతిరేక ప్రచారానికి అనువుగా ఉపయోగించుకోనున్నారని రాజీవ్ హెచ్చరిస్తున్నారు. భారతదేశం నుండి మేధో వలసల వల్ల అమెరికా ఎంతో ప్రయోజనం పొందగా, మన దేశం తీవ్రంగా నష్టపోతున్నది. అయినప్పటికి భారత అత్యున్నత శాస్త్ర, సాంకేతిక, మేనేజ్‌మెంట్, గణిత విద్యాసంస్థలు కులతత్వాన్ని ప్రోత్సాహిస్తున్నాయని పెద్ద పెట్టున దుష్ప్రచారం సాగిస్తున్నారు. ప్రతిభకు పట్టం కట్టటం వలన బ్రాహ్మణ విద్యార్థులే ఎక్కువ మంది పేరెన్నికగన్న విద్యాసంస్థలలో చదువుకో గలుగుతున్నారని, అందువలన బ్రాహ్మణాధిక్యత



**డా. బి. సారంగపాణి**
**9440828487**

పెరుగుతుందని విమర్శిస్తున్నారు.

హార్వర్డ్ విశ్వవిద్యాలయం భారతదేశ విభజన, అస్తిత్వ రాజకీయాలను పైపై స్థాయిలకు తీసుకొని వెళుతున్నది. ఆంగ్లేయులు నాగరికతా మిషన్ పేరుతో భారతీయులను విభజించి నియంత్రించారు. మరో కొత్తరూపంలో ఇప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయం విభజన, అస్తిత్వ రాజకీయాలకు కావలసిన మేధో పరమైన వనరులను ఉచితంగా సమకూర్చిపెట్టి తమాషా చూస్తున్నది. సంస్కృతాన్ని ఒక అణచివేత భాషగా చిత్రీకరిస్తున్నారు. హిందూమతం ధ్వంసం చేయదగినదిగా పేర్కొంటూ, ఇస్లామ్ గురించి మాట్లాడకపోగా, ఎవరూ అడగకుండానే దానికి బాధిత అస్తిత్వాన్ని కల్పించారు. భారతీయ కుటుంబ వ్యవస్థ పితృస్వామ్యానికి, బ్రాహ్మణుల ఆధిపత్యానికి కారణం అవుతున్నదని నెపం మోపి, దానిని అణచి వేతకు మారుపేరైనా ఒక వ్యవస్థగా చిత్రీకరిస్తున్నారు. ఆర్ష గురు పరంపరలను కూడా వారు వదలలేదు. భారతదేశ సంస్కృతీ పునాదులను దెబ్బగొట్టే ప్రయత్న మిది. భారతదేశాన్ని, దేశ రాజ్యాంగాన్ని, పాలక పక్షాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అవి వారి పరిశో ధనా ప్రాజెక్టుల ఎజెండాలయ్యాయి. ప్రపంచంలో మరే ఇతర దేశ సామాజిక పరిస్థితులను అక్కడి మేధావులు విశ్లేషించటం లేదు. కేవలం భారతదేశం గురించే వారు పరిశోధనలు చేస్తున్నారు.

రాజీవ్ మల్హోత్రా విశేష పరిశోధనా ఫలితం ఈ గ్రంథం. ప్రముఖ భారత పారిశ్రామికవేత్తలు హార్వర్డ్ విశ్వవిద్యాలయ రాజపోషకులుగా మారి, అది చేపట్టిన ప్రాజెక్టులకు విరివిగా విరాళాలు ఇచ్చారు. అంటే మన పారిశ్రామికవేత్తలు నిధులు ఇవ్వగా, మన యువ మేధావుల చేత మన దేశ వ్యతిరేక పరిశోధనలు చేయించి, హార్వర్డ్ విశ్వవిద్యాలయం విచ్ఛిన్నకరశక్తులను ప్రోత్సహిస్తున్నది.

ఇరవై మూడు అధ్యాయాలున్న ఈ గ్రంథంలో, మనకు ఇప్పటి వరకు తెలియని అనేక వివరాలు ఉన్నాయి. చివరకంటా చదివించటానికి వీలైన శైలిలో ఈ గ్రంథాన్ని రచించారు. ప్రతి సామాజిక కార్యకర్త తప్పక ఈ గ్రంథం చదవాలి. విచ్ఛిన్నకరశక్తుల కుట్రను అర్థం చేసుకోవటానికి, ఆ కుట్రను వమ్ము చేయటానికి కావలసిన ప్రతి ఉద్యమాన్ని నిర్మాణం చేయడానికి ఈ గ్రంథం స్ఫూర్తిని ఇస్తుంది. ★

**ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిలో ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు 'అష్టలక్ష్ములు'. ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ఎనిమిది మూలస్తంభాలు! ఈ ప్రాంతాల అభివృద్ధే, ఇక్కడ నెలకొన్న సమస్యలకు గొప్ప పరిష్కారమన్న సత్యాన్ని గుర్తించడమే గత ఎనిమిదేళ్ల కాలంలో ఈ ప్రాంతాల్లో ఆయన 50సార్లు పర్యటించడానికి ప్రధాన కారణం. గత ప్రభుత్వాల కాలంలో ఈశాన్య భారత్ పూర్తి నిర్లక్ష్యానికి గురికావడమే కాదు, దేశ ప్రధాన స్రవంతిలో కలవలేదు. ఫలితంగా ఉగ్రవాదం, అంతర్యుద్ధం, తిరుగుబాట్లతో ఎంతోమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అభివృద్ధి మాత్రం కలగానే మిగిలిపోయింది. కేంద్రంలో నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. పాలనను ఈ రాష్ట్రాల ముంగిటకు తీసుకెళ్లింది. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా వారికి సేవలందించాలన్న దృక్పథంతో 'కొండలకు తరలండి' (గో టు హిల్స్), 'గ్రామాలకు తరలండి' కార్యక్రమాలను చేపట్టింది. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల కారణంగా 2014 నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో జాతీయ రహదార్లు 50 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వంలో స్థానం కల్పించింది. పని సంస్కృతి పెరగడంతో క్రమంగా ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొనడం మొదలై ప్రస్తుతం ఉగ్రవాదం, కనిష్ఠ లేదా అసలు ఉనికిలో లేని దశకు చేరుకుంది. అన్నింటికీ మించి త్రిపుర గత ఐదేళ్ల కాలంలో దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా రూపొందడం, గతంలో హింస, ఉగ్రవాదంతో ఇబ్బందులు పడిన రాష్ట్రం ఇప్పుడు లాజిస్టిక్ హబ్‌గా, ఈశాన్య రాష్ట్రాలకు సరికొత్త ముఖద్వారంగా రూపాంతరం చెందడం విశేషం.**



# 'ఈశాన్యం'లో కొత్త ఉషోదయం

ప్రధానమంత్రి ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కార్యక్రమం కింద మొత్తం ఏడు ప్రాజెక్టులు గుర్తించగా ఇందులో రెండు మిజోరం ప్రాజెక్టులున్నాయి. ఐజ్వాల్‌లో బైపాస్‌ల నిర్మాణానికి రూ.500 కోట్లు, 'బాంబూ లింక్ రోడ్డు' నిర్మాణానికి మరో రూ.100 కోట్లు కేంద్రం కేటాయించింది. దీనిద్వారా రాష్ట్రంలోని వివిధ రోడ్లను అనుసంధానిస్తారు. ఇక పశ్చిమ సిక్కిం రాష్ట్రంలో పెల్లింగ్ నుంచి సంగా-చోయ్‌లింగ్ వరకు చేపడుతున్న ప్యాసింజర్ రోప్‌వే నిర్మాణ వ్యయం రూ.64 కోట్లు. ఇక దక్షిణ సిక్కిం ప్రాంతంలోని ధప్పర్ నుంచి భలేయ్‌ధుంగ వరకు రూ.58 కోట్ల వ్యయంతో ప్యాసింజర్ రోప్‌వే నిర్మాణం చేపడతారు. పైన పేర్కొన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో పాటు, 'డెడికేటెడ్ సర్వీసెస్ ఫర్ ది మేనేజ్‌మెంట్ ఆఫ్ పెడియాట్రిక్ అండ్ అడల్ట్ హెమటో లింఫాయిడ్ క్యాన్సర్స్ ఇన్ నార్త్ ఈస్ట్ ఇండియా', 'నెక్టర్ లివ్‌లీహుడ్ ఇంప్రూవ్‌మెంట్' ప్రాజెక్టులను నెలకొల్పేందుకు కేంద్రం ప్రణాళికలు సిద్ధంచేసింది. వీటిని గువహతిలో నెలకొల్పుతారు. ఇవి ఈశాన్య ప్రాంతాలకు చెందిన అన్ని రాష్ట్రాలకు సంబంధించినవి కావడం విశేషం. అదేవిధంగా ఈశాన్య ప్రాంత అభివృద్ధి కోసం కేటాయించిన రూ.1500 కోట్లలో రూ.537 కోట్లు గుర్తించిన ప్రాజెక్టుల కోసమే ఖర్చు చేస్తారు.

**విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు**

ఈశాన్య ప్రాంతంలో రవాణా సదుపాయాలు, కమ్యూనికేషన్, అనుసంధాన కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి వేగంగా కొనసాగుతుండటంతో పెట్టుబడిదార్ల దృష్టి క్రమంగా ఈ ప్రాంతం వైపునకు మరలుతోంది. 2017లో మిజోరంలో 60 మెగావాట్ల సామర్థ్యమున్న తుర హైడ్రోపవర్ ప్రాజెక్టును ప్రధాని ప్రజలకు అంకితం చేశారు. దీంతో సిక్కిం, త్రిపురల తర్వాత మిజోరం ఈశాన్య ప్రాంతంలో మూడో మిగులు విద్యుత్ రాష్ట్రంగా అవతరించింది. నిజానికి ఈ ప్రాజెక్టును 1998లో అటల్ బిహారి వాజపేయి ప్రభుత్వం ప్రకటించింది. ఈశాన్య రాష్ట్రాల్లో జాతీయ విద్యావిధానం- 2020 (ఎన్ఈపీ 2020) క్రమంగా పుంజుకుంటోంది. మోదీ ప్రభుత్వం ఎన్ఈపీని సమర్థవంతంగా అమలు జరిపేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రధానమంత్రితో పాటు వివిధ కేంద్ర మంత్రులు కూడా ఈ ప్రాంతంలో తరచుగా పర్యటిస్తూ, అభివృద్ధి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా గతేడాది డిసెంబర్ 18న నార్త్ ఈస్ట్ కౌన్సిల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొన్న నరేంద్రమోదీ 'గోల్డెన్ ఫుట్‌ప్రింట్స్' పేరుతో ఒక స్మారక పుస్తకాన్ని విడుదల చేశారు. గత 50 ఏళ్ల కాలంలో నార్త్ ఈస్ట్ కౌన్సిల్ ఈశాన్య భారత్ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడింది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్




ఇందులో వివరించారు. అదేవిధంగా ఎన్ఈసీ గత 50ఏళ్ల ప్రస్థానంపై ఒక షార్ట్ ఫిల్మ్‌ను కూడా ఈ సందర్భంగా ప్రదర్శించారు. (నార్త్ ఈస్ట్ కౌన్సిల్ 1971లో పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటైనప్పటికీ లాంఛనంగా ప్రారంభమైంది మాత్రం నవంబర్ 7, 1972న మాత్రమే.) ఈ సందర్భంగా ప్రధాని త్రిపురలో రూ.4300 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిల్లో ఖయాపూర్-అమ్‌తాలీ బైపాస్, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్- అగర్తలా, అగర్తలా డెంటల్ కాలేజీ, ఐజీఎం ఆసుపత్రి ఉన్నాయి. అంతేకాదు పీఎంజీఎస్‌వై-3 కింద చేపట్టిన 323 కిలోమీటర్ల 32 రోడ్డు ప్రాజెక్టులు, 542 కిలోమీటర్ల పొడవైన 112 రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఆయన షిల్లాంగ్‌లో ఐఐఎం క్యాంపస్‌ను ప్రారంభించారు.

**ట్రాన్స్‌ఫర్మేషన్ విత్ ట్రాన్స్‌పోర్టేషన్**

ఈశాన్య ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం, దేశ ప్రధాన భూభాగంతో అనుసంధానత లేకపోవడం. ఈ నేపథ్యంలో 'ట్రాన్స్‌ఫర్మేషన్ విత్ ట్రాన్స్‌పోర్టేషన్' పేరుతో ఈశాన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు మోదీ ప్రభుత్వం ఉపక్రమించింది. 3,800 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారుల నిర్మాణాన్ని రూ.32 వేల కోట్ల వ్యయంతో చేపట్టింది. అంతే కాకుండా స్పెషల్ యాక్సిలరేటెడ్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద మరో రూ.60 వేల కోట్లు, భారత్‌మాల ప్రాజెక్టు కింద రూ.30వేల కోట్లు ఈశాన్య భారత్‌లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఖర్చు చేసింది. అదేవిధంగా 2017లో ప్రధాని నరేంద్ర మోదీ.. పశ్చిమ మేఘాలయలోని తురి నుంచి షిల్లాంగ్ వరకు 271 కిలోమీటర్ల రెండు లేన్ల జాతీయ రహదారిని దేశ ప్రజలకు అంకితం చేశారు.

అంతేకాదు, నరేంద్ర మోదీ 2022, జనవరిలో ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటించినప్పుడు అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. కేవలం మణిపూర్‌లోనే రూ.1850 కోట్ల వ్యయంతో నిర్మించిన 13 ప్రాజెక్టులను ప్రారంభించారు. రూ.2950 కోట్ల వ్యయం గల మరో తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల్లో 5 జాతీయ రహదారులున్నాయి. వీటి నిర్మాణ వ్యయం రూ.1700 కోట్లు. 37వ జాతీయ రహదారిపై బారక్ నదిపై నిర్మించిన స్టీల్ వంతెన, అస్సాంలోని ఇంఫాల్- సిల్చార్‌ల మధ్య ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. అదేవిధంగా ప్రధాని రూ.1100 కోట్ల వ్యయంతో నిర్మించిన 2387 సెల్ టవర్స్‌ను కూడా ప్రజలకు అంకితం చేశారు. హెచ్ఐఆర్ఏ (హైవేస్, ఇంటర్నెట్ సర్వీస్, రైల్వేస్&ఎయిర్‌వేస్) పథకం కింద అగర్తల (త్రిపుర)లో మహారాజా బీర్ బిక్రమ్ విమానాశ్రయంలో (ఎంబీబీ ఎయిర్‌పోర్ట్) రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించిన టెర్మినల్ బిల్డింగ్‌ను ప్రారంభించారు. అదేవిధంగా త్రిపురలో విద్యా స్థాయిల పెంపు లక్ష్యంగా మొత్తం వంద సీబీఎస్ఈ పాఠశాలల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టడం ప్రజల్లో విద్యావిషయిక నైపుణ్యాల స్థాయిని పెంచేందుకు దోహదం చేస్తుంది. ఇదిలా ఉండగా 2022 కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ రూ.1500 కోట్లను ఈశాన్య రాష్ట్రాలకు చెందిన యువకులు, మహిళల్లో జీవనోపాధి కార్యక్రమాల పెంపునకు కేటాయించినట్టు పార్లమెంట్‌కు తెలిపారు. ఈ పథకాన్ని 'ప్రధానమంత్రి ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కార్యక్రమం'గా పిలుస్తారు. ఈ కార్యక్రమం కింద 'పి.ఎం. గతిశక్తి' స్ఫూర్తితో ఈశాన్య రాష్ట్రాల అవసరాల మేరకు చేపట్టే సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులను 'ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి మండలి' ద్వారా అమలు చేస్తారు. గతంలో మోదీ ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటించినప్పుడు రూ.1150 కోట్ల వ్యయంతో 'అమృత్ సరోవర్ ప్రాజెక్టు'ను అస్సాంలో ప్రారంభించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 2950 నీటితావులను పునరుద్ధరించడం ప్రధాన లక్ష్యం. దీంతో పాటు అస్సాంలో 7 క్యాన్సర్ ఆసుపత్రుల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, మొత్తం ఈశాన్య ప్రాంతంలో 17 క్యాన్సర్ ఆసుపత్రుల నిర్మాణం జరుగనుంది. ఇందుకోసం అయ్యే ఖర్చు రూ.4వేల కోట్లుగా అంచనా. వీటితో పాటు కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఈశాన్య ప్రాంత ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. ఇదే సమయంలో ఉచిత గ్యాస్, విద్యుత్ కనెక్షన్లు, మరుగు దొడ్లు, కొవిడ్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం అందజేసింది.

**గణనీయంగా తగ్గిన హింస**

2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం నేతృత్వంలో ఏర్పడిన దగ్గరి నుంచి ఇప్పటివరకు ఈశాన్య రాష్ట్రాల్లో హింసాత్మక సంఘటనలు 75% తగ్గిపోయి, శాంతి సుస్థిరతలు క్రమంగా ఏర్పడుతున్నాయి. భద్రతా దళాలపై దాడులు 60%, సామాన్యుల మరణాలు 89% తగ్గిపోయాయి. గత ఏడెనిమిది సంవత్సరాల కాలంలో





ఈశాన్య రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో సామాన్య స్థితులు నెలకొంటుండటం విశేషం. ఈ నేపథ్యంలో చాలా ప్రాంతాల్లో ఏఎఫ్ఎస్‌పీఏ చట్టం అమలును తొలగించారు. అదేవిధంగా ఈ రాష్ట్రాల్లో అమలులో ఉన్న సాయుధ దళాల ప్రత్యేకాధికారాల చట్టాన్ని (ఏఎఫ్ఎస్‌పీఏ)పూర్తిగా ఎత్తేసేందుకు మోదీ ప్రభుత్వం యోచిస్తున్నది. హింస, ఉగ్రవాదం ఇక చరిత్రపుటలకే పరిమితం కానున్నాయి. మోదీ ప్రవచించే 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' ఈశాన్య రాష్ట్రాలను సరైన అభివృద్ధి మార్గంలో పయనింప జేసేందుకు దోహదం చేస్తోంది. ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాలు ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు దృఢమైన చర్యలు తీసుకోవడమే ఇందుకు ప్రధాన కారణం.

**విమానాశ్రయాల అభివృద్ధి**

ఈశాన్య ప్రాంతంలోని విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.3400 కోట్లు కేటాయించింది. సిల్చార్, లీలాబెరి విమానాశ్రయాల్లో రన్‌వేల పునరుద్ధరణ, ఏవియేషన్ మేన్‌పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, రూప్సి విమానాశ్రయ అభవృద్ధి, అగర్తలాలో సరికొత్త సమగ్ర విమానాశ్రయ నిర్మాణం, దిమాపూర్‌లో రన్‌వే నిర్మాణంతో పాటు ప్రస్తుతం ఉన్న టెర్మినల్ బిల్డింగ్‌లో సమూల మార్పులు, షిల్లాంగ్ ఎయిర్‌పోర్ట్‌లో ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, తుర విమానాశ్రయ అభివృద్ధితో పాటు, వినియోగంలోకి తీసుకొని రావడం వంటి కార్యక్రమాలను మోదీ ప్రభుత్వం సమర్థవంతంగా పూర్తిచేసింది.

**యాక్ట్ ఈస్ట్ పాలసీ**

దివంగత పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన 'లుక్ ఈస్ట్ పాలసీ'ని, ప్రధాని నరేంద్ర మోదీ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'గా మార్చి అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా చేపట్టిన రైలు, రోడ్డు మౌలిక ప్రాజెక్టులు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గతంలో ఎన్నడూ లేనిస్థాయికి తీసుకెళ్లాయి. అదీకాకుండా మోదీ 'నార్త్ ఈస్ట్ అజెండా' ఈ ప్రాంత ప్రజలను బీజేపీకి మరింత సన్నిహితం చేసింది. 2008లో మీటర్‌గేజ్ రైల్వే లైను ప్రారంభమవడానికి ముందు త్రిపురకు మిగిలిన దేశంతో ఏ విధమైన అనుసంధానం ఉండేదికాదు. మోదీ ప్రభుత్వం దీన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చింది. అంతేకాదు అగర్తలా నుంచి ఢిల్లీకి రాజధాని ఎక్స్‌ప్రెస్, త్రిపుర సుందరి ఎక్స్‌ప్రెస్‌లను ప్రవేశపెట్టింది. 2016లో అప్పటి రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభు ధనసిరి–కోహిమా మధ్య 88 కిలోమీటర్ల రైల్వే లైను నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనికి అయ్యే మొత్తం ఖర్చు రూ.2315 కోట్లు. దీని ద్వారా కోహిమాను జాతీయ రైల్వే లైన్ నెట్‌వర్క్‌కు అనుసంధానించడం సాధ్యమైంది.

అదేవిధంగా ఐజ్వాల్, షిల్లాంగ్, ఇంపాల్ రైల్వే ప్రాజెక్టులను కూడా కేంద్రం ప్రారంభించింది. ఈ ప్రాంతంలో రెండు డజన్లకు పైగా కొత్త రైళ్లను ప్రవేశపెట్టింది. త్రిపుర–చిట్ట గాంగ్‌ల మధ్య రైల్వేలైన్ నిర్మాణానికి బంగ్లాదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. మోదీ ప్రభుత్వం యాక్ట్ ఈస్ట్ పాలసీ కింద 1300 కిలోమీటర్ల పొడవైన ఇండియా–మయన్మార్– థాయ్‌లాండ్ త్రైపాక్షిక జాతీయ రహదారిని పూర్తిచేస్తోంది. దీని ద్వారా పై ఆగ్నేయాసియా దేశాలు త్రిపురకు అనుసంధానం కానున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఎంతో మేలుచేయగలదు. ఇది మణిపూర్‌లోని మోరె పట్టణాన్ని థాయ్‌లాండ్ లోని మాయ్‌సాట్ పట్టణంతో కలుపుతుంది. వీటితో పాటు 15 కిలోమీటర్ల పొడవైన అగర్తలా–అఖౌరా (బంగ్లాదేశ్)ల మధ్య నిర్మించే రైల్వే ట్రాక్ నిర్మాణం వచ్చే ఏడాది పూర్తికానుంది.

**ఉపసంహారం**

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర, సిక్కింలను ఈశాన్య రాష్ట్రాలుగా పేర్కొంటారు. మొత్తం ఈశాన్య ప్రాంతంలో ఒకే ఒక మెట్రోపాలిటన్ సిటీ గువహతి. కాగా ఈ ప్రాంతం ఉత్తరాన టిబెట్‌తో 1395 కిలోమీటర్లు, తూర్పున మయన్మార్‌తో 1640 కిలోమీటర్లు, నైరుతి దిశలో బంగ్లాదేశ్‌తో 1596 కిలోమీటర్లు, పశ్చిమాన నేపాల్‌తో 97 కిలోమీటర్లు, ఈశాన్య దిక్కున భూటాన్‌తో 455 కిలోమీటర్ల సరిహద్దు కలిగి ఉంది. ఈశాన్య రాష్ట్రాల మొత్తం విస్తీర్ణం 2,62,230 చదరపు కిలోమీటర్లు. అంటే ఇది మొత్తం భారత్ విస్తీర్ణంలో 8 శాతం. 1972లో సిక్కిం రాష్ట్రం ఏర్పాటు కావడానికి ముందు ఒకసారి ఆకాశవాణిలో నిర్వహించిన ఒక టాక్‌షోలో జ్యోతిప్రసాద్ సైకియా అనే జర్నలిస్టు, మిగిలిన ఏడు రాష్ట్రాలను 'ల్యాండ్ ఆఫ్ సెవెన్ సిస్టర్స్' అనే పదాన్ని వాడారు. అప్పటినుంచి ఈ రాష్ట్రాలను (సిక్కిం రాష్ట్రం ఏర్పాటయ్యే వరకు) కలిపి ఇదే పేరుతో పిలవడం పరిపాటైంది. ఇప్పుడు ప్రధాని వీటిని 'అష్టలక్ష్ములు'గా (సిక్కింను కలిపి) వ్యవహరిస్తున్నారు. ఈ ఎనిమిది రాష్ట్రాలు మన దేశ ప్రధాన భూభాగంతో ఎంత గాఢంగా అనుసంధానమైతే దేశానికి అంత ప్రయోజనకరం. ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుండటం ముదావహం. ★



కథ

# మాతృదేవోభవ!

వెంపటి హేమ

మామూలు వేళకే నిద్రలేచిన శివాని మంచం పైన భర్త లేకపోవడం చూసి ఆశ్చర్యపోయింది. ఏ రోజూనా తను లేచిన గంటకి గాని నిద్ర లేవని ఆయన, ఈవేళ ఇంత తొందరగా లేవడానికి కారణం ఏమయి ఉంటుంది – అనుకుంది..

హాల్లోకి వచ్చిన శివాని, సోఫా మీద కూర్చుని రెండు మోచేతులు మోకాళ్లపై ఆనించి, అరచేతులతో తల పట్టుకుని కళ్లు మూసుకుని ఉన్న రాజశేఖరాన్ని చూసి కంగారు పడింది.

"రాజా! ఏమయ్యింది నీకు" అని అడుగుతూ దగ్గరగా వెళ్లి అతని భుజంపై చెయ్యి వేసింది. పరాకుగా ఉన్న అతను ఉలిక్కిపడ్డాడు. భార్యవైపు వెర్రిగా చూస్తూ మౌనంగా ఉండిపోయాడు.

"ఏమయ్యింది" రెట్టించింది శివాని.

"మా అమ్మ ఏడుస్తున్నట్టు కల వచ్చింది" అన్నాడు రాజశేఖరం గద్గద స్వరంతో. .

"కలే కదా!" కల అంటే కల్ల! ఇన్నేళ్లొచ్చి చిన్నపిల్లాడిలా కలకు భయపడుతున్నావా" అని హేళనగా నవ్వింది శివాని.

"తెల్లవారు ఝామున వచ్చిన కలలు నిజమవుతాయనేది మా అమ్మ. నే నొకసారి ఇండియా వెడతాను. నా మనసు బాగా లేదు" అన్నాడు రాజశేఖరం గద్గద స్వరంతో.

"ఏమిటది, బొత్తిగా చంటి పిల్లాడిలా అమ్మ అమ్మ అంటూ కలవరిస్తావేమిటి" అంది

అంతలో దగ్గరలో ఉన్న టీపాయ్ మీది ఫోన్ మోగింది. దాన్ని అందుకున్నాడు రాజశేఖరం. వెంటనే స్పీకర్ బటన్ నొక్కింది శివాని.

"పెద్దనాన్నా" అంటూ బావురుమంది అవతలి వ్యక్తి.

కంఠం గుర్తు తెలిసింది రాజశేఖరంకి. తన తమ్ముడి కూతురు శైలజ కంఠమది.

"ఏమిటమ్మా శైలూ! ఏమయ్యింది? ఎందుకు ఏడుస్తున్నావు" అని ఆత్రంగా అడిగాడు రాజశేఖరం.

"అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ వచ్చి నాన్న చనిపోయారు పెద్దనాన్నా!" ఏడుస్తూనే ఆ దుర్వార్తను తెలియజేసింది శైలజ. ప్రాన్పడి పోయాడు రాజశేఖరం. కొంతసేపు ఎవరూ మాట్లాడ లేదు. స్పీకర్లో శైలజ ఏడుపు మాత్రమే లీలగా వినిపిస్తోంది.

కొద్దిసేపలా గడిచాక రాజశేఖరం కోలుకున్నాడు. "శైలూ! అన్నయ్యకు ఫోన్ చేశావా? నేనూ వస్తున్నానమ్మా. వాడు వచ్చాక కదా కర్మ మొదలుపెట్టాల్సి ఉంటుంది. అంతవరకు నాన్నని ఐస్ బాక్సులో గాని, మార్చురీలో గాని ఉంచండి" అన్నాడు రాజశేఖరం. ఆపై, "బామ్మ ఏం చేస్తోంది" అని అడగబోయి మానేశాడు. అది తనకు తెలియకపోతే కదా! ఏం చేస్తుందిట పాపం, ఏడవడం తప్ప – అనుకున్నాడు దుఃఖంతో.

శివానీకి ఏమి మాట్లాడాలో తోచలేదు. కల నిజమయ్యింది. గొప్ప "కో ఇన్సిడెన్స్!" "సారీ! ఐ యాం వెరీ వెరీ సారీ" అని చెప్పి, ఇక అక్కడ ఉండలేక పెద్ద పని ఏదో ఉన్నట్లుగా అక్కడ నుండి వెళ్ళిపోయింది.

ఆరోజే రాజశేఖరం అర్జంటు వీసా కోసం వెళ్లాడు. ఆఫీసుకి ఒక నెల సెలవు పెట్టాడు. ఆపై ఎమర్జన్సీ కోటాలో టిక్కెట్ బుక్ చేసి సామాను సర్దడం మొదలుపెట్టాడు. తనకు సాయం చేస్తున్న శివానీతో, "ఇంత పెద్ద ఇంట్లో ఒక్కదానవు. జాగ్రత్తగా ఉండు. నేను తిరిగి వచ్చేటప్పుడు అమ్మను తీసుకు వస్తాను. తమ్ముడు లేనప్పుడు మనం ఇంకా ఆమెను వాళ్ల దగ్గరే ఉంచడం బాగుండదు" అన్నాడు.



"వద్దు. సొంత ఇల్లు ఉంది కదా! ఆమె అక్కడ ఉండడమే బాగుంటుంది" అంది శివాని.

"ఆమె నీ సొంత మేనత్త కదా! ఆమె మీద నీ కెందుకంత విరోధం? ఎప్పుడు ఆమెను తీసుకు వస్తానన్నా వద్దంటావు?"

"ఆమె మీద నాకు విరోధమేమిటి! నాకు ఇష్టముండదు– అంతే! మీ ఫ్రెండ్సుని చూడండి, నా ఫ్రెండ్సుని చూడండి – ఎవరి ఇంట్లోనైనా ముసలాళ్లు ఉన్నారా?"

"వాళ్లకి ఆ అవసరం రాలేదు కాబోలు! మనకు అవసరం వచ్చింది. తేడా లేదా?"

"ఏమో... అదంతా నాకు తెలియదు, నా ప్రయివసీకి ఎవరైనా అడ్డు ఉండడం నాకు నచ్చదు. కాదూ కూడదు అన్నా కూడా నువ్వు తీసుకువస్తే, నేనేం చేస్తానో నాకే తెలియదు. ఆ జిడ్డు నేను భరించలేను" అని అక్కడి నుండి వెళ్లిపోయింది శివాని. హతాశుడయ్యాడు రాజశేఖరం. నూరు సార్లేకాదు, నూటొక్కటోసారి కూడా రాజశేఖరం ప్రపోజల్‌ని వీటో చేసేసింది శివానీ!

* * *

ఇండియాలో ఎం.బి.బి.ఎస్. చదివిన రాజశేఖరం అమెరికాలో ఎం.ఎస్. చేశాడు. ఆ తరవాత అక్కడే మంచి హాస్పిటల్లో ఉద్యోగం రావడంతో వచ్చింది. అమెరికా రాకముందే మేనమామ కూతురు శివానీతో పెళ్లి జరిగింది. రాజు ఉద్యోగంలో చేరాక కాపురానికి అమెరికా

వచ్చింది శివాని. ఈలోగా ఆమె ఇండియాలో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆ తరవాత కూడా ఫ్యామిలీ ప్లానింగ్ పాటిస్తూ అమెరికాలో ఎం.ఎస్. కూడా చేసి ఉద్యోగంలో చేరింది. కొన్నాళ్లు గడిచాక ఇద్దరు కొడుకులు పుట్టారు. కాలక్రమంలో రాజశేఖరం దంపతులకు అమెరికన్ సిటిజన్‌షిప్ కూడా వచ్చింది.

రాజశేఖరం తండ్రి పోయేసరికి, రాజశేఖరం తమ్ముడు రఘుపతికి చదువు పూర్తవ్వలేదు. ఆ కారణంగా తల్లి కాంతమ్మ చిన్న కొడుకు దగ్గరే ఉండిపోవలసి వచ్చింది. చదువు పూర్తయి ఉద్యోగంలో చేరాక పెళ్లి అయింది రఘుపతికి. తరువాత కూడా పెద్దకొడుకు పిలవకపోవడంతో ఆమె చిన్నకొడుకు దగ్గరే ఉండి పోయింది. ఏ రక్తసంబంధమూ లేకపోయినా చిన్నకోడలు అత్తగారిని బాగా చూసుకుంటోంది. కాలం సుఖంగా గడిచిపోయింది ఇప్పటి దాకా. చిన్నకొడుకు అకాల మరణంతో ఆ తల్లి బతుకు అస్తవ్యస్తమయ్యింది.




ఇన్నాళ్లూ రాజశేఖరం దంపతులు ఆమెను అమెరికాకు రమ్మనమని అననూ లేదు, వెళ్లాలని ఆమె ఉబలాటం చూపించనూ లేదు. రాజశేఖరం అమెరికాలోనే ఉద్యోగాలలో స్థిరపడ్డారు. అక్కడి సంప్రదాయం ప్రకారం ఎవరి దారినవాళ్లు ఉంటున్నారు. డాక్టర్ రాజశేఖరం కట్టుకున్న విల్లాలో నడివయస్కులైన తమ దంపతులే లింగులిటుకు మంటూ ఉంటున్నారు.

రఘుపతికి కొడుకు, ఒక కూతురు. ఇద్దరికీ పెళ్లిళ్లయ్యాయి. కూతురు ఢిల్లీలో ఉంటోంది. కొడుకుకి ఆస్ట్రేలియాలో ఉద్యోగం. తండ్రి మరణవార్త విని ఇండియా వచ్చిన కొడుకు గిరిధర్, తండ్రి కర్మకాండలన్నీ ముగించి, తల్లిని తనతో తీసుకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. .

గిరిధర్ ప్లాన్ గురించి వినగానే ఉలిక్కిపడ్డాడు రాజశేఖరం. ఇన్నాళ్లూ తమ తల్లి తమ్ముడి దగ్గర ఉంది. ఇకనైనా తల్లిని తనవెంట తీసుకు వెళ్లడం తన బాధ్యత. కానీ శివానీ సహకరించదు. ఏ అఘాయిత్యానికి తలపడినా ఆశ్చర్యం లేదు. ఉగ్ర స్వభావి! దీనికి పరిష్కారం ఏమిటో తల్లినే అడగాలి.. మరో దారి లేదు– అనుకున్నాడు రాజశేఖరం.

సెలవు లేదంటూ గిరి, పదిహేను రోజులు ఉండి, తల్లిని తీసుకుని ఆస్ట్రేలియా వెళ్లిపోయాడు. అతని చెల్లెలు శైలజ కూడా అత్తవారింటికి వెళ్లిపోయింది. ఇంకొక వారం పది రోజుల్లో రాజశేఖరానికి కూడా శలవు ఐపోతుంది. ఈ లోగానే సమస్య పరిష్కారమవ్వాలి. తల్లితండ్రులు బిడ్డలకి సమస్యగా మారడం ఈ రోజుల్లో సర్వ సాధారణ మైపోయింది.

* * *

ఇల్లంతా బావురుమంటోంది. ఆ ఇంట్లో తల్లీ, తనూ – ఇద్దరే ఉన్నారు. 'ఈ రోజుల్లో వృద్ధులైన తల్లితండ్రులు సంతానానికి పెద్ద సమస్య ఔతున్నారు కదా!'– అని బాధపడ్డాడు రాజశేఖరం. ఏమైతే అది ఔతుంది, తల్లిని అమెరికా తీసుకుపోదాం– అనుకున్నాడు.

అంతా తెలిసి ఉన్న తల్లి అతన్ని వారించింది. 'శివానీది చిన్నప్పటి నుండి దుడుకు స్వభావమే. తీరైన ఆలోచన రాదు దానికి. చిన్నప్పుడు కోపమొస్తే కత్తి తీసుకుని చెయ్యి కోసుకునేది, లేదా నిప్పులమీద చేతిని ఉంచి కాల్చుకునేది. నీకూ తెలుసు కదా! దాని ఒప్పుదల లేకుండా నువ్వు నన్ను తీసుకు వెడితే అది ఏ అఘాయిత్యానికైనా తలపడవచ్చు. నిన్నది బాగా చూసుకుంటే చాలు నాకు. దాని గుణగణాలు తెలిసి కూడా.... నా తమ్ముడు ఇబ్బందుల్లో ఉన్నాడు, కట్నకానుకలిచ్చి కూతురు పెళ్లి చేయ లేడని జాలిపడి, కట్నకానుకలే కాదు, ఏ ముద్దూ, ముచ్చటా కూడా లేకపోయినా సరే ఫరవాలేదని, మీ నాన్నను ఒప్పించి, మంచంపట్టిన మీ తాతయ్య పెళ్లి చూడాలని ఉభయ ఖర్చులూ భరించి మనింట్లోనే నీ పెళ్లి జరిపించాను. అలా నీకు సమస్యలు తెచ్చిపెట్టినది నేనే కదా! తప్పు

నాదే! శిక్షా నాకే పడడం న్యాయం. నేను నీతో రాను. ఒంటరినైనా ఇక్కడే ఉంటాను. 'నోరు మంచిదైతే ఊరు మంచిదౌతుంది' అంటారు. ఇరుగు పొరుగుల సహకారంతో బతుకు వెళ్లమారుస్తాను. ఫరవాలేదు. నువ్వు సుఖంగా ఉంటే చాలు నాకు. అప్పుడప్పుడు నువ్వు వచ్చి, చూసి పోతూ ఉండు" అంటూ కొడుకును ఓదార్చింది ఆ తల్లి.

"అమ్మా! ఇది చెప్పు, సొంత మేనత్తవు కదా! అసలు నీమీద శివానీకి అంత కోపం ఎందుకుట!"

"ఏమి చెప్పమంటావు! నేను అక్కడకు వెళ్లినప్పుడు దాని తిక్క చూసి, భరించలేక – అలా ఉండడం మంచి పద్ధతికాదని నచ్చజెప్పాలని ప్రయతించేదాన్ని. బహూశా అహంభావియైన దానికి అది కోపం తెప్పించి ఉండవచ్చు. అంతకన్నా మరేదీ లేదు దానికీ నాకూ మధ్య."

తల్లికి కావలసినవి అన్నీ అమరి ఉన్నాయో లేవో చూసి, ఇరవై నాలుగు గంటలూ దగ్గర ఉంటూ, తల్లికి సేవలు చెయ్యడానికి ఒక మనిషిని జీతానికి పెట్టి, ఆమెను అప్పుడప్పుడూ పలకరిస్తూ ఉండమని దగ్గరలో ఉన్న బంధువులను కోరి, దిగులు నిండిన మనసుతో తప్పనిసరి పరిస్థితిలో వెళ్లలేక వెళ్లలేక వెళ్ళాడు రాజశేఖరం.

కొన్నేళ్లు అలా గడిచిపోయాయి. ఏడాదికి ఒకసారి తప్పకుండా తల్లిని చూడడానికి వచ్చి వెడుతున్నాడు రాజశేఖరం. కాలక్రమంలో వృద్ధాప్యంతో తల్లి ఎక్కువగా మంచం దిగి మసల లేకపోతోంది. సరిగా అదే సమయంలో పాత నర్సు కూతురు ఇంటికి పురుడు పోయడానికి వెళ్లిపోయింది. కొత్త నర్సు వచ్చింది. రోజులు భారంగా గడుస్తున్నాయి.



**తల్లికి కావలసినవి అన్నీ అమరి ఉన్నాయో లేవో చూసి, ఇరవై నాలుగు గంటలూ దగ్గర ఉంటూ, తల్లికి సేవలు చెయ్యడానికి ఒక మనిషిని జీతానికి పెట్టి, ఆమెను అప్పుడప్పుడూ పలకరిస్తూ ఉండమని దగ్గరలో ఉన్న బంధువులను కోరి, దిగులు నిండిన మనసుతో తప్పనిసరి పరిస్థితిలో వెళ్లలేక వెళ్లలేక వెళ్ళాడు రాజశేఖరం.**

ఎప్పటిలాగే తల్లిని చూడడానికి వచ్చాడు రాజశేఖరం. అతనికి తల్లి మునుపటిలా కనిపించలేదు. ఏదో మార్పు ఉందనిపించింది.

"ఎలా ఉన్నావమ్మా" అని అడిగిన కొడుక్కి, "బాగున్నాను నాన్నా" అని జవాబు చెప్పింది ఆ తల్లి. కానీ ఆమె బిత్తరి చూపులతో గుమ్మం వైపు చూసి, ఏదో చెప్పబోయి మానేసింది.

"ఏమిటమ్మా అది?" అడిగాడు రాజశేఖరం.

"అదే నాన్నా, నాకు ఏ లోటూ లేదు. అన్నీ చక్కగా వేళకు అమరుతున్నాయి. ఆరోగ్యం కూడా బాగుంది. కరుణమ్మ నన్ను బాగా చూసుకుంటోంది, నాకు ఏ లోటూ లేదు" అంది ఆ తల్లి గుమ్మంవైపు భయం భయంగా చూస్తూ.

తల్లి చూసిన వైపు తిరిగి చూశాడు రాజశేఖరం. అక్కడ కరుణమ్మ తచ్చాడుతూ కనిపించింది.

రాజశేఖరం తనవైపు చూడగానే, "ఈ రోజు వంట ఏమి చెయ్యాలని అడగడానికి వచ్చాను. ఏమి చెయ్యమంటారో చెప్పండమ్మా" అంది సౌమ్యంగా పెద్దామెనుద్దేశించి.

రాజశేఖరం సెన్సిటివ్ బ్రెయిన్ వేగంగా పనిచేసింది, వాళ్లిద్దరి మధ్యన ఏదో విపరీతం ఉందనిపించింది అతనికి. వెంటనే స్పందించాడు రాజశేఖరం.

* * *

తల్లితో చెప్పి, సెలవు తీసుకుని క్షేత్ర దర్శనానికని వెళ్లిన రాజశేఖరం మరునాడే తిరిగి వచ్చాడు. రాగానే ఒకసారి తల్లిని పలుకరించి, తన గది తాళం తీసి లోపలకు వెళ్లి తలుపు గడియ వేసుకున్నాడు. బట్టలైనా మార్చుకోకుండా కంప్యూటర్ తెరిచాడు. దానిలో కనిపించిన దృశ్యాలను గమనించి మ్రాన్పడిపోయాడు.

కరుణమ్మ ప్రవర్తన మీద అనుమానం రాగానే, తల్లి గదిలో "ఎలక్ట్రానిక్ బగ్స్" కొనితెచ్చి, ఇంట్లో కొన్ని చోట్ల రహస్యంగా అమర్చి వాటిని తన కంప్యూటర్ తో అనుసంధానంచేశాడు. ఆ బగ్స్ తీసిన వీడియోలు అతనికి రక్తం గడ్డకట్టించేవిగా ఉన్నాయి. కరుణమ్మ క్రూరత్వాన్ని, స్వార్థబుద్ధిని అవి చక్కగా వీడియోలుగా తీసి గుట్టును రట్టు చేశాయి.

నిన్నటి రోజు తీసిన వీడియోలలో ఒకదానిలో కరుణమ్మ పెద్దావిడను బెదిరించడం చూశాడు రాజశేఖరం, "ఇదిగో పెద్దమ్మా! నువ్వు నీ కొడుకుతో నామీద పితూరీలు చెప్పకపోవడంతో బతికిపోయావు. చెప్పివుంటే పచ్చడి బండతో నీ బుర్ర పగలేసి ఉండేదాన్ని" అంటోంది.

మరో వీడియోలో పెద్దావిడ నడవలేక నడవలేక నడుచుకుంటూ వెళ్లి తన భోజనం తానే పెట్టుకుని, తిని కంచం తోముకోవడం, కరుణమ్మ టీవీలో వస్తున్న ప్రోగ్రామ్ చూస్తూ ఎంజాయ్ చేస్తూ సోఫాలో కూర్చుని ఉండడం కనిపించింది.

మూడవ దానిలో రికార్డు ఐనది కూడా చూశాక ఇన్నాళ్లూ నేతి బీరకాయలాంటి కరుణమ్మ చేతిలో తన కన్నతల్లి అనుభవించిన నరకం అర్థమయ్యింది రాజశేఖరానికి. సరైన తిండి కూడా లేకపోవడం వల్ల తల్లి అంతలా చిక్కిపోయి ఉందని అతనికి అర్థమయ్యింది. తాను యాత్రకు వెడుతూ ఇంటి ఖర్చులకని ఇచ్చిన డబ్బును కొంత భాగం వేరు చేసి ఒక డబ్బాలో ఉంచి, కరుణమ్మ మిగిలిన కొంచెం మాత్రమే పర్సులో పెట్టుకున్నది రికార్డు అయ్యింది అందులో. అంటే – తన తల్లికి పుష్టికరమైన ఆహారం కూడా అందడం లేదన్నది అర్థమై వెంటనే పోలీసు



స్టేషన్‌కి ఫోనుచేశాడు.

కొద్ది సేపట్లో పోలీసులు వచ్చి కరుణమ్మని అరెస్టు చేసి తీసుకెళ్లిపోయారు. ఆమె శిక్షార్హురాలని వీడియోలు సాక్ష్యం చెప్పాయి.

మళ్ళీ తల్లిని ఎలా కాపాడాలన్నది నూరు వరహాల ప్రశ్న అయ్యింది రాజశేఖరానికి. బంధువు సహకరించాడు అతనికి...

“ఇదిగో బావా! కారణాలు వేరైనా సమస్య ఒకటే, వృద్ధాప్యంలో కనిపెట్టి చూసేవాళ్ళు లేకపోవడం – అన్నది. మేము, భార్యాభర్తలు ఇద్దరం ఉద్యోగస్థులం కావడం, పిల్లలు బయలకు వెళ్లడంతో అమ్మ ఒంటరిదయ్యేది. ఒకవేళ ఖర్మం చాలక పడిపోయినా, ఏదైనా రాకూడని అవసరం వచ్చినా చూసుకునే వారు ఎవరు? బాగా ఆలోచించి, మా అమ్మను, ‘వానప్రస్థం’ అనే ఓల్డేజ్ హోంలో ఉంచాము. అక్కడ వేళకు కావలసిన వన్నీ అందుబాటులో ఉంటాయి. ఎవరో ఒకరు తరచూ వచ్చి, చూసి పోతూ ఉంటారు. వాళ్ల యోగ క్షేమాలను మేనేజిమెంట్ బాధ్యతగా చూసుకుంటుంది. అవసరం ఉంటే మనకు ఫోన్ చేస్తారు. “ఇంటికన్నా గుడి పదిలం” అంటారే, అలాగన్నమాట! మన వాళ్లు అక్కడైతేనే తమ తోటి వాళ్ల మధ్య సుఖసంతోషాలతో ఉంటారనిపిస్తుంది . అందుకే నేను మా అమ్మను ఒక వనంలో కట్టిన ‘వానప్రస్థ’ ఆశ్రమంలో చేరిపించాను.” వివరించాడు ఆ బంధువు.

అతడు చెప్పినది రాజశేఖరం తల్లికి చెప్పాడు. ఆమె సంతోషంగా ఒప్పుకుంది. “రాజూ, నన్నుకూడా అక్కడ చేర్పించరా. వాడి తల్లిలాగే నేనూ అక్కడ సుఖంగా ఉంటాను” అంటూ తన సమ్మతిని తెలియజేసింది.

తల్లిని ఆశ్రమంలో చేర్పించి, తను ఒకవారం అక్కడే ఉండి, తల్లి అక్కడ స్థిరపడడం చూశాక అమెరికా వెళ్లిపోయాడు రాజశేఖరం. వెడుతూ వెడుతూ తల్లికి స్మార్టు ఫోన్ కొని ఇచ్చి, దానిని ఎలా వాడుకోవాలో ఆమెకు నేర్పాడు.

* * *

కొన్నాళ్లు గడిచేసరికి, 2020 వ సంవత్సరం వచ్చింది. దాని వెంట చైనాలో పుట్టిన కోవిడ్–19 అనే కరోనా వైరస్ అతి వేగంగా ప్రపంచమంతా వ్యాపించి అనతి కాలంలోనే “పెండమిక్”గా మారిపోయింది. కోట్లాది జనం కోవిడ్ వైరస్ బారిన పడుతున్నారు. మాస్కులు ధరించాలి, శుభ్రత పాటించాలి, మనిషికి మనిషి దూరంగా మసలాలి అంటూ ఏవేవో నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఆఫీసులు మూసెయ్యడంతో ఉద్యోగులు ఇంటినుండి కంప్యూటర్లద్వారా పని చేస్తున్నారు. స్కూళ్లు మూసేశారు. జనజీవనం స్తంభించిపోయింది.

తల్లినుండి వచ్చిన మెసేజ్ చూసి తల్లడిల్లిపోయాడు రాజశేఖరం. ఇండియాలో చాలా వృద్ధా శ్రమాలు మూసివేస్తున్నారు. తల్లి ఉంటున్న వృద్ధాశ్రమం కూడా త్వరలో మూసెయ్య బోతున్నారు. అక్కడ ఉండే వాళ్లకు రెండు వారాలు మాత్రమే వ్యవధి ఇచ్చారు ఖాళీ చేయడానికి.

ఒక్క డాక్టర్లు, నర్సులు, పారిశుధ్య కార్మికులు మాత్రం ఎడతెరిపి లేకుండా, ప్రాణాలకు తెగించి పని చెయ్యవలసి వస్తోంది. అయినా జననష్టం జరుగుతూనే ఉంది. దానికని ఇంకా మందేమీ కనిపెట్టకపోడంతో, మందులు ఏమి వాడాలో తోచక డాక్టర్లు సతమతమవుతూ, లక్షణాలను బట్టి, తోచిన మందులు ఇస్తూ రోగుల్ని కాపాడడం కోసం అహరహం తాపత్రయపడుతున్నారు.

తల్లినుండి వచ్చిన మెసేజ్ చూసి తల్లడిల్లి పోయాడు రాజశేఖరం. ఇండియాలో చాలా వృద్ధాశ్రమాలు మూసివేస్తున్నారు. తల్లి ఉంటున్న వృద్ధాశ్రమం కూడా త్వరలో మూసెయ్య బోతున్నారు. అక్కడ ఉండే వాళ్లకు రెండు వారాలు మాత్రమే వ్యవధి ఇచ్చారు ఖాళీ చేయడానికి.

ఆలోచించగా ఆలోచించగా అతనికి ఒక పరిష్కారం తోచింది. వెంటనే కొడుకుల్ని రమ్మని మెసేజీలు పెట్టేశాడు. ఉద్యోగానికి రాజీనామా చేసేశాడు. ఇక ఆలస్యం చేస్తే కష్టమనుకున్నాడు. వెంటనే చెయ్యవలసిన పనులన్నీ వేగంగా చక్కబెట్టేసుకున్నాడు.

తండ్రి, “అర్జంటు” అనడంతో కొడుకులు వెంటనే వచ్చేశారు. అందరూ మధ్యాహ్నం భోజనాలు చేసి స్థిమితపడ్డాక, తన ఆస్తి – పాస్తుల తాలూకు కాగితాలు తెచ్చి శివానీ చేతిలో ఉంచాడు రాజశేఖరం. “ఇదిగో, ఇవన్నీ నీవే, వీలునామా నీ పేరునే ఉంది. నువ్వే నీ కొడుకులకు ఏమిచ్చుకుంటావో ఇచ్చుకో” అన్నాడు.

తెల్లబోయారు కొడుకులు. “ఉన్నపళంగా ఈ ఉప్పలాయమ్ ఏమిటి!” ఆశ్చర్య పోయింది శివాని.

కొడుకులవైపు తిరిగి చెప్పాడు రాజశేఖరం, “ఇద్దరు కొడుకుల్ని కన్న నా తల్లి అనాథ ఎలాగౌతుంది? నా తమ్ముడు చనిపోయినా ఇంకా నేనున్నాను. నేనుండగా మా అమ్మ అనాథ కావడం నాకు ఇష్టం లేదు. నేను మా అమ్మకు దక్షతగా ఇండియాకి వెళుతున్నాను. ప్రస్తుత పరిస్థితుల్లో తిరిగి రాగలనో, రాలేనో నాకు తెలియదు. మీ అమ్మకు మీరు దక్షత ఔతారా లేదా అన్నది మీరూ మీరూ నిర్ణయించుకోవలసి ఉంది. అది మీ ఇష్టం. ఈ సాయంకాలం ఫ్లయిటుకే నా ప్రయాణం” అని ఖరాఖండీగా చెప్పేసి, సామాను సద్దుకునే పనిలో నిమగ్నమయ్యాడు రాజశేఖరం.

శాన్ఫ్రాన్సిస్కో ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో రాజశేఖరం ఎక్కిన విమానం టేకాఫ్ చేసింది. అదే ఆఖరి ఫ్లయిట్. కరోనా పాండమిక్ మూలంగా మరునాడు నుండి విమానాలు కూడా నడవడం మానేశాయి. ★






**తెలంగాణలో రజాకార్ల దురాగతాలను సాహసంతో ప్రతిఘటించిన అమరవీరుల్లో పటేల్ చింతపూడి రామిరెడ్డి ఒకరు. ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది. ఇంతకీ, రామిరెడ్డికి నిజాం సాయుధ బలగాలతో ఘర్షణ దేనికి, వారిని ఆయన ఎలా ఎదిరించాడు? రామిరెడ్డిది నల్లగొండ జిల్లాలోని భువనగిరి మండలం రేణుకుంట గ్రామం. దీనికి మైలు దూరంలో రాజాపేట సంస్థానం ఉండేది. ఎనిమిది మైళ్ల దూరంలో జైన దేవాలయం కొలువుదీరిన ప్రసిద్ధ కొలనుపాక గ్రామం, ఆరు మైళ్ల దూరంలో జగదేకపురం ఉన్నాయి. నాడు ఆ గ్రామంలో 260 గడపలు మాత్రమే.**

# ఇదీ రామిరెడ్డి వీరోచిత

రేణుకుంటకు మూడు మైళ్ల దూరంలో బేగంపేట అనే గ్రామం ఉంది. అది ముక్తా (చిన్న జాగీరు)గా ఉండేది. మహమ్మదీయుడైన ముక్తేదారు చనిపోవడంతో ఆ జాగీరు కోసం ముక్తేదారు కూతురు, కొడుకుల మధ్య తగాదా మొదలైంది. ఈ గొడవలో చింతపూడి రామిరెడ్డి ఆ ముక్తేదారు కూతురు పక్షం వహించాడు. ఆమెకు సహాయంగా ఉంటూ అక్కడ భూములను సాగు చేయించి రక్షణగా నిలుచున్నాడు. కానీ ముక్తేదారు కొడుకు తన సోదరి భూములనే స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నాలు కొనసాగించాడు. చింతపూడి రామిరెడ్డిని భయపెట్టి అక్కడి నుంచి తరిమేయాలని హైదరాబాద్ నుండి అరబ్బుల ముఠాను రప్పించాడు. ఆ రోజుల్లో నిజాం పాలనలో అరబ్బులకు ఓ ప్రత్యేక స్థానం ఉండేది. నిజాం ఖజానాకు కాపలాదారులుగా వాళ్లే ఉండే వారు. అందువల్ల వారికి ప్రత్యేక అధికారాలు, సౌకర్యాలు కూడా ఉండేవి. ఎవరైనా ఎదురు మాట్లాడితే చాలు బొడ్లో నుండి బాకు తీసి చంపడానికి సిద్ధమయ్యేవారు. నిజాం పోలీసు కూడా వారికి భయపడేవాడు. అరబ్బుల ముఠా బేగంపేట వచ్చి రామిరెడ్డిని సవాలు చేసింది. ఆయన నిర్భయంగా ఇతర గ్రామస్తుల సహాయంతో అరబ్బుల ముఠాను ముఖాముఖీ ఎదుర్కొన్నాడు. రామిరెడ్డి దళం ముందు అరబ్బు దళం నిలవలేకపోయింది. ఆ ముఠా నాయకుడిని పట్టుకొని ముక్కు, చెవులు కోసి పంపించాడు రామిరెడ్డి. వారు హైదరాబాద్ పారిపోయారు. రామిరెడ్డి ధైర్యానికి గ్రామస్తులంతా మెచ్చుకున్నారు. ఆ ముక్తేదారు కూతురుకు తన తండ్రి భూములపై న్యాయంగా యాజమాన్యపు హక్కు దక్కింది. చుట్టుపక్కల గ్రామాల వారు రామిరెడ్డిని తమ 'రక్షకుడి'గా చూడటం ప్రారంభించారు.

మూటకొండూరు గ్రామంలో మరో భూతగాదా వచ్చింది. రామిరెడ్డి ఈసారి పోలీసులను ఎదుర్కో వలసి వచ్చింది. ఘర్షణ తీవ్రస్థాయికి చేరేసరికి పోలీసు కానిస్టేబుల్ తుపాకీ పేల్చాడు. వెంట్రుక వాసిలో రామిరెడ్డి తన ప్రాణాన్ని రక్షించుకోగలిగాడు. ఆ కాల్పుల్లో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ నేలకొరిగాడు. హత్యానేరంపై రామిరెడ్డి అరెస్టు అయ్యాడు. పులి బోనులో చిక్కిందని రజాకార్లు సంతోషపడ్డారు. కానీ రామిరెడ్డి ధైర్యం కోల్పోకుండా తాను హత్య చేయలేదనే అంశాన్ని నిరూపించాడు. పోస్టుమార్టం రిపోర్టులో హతుని శరీరంలో ఉన్న తూటా కానిస్టేబుల్‌దేనని సాక్ష్యాధారాలు దొరికాయి. దాంతో రామిరెడ్డి తన గౌరవాన్ని నిలుపుకుని విడుదల అయ్యాడు. ఈసారి ఆయన పేరు మరిన్ని చుట్టుపక్కల గ్రామాలకు చేరింది. రామిరెడ్డి ఆ తర్వాత అలాంటి కుట్రపూరిత కేసులు ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఆగస్టు 15, 1947 దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న రోజు.. రామిరెడ్డి ఆధ్వర్యంలో రేణుకుంటలో స్వాతంత్ర్య ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అప్పటికి నిజాం స్వతంత్ర ప్రతిపత్తి కోసం మొండిగా వ్యవహరిస్తున్నాడు. రజాకార్లు మతోన్మాదంతో హిందువులను పీడిస్తూ నిజాంకు అండగా నిలిచారు. గ్రామాలను దోచుకుంటున్నారు. అరాచకాలు సృష్టిస్తున్నారు. అప్పటికి రేణుకుంట ప్రజల జోలికి వెళ్లే ప్రయత్నం వారు చేయలేదు. ఈ ఘర్షణల నేపథ్యంలో రామిరెడ్డి తన భార్యాపిల్లలను తెనాలికి పంపించాడు. పెద్ద కుమారుడు రంగారెడ్డితో తాను ఆ గ్రామంలోనే ఉంటూ ఒక రక్షణదళాన్ని ఏర్పాటు చేశాడు. కొనఊపిరి వరకు పోరాడైనా తన గ్రామాన్ని, ప్రజలను రజకార్ల నుండి రక్షించాలని ప్రతిజ్ఞ చేశాడు. అరవై తుపాకులు తెప్పించి గ్రామరక్షణ దళానికి తర్ఫీదు ఇప్పించాడు. తాను ఉపయోగించేందుకు ట్వెల్‌బోర్ తుపాకీ తెప్పించు కున్నాడు. రక్షణదళ సభ్యులకు షూటింగ్‌లో శిక్షణ ఇవ్వడానికి అందులో నైపుణ్యం గల పగడాల సత్తయ్య, వేచల్ల పుల్లారెడ్డిని నియమించాడు. రామిరెడ్డి తన రెండంతస్తుల మేడ పైభాగంలో తుపాకులు అమర్చి శత్రువులను ఎదుర్కోడానికి ఏర్పాట్లు చేశాడు. రాజాపేట నుండి రజాకార్లు వస్తే వారిపై కాల్పులు జరపడానికి వీలుగా తన మేడ ముందున్న చెట్లను నరికించాడు. రజాకార్లు దాడిచేస్తే గ్రామస్తులంతా జట్లుగా విడిపోయి వారిపై దాడి చేయాలని మానసికంగా వారిని సిద్ధం చేశాడు. ఈ ఏర్పాట్లన్నిటి గురించి పాలకులకు, అధికారులకు తెలిసింది. అంతేకాదు, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని రామిరెడ్డి ప్రచారం చేశాడు. ప్రజల్లో జాతీయభావాన్ని మేల్కొల్పాడు. ఈ పరిణామాల వల్ల నిజాం పాలకులకు ఆయన కంటిలో నలుసులా తయారయ్యాడు. ఎలాగైనా రామిరెడ్డి అడ్డు తొలగించుకోవాలని రజాకార్లు ప్రణాళిక వేసుకున్నారు. కొలిపాకలోని ముస్లిం తహశీల్దారు, జగదేవ్‌పూర్‌లోని అబ్దుల్ రహ్మాన్, రాజాపేటలోని రజాకార్ నాయకుడు హాషీం ఆలీ, ముస్త్యాలలోని రజాకార్ సైనికాధికారి చోటేమియా ఈ కుట్రలో కీలకంగా వ్యవహరించారు. ఈ నలుగురు సాయుధ రజాకార్లు, నిజాం సైనికుల సహాయంతో రేణుకుంట గ్రామంపై, రామిరెడ్డిపై దాడికి పథకం రచించారు. 50 మంది సిపాయిలు, 200 మంది సాయుధులైన పోలీసులు, రజాకార్లు, ముస్లిం అధికారుల నాయకత్వంలో 12 ట్రక్కుల్లో, జీపుల్లో హైదరాబాద్ నుండి బయలుదేరిన దళం ఆలేరు కొలిపాక మార్గం ద్వారా రాజాపేట వైపు వస్తున్నది.



**కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

# పోరాట గాథ!



అప్పటికి రేణుకుంటలో గాంధీ మందిరం కట్టడానికి నిర్ణయమైన నేపథ్యంలో అందుకు కావాల్సిన రాళ్ల కోసం ఆ గ్రామానికి చెందిన వడ్డర్లు కొండపైకెక్కి రాళ్లు చెక్కుతుండగా తెల్లవారుజామున మూడు గంటల వేళకి దుమ్ము రేపుకుంటూ రజాకార్ల బలగం రావడం చూసిన ఓ వడ్డరి ఒక్కసారిగా కొండపై నుంచి దూకి రామిరెడ్డి దగ్గరకు పరిగెత్తి 'దొరా.. ఇది పగవాళ్ల రాత్రి మనం మేల్కొని ఉండాలి' అని హెచ్చరించాడు. రామిరెడ్డి వడ్డరి మాట ప్రకారం తన గ్రామ రక్షణదళాన్ని సిద్ధంచేశాడు. తుపాకులు పుచ్చుకొని గ్రామం వెలుపల గల ఇసుకవాగు వద్దకు వచ్చి పొంచి ఉన్నారు. శత్రువర్గం రేణుకుంటకు రెండు పర్లాంగుల దూరంలో ఆగి రెండు దళాలుగా విడిపోయి ఆ గ్రామాన్ని చుట్టుముట్టింది. ఈ లోగా రామిరెడ్డి దళం వారు కాల్పులు జరిపారు. అప్పటికి ఇంకా ఎదుటి పక్షం కాల్పులు జరపలేదు. రామిరెడ్డి తన దళాన్ని వెనక్కి నడిపి తన మేడపైకి ఎక్కి శత్రువును చురుగ్గా ఎదుర్కోవటానికి ఏర్పాట్లు చేశాడు. ఈలోగా గ్రామస్థులందరూ తుపాకీ కాల్పులు విని మేల్కొన్నారు. కొన్ని కుటుంబాలు వచ్చి రామిరెడ్డి భవనంలో తలదాచుకున్నాయి. రామిరెడ్డి దళం ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల దాకా శత్రువులపై కాల్పులు జరుపుతూనే ఉన్నారు. రజాకార్ల దళం మరింత దగ్గరగా వచ్చి రామిరెడ్డి భవంతిని చుట్టుముట్టింది. వారి లక్ష్యం రామిరెడ్డిని అంతం చేయడమే.

ఆ తరువాత గ్రామస్తులు సునాయాసంగా లొంగిపోతారని వారి ఉద్దేశం. ఈ లోగా భవంతిపైనున్న దళ సభ్యులు ఇద్దరు మరణించారు. ఓ పదిహేను మంది శత్రుదళ సభ్యులు భవంతి దగ్గరకు రాగా రామిరెడ్డి బాంబు విసిరి వారిని హతమార్చాడు. ఎదురు కాల్పులు ఆగిపోయాయి. ఓ గంట పాటు నిశ్శబ్దం అలుముకుంది. శత్రు ముఠా నుండి ఎలాంటి అలజడి వినిపించడం లేదని రామిరెడ్డి తన భవంతి పిట్టగోడ దరికి వచ్చి, దానికి ఆనుకుని తలపైకెత్తి చూశాడు. హఠాత్తుగా వెనకాల నుండి పేలిన తుపాకీ తూటా రామిరెడ్డి తలలో నుంచి దూసుకుపోయింది. వెంటనే రామిరెడ్డి కిందపడిపోయాడు. తన ప్రతిననుసరించి గ్రామరక్షణ కోసం వీరోచితంగా పోరాడి అమరుడయ్యాడు.

అసలు జరిగిందేమంటే రామిరెడ్డి ఇంటి వెనకాల ఓ డెబ్బై గజాల దూరంలో, ఓ పాత ఇంటి పెరట్లో పెద్ద చింత చెట్టు ఒకటి ఉంది. పోరాటం మధ్యలో నిశ్శబ్దం ఆవరించిన సమయంలో నిజాం సైనికుడొకడు చెట్టు ఎక్కి కూర్చున్నాడు. రామిరెడ్డి తల ఎత్తగానే దాని మీద నుండి గురిచూసి అతని తలలోకి తూటాను దింపాడు. రామిరెడ్డి మరణించగానే మిగతా దళం సభ్యులు హడలెత్తిపోయారు. ఈలోగా రజాకార్లు 'మాకు కావలసింది రామిరెడ్డి. అతడు మరణించాడు. కాబట్టి మీకు ఏ హాని చేయం. బయటకు రండి' అని ప్రకటించారు. ఇది నమ్మి వారంతా బయటకు వచ్చారు. కానీ రజాకార్లు అత్యంత కర్కశంగా వారిని వరసగా నిలబెట్టి స్టెన్‌గన్‌తో కాల్చేశారు. మరణించిన వారిలో రామిరెడ్డి తమ్ముడు, కొడుకు రంగారెడ్డి, పగడాల సత్తయ్య, వేచల్ల పుల్లారెడ్డి, యేమల్ల నరసింహారెడ్డి, చాకలి యాదగిరి, మంగలి రాజయ్య, బురుగు చందారెడ్డి, బురుగు వెంకటరెడ్డి, యాదగిరి రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామస్తులందరిని ఒక దగ్గర చేర్చి 'మిమ్మల్ని ఏమీ చేయం. మిగతా దళసభ్యుల పేర్లు చెప్పండి' అని రజాకార్లు వారిని బెదిరించారు. వారు అమాయకంగా కొందరి పేర్లు చెప్పారు. వారిని వెతికి పట్టుకొని మరీ కాల్చి చంపారు. ఆ శవాలను ఎడ్ల బండిలో వేసి గ్రామస్తులతో ఆ బండిని లాగించి ఇసుకవాగు దగ్గర దానిపై చెత్త వేసి బండికి నిప్పటించారు. సగం కాలీ కాలని ఆ శవాలు ఆనవాలు లేకుండా మసిబారిపోయాయి. మిగిలిన వారిలో 70 మందిని హైదరాబాద్ తీసుకుపోయారు. వారిని జైల్లో పెట్టారు. పోలీసు చర్య అనంతరం వారిని విడుదల చేశారు. రేణుకుంటపై పోలీసులు, రజాకార్లు దాడి చేసి రామిరెడ్డిని హత్య చేశాక ఆనాటి హైదరాబాద్ రేడియో ఈ వార్తను ప్రసారం చేసింది. రామిరెడ్డి పోరాట గాథను నల్లగొండ జిల్లాలో 'బాల సంతులు' అనే భిక్షకులు గానం చేస్తూ తిరిగేవారు. ఆయన వీరోచిత పోరాటం గురించి, నిజాం సాయుధ బలగాలను ఆయన ఏ విధంగా ఎదిరించినదీ నేటికీ అక్కడివారు గుర్తుచేసుకుంటారు. ★



# సమస్యే లేదు-వేరే

పత్రికలలో '2500 ఏళ్లుగా పాణిని వ్యాకరణాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు' అనే వార్త చదివి తెల్లబోయాను. రిషి రాజ్ పోపట్ అనే 27 ఏళ్ల యువకుడు కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్నాడట. అతడు చేసిన ప్రతిపాదన ఇది. సంస్కృత వ్యాకరణం పన్నెండు సంవత్సరాలు చదవాలని ప్రసిద్ధి. పూర్వం అలా చదివేవారు. ఇరవై ఏడేళ్ల యువకుడు ఇంగ్లీషులో చదివి ఇలా చెప్పడం ఒక వింత.

తమ జీవితాలను విద్యా తపస్సుకు అంకితం చేసిన మునులు వరరుచి, పతంజలి. వారు వ్యాకరణ శాస్త్ర గ్రంథాలను రచించిన వారు. పతంజలి ముని యోగశాస్త్రాన్ని రచించారు. ప్రపంచంలో చాలా యోగాలకు ఆయన యోగశాస్త్రం మూలం. 'మహా భాష్యం వా పాఠయేత్, మహా రాజ్యం వా పాలయేత్' అని ఆర్యోక్తి. పతంజలి ముని వ్యాకరణ మహా భాష్యాన్ని పాఠం చెప్పడం ఒక పెద్ద రాజ్యాన్ని పాలించడంతో సమానం. 'మహా భాష్యన్నయినా పాఠంగా చెప్పాలి. మహారాజ్యాన్నయినా ఏలాలి' అని పై సంస్కృత సూక్తికి అర్థం.

తరువాత కైయటుడు, భట్టోజు దీక్షితులు, నాగేశభట్టు మొదలైన వారు బహు శాస్త్ర పండితులు. వీరు వ్రాసిన గ్రంథాలన్నీ అర్థం చేసుకోవడమే గొప్ప విషయం. వీరందరినీ కించపరిచేలా ఆ యువకుడు చెప్పిన విషయాన్ని పరిశీలించాలి.

ఒక పదం తయారు చేయడంలో రెండు సూత్రాలు ఒకేసారి ప్రవర్తిస్తూంటే వాటిలో ఏ సూత్రాన్ని వర్తింపచేయాలనే విషయంలో పాణిని ముని 'విప్రతిషేధే పరం కార్యమ్' అనే సూత్రం చెప్పారు. 'సమానమైన బలం కలిగిన రెండు సూత్రాలకు వైరుధ్యం కలిగినపుడు వరుస క్రమంలో తరువాత ఉన్న సూత్రం ఎంచుకోవాలి' అని పాణిని మునిని అనుసరించిన గ్రంథకర్తలు తెలిపారు.

'ఈ పద్ధతి వ్యాకరణం ద్వారా అనేకమైన తప్పు రూపాలను తయారు చేస్తుంది' అనే ప్రతిపాదనతో ఈ సూత్రానికి అతడు వేరే అర్థం చెబుతున్నాడు. ఒక పదం తయారు చేసే క్రమంలో ఒక చోట రెండు సూత్రాలు ప్రవర్తించవలసినపుడు వాటికి వైరుధ్యం వస్తే ఆ పదంలో రెండో భాగంలో ప్రవర్తించవలసిన సూత్రాన్నే ప్రవర్తింప చేయాలి. ఈ పద్ధతిని అవలంబిస్తే సుమారు అన్ని పదాల తయారీలో సరైన సమాధానం లభిస్తుందని ఇతడి ప్రతిపాదన సారాంశం.

ఉదాహరణకు మంత్ర + భిస్ అని ఉన్నపుడు 7 అ–3 పా–103 సంఖ్య గల సూత్రంచే మంత్రం లోని త్ర వర్ణమందు గల అకారానికి ఏ కారం వస్తుంది. దీనివల్ల మంత్రేభిః అనే అసాధు రూపం ఏర్పడుతుంది.

7 అ – 1 పా–9 సంఖ్యగల సూత్రంచే భిస్‌కు ఐస్ వస్తుంది. మంత్ర+ఐస్=మంత్రైః అని తయారవు తుంది. ఇది సరయిన రూపం. కాబట్టి రెండు సూత్రాలకు విప్రతిషేధం వస్తే వరుస క్రమంలో తరువాతి సూత్రం అని చెప్పకూడదు.

మంత్ర+భిస్ అనే చోట తరువాత ఉన్న ఐస్‌కి భిస్ వస్తోంది. ఇది పదంలో కుడివైపున జరిగే కార్యం. దానిని విధించే సూత్రాన్ని ఎంచుకోవాలని పాణిని అభిప్రాయం. దీనివలన 'మంత్రైః' అనే సరయిన రూపం ఏర్పడుతుందని రిషి రాజ్ ప్రతిపాదన.

సూత్ర గ్రంథాలలో అల్పాక్షరాలలో అనల్ప మయిన అర్థాన్ని ఇముడ్చుతారు. దానిలో సారం చాలా ఉంటుంది. దోషం ఉండదు. ఇలాంటి సూత్రాలు విద్యను కంఠస్థం చేయడానికి ఉపయో గిస్తాయి. కాని విద్యార్థికి సూత్రంలో భావం ఎలా తెలుస్తుంది?

గురువులు దాని అర్థం, భావం, గాంభీర్యం వివరిస్తే శిష్యులకు తెలుస్తుంది. ఇలా గురుశిష్య పరంపరగా సూత్ర గ్రంథాల అధ్యయనం సాగుతుంది. తరువాతి వారికి ఆ జ్ఞానం అందకుండా పోతుందనే పరిస్థితి వచ్చినప్పుడు సూత్రాల అర్థాలను, గాంభీర్యాన్ని తెలుపుతూ గ్రంథాలు వ్రాస్తారు. ఇలా వ్యాఖ్యలు ఏర్పడతాయి. కొందరు తమ ప్రతిభా విశేషంతో గొప్ప వ్యాఖ్యలు వ్రాయడం కూడా జరుగుతుంది. అది వేరే విషయం.

పై విషయం గమనిస్తే సూత్ర గ్రంథాలకు గురుశిష్య పరంపరగా వచ్చిన అర్థమే గ్రంథకర్త అభిప్రాయం అయ్యే అవకాశాలు అధికమని తెలుస్తుంది.

పాణిని ముని సంప్రదాయంలో కొన్ని వర్ణాలు అనునాసికంగా (ముక్కుతో కూడా పలుక వలసినవిగా) ఉంటాయి. అవి ఏవి అనే ప్రశ్నకు 'ప్రతిజ్ఞానునాసిక్యాః పాణినీయాః' పాణిని అనుయాయులు చెబితే ఏ వర్ణానికి అనునాసిక్యం ఉందో తెలుస్తుంది. ఏవి అనునాసికాలో గురుశిష్య పరంపరగా కాని, వ్యాఖ్యాన గ్రంథాల వల్ల కాని తెలుసుకోవాలన్న మాట.

'స్వరితే నాధికారః' అని మరొక సూత్రం స్వరితత్వంతో కూడిన శబ్దం తరువాతి సూత్రాలతో అన్వయించి అర్థాన్ని తెలుపుతుంది. సూత్రాలలో ఏ పదాలకు స్వరితత్వం ఉందో పాణిని ముని తెలుపలేదు. అది తెలియక పోతే అనేక సూత్రాలకు అర్థం తెలియదు. పాణినిముని శిష్యులకు పాఠం చెప్పే సమయంలో సూత్రాలలో కొన్ని పదాలను స్వరితంగా ఉచ్చరించి చెప్పారని, దానిని బట్టి శిష్యులు ఆ పదాలను అధికార పదాలుగా గుర్తించి, తరువాతి సూత్రాలలోకి వాటిని అన్వయించుకుని అర్థం గ్రహించే వారని తెలుస్తుంది.

పై రెండు అంశాలను బట్టి గురుశిష్య పరంపరగా ఈ సూత్రాలు అధ్యయనం సాగేదని స్పష్టం.

పాణిని ముని సూత్రాలకు భట్టోజీ దీక్షితులు సిద్ధాంత కౌముది వ్రాశారు. వామన జయాదిత్యులు కాశిక పేరుతో వృత్తి వ్రాశారు. భట్టోజీ దీక్షితుల రీతి, కాశికా వృత్తి పద్ధతి భిన్నంగా ఉన్నాయి. వీరిద్దరు 'విప్రతిషేధే పరం కార్యమ్' అనే సూత్రానికి అర్థం ఒకే రకంగా వ్రాశారు. దీని వలన పాణిని నుండి ఆ సూత్రానికి అర్థం ఒక రకంగానే ఉందని తెలుస్తోంది.

ఈ సూత్రానికి ఎవరైన విశేషార్థం చెబితే అది వారి పాండిత్యం అని చెప్పాలి. రచయిత ఉద్దేశించని అర్థాలు వ్యాఖ్యాతలు చెబుతూంటారు. దీనివల్ల వ్యాఖ్యాత పండితుడని తెలుస్తుంది. కాని అది రచయిత భావం కాకపోవచ్చు. ఒక సూత్రానికి కొత్త అర్థం చెప్పి పూర్వ గ్రంథాలు చెప్పినది తప్పు అనడం మాత్రం సమంజసం కాదు. కాత్యాయనునికి వరరుచి అని మరో పేరు. ఆయన వార్తికాలన్నీ మహా భాష్యంలో ఉన్నాయి. విడిగా లేవు. పతంజలి యోగ శాస్త్రం వ్రాశారు. వీరి వ్యాకరణ భాష్యాన్ని మహా భాష్యం అంటారు.



**డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణ శర్మ**
భాషా ప్రవీణ, విశ్రాంత అధ్యాపకులు, ఆంధ్ర జాతీయ కళాశాల, మచిలీపట్టణం

బహువచనే ఝల్యేత్ 7 అ – 3 పా – 103 సూ.

**ఝలాదౌ బహు వచనే సుపి పరే అతోఙ్గ స్యైకార స్స్యాత్ రామేభ్యః** ఇది పతంజలి భాష్యం.

పై సూత్రం మంత్ర + భిస్ అన్నచోట త్ర కారానికి ఏత్వం విధించగలదు. ఇది తరువాతి సూత్రం కనుక మంత్రే + భిస్ అని అయ్యే అవకాశం ఉంది.

అతో భిస ఐస్ 7 అ – 1 పా – 9 సూ.

**'అకారాన్తా దఙ్గా ద్భి స ఐస్ స్యాత్, రామైః'**

ఇది భాష్యంలోనిది. మంత్ర + భిస్ అని ఉన్నపుడు పై సూత్రం చే ఐస్ వచ్చి మంత్రైః అని అవుతుంది.

విప్రతిషేధే పరం కార్యమ్

ఈ సూత్రం చేత సమాన బలం కలిగిన రెండు సూత్రాలు ఒక చోట ప్రవర్తించవలసి వస్తే తరువాత ఉన్న సూత్రం ప్రవర్తించాలి. కానీ ఇక్కడ వరుసలో

# వ్యాఖ్యానం ఉండదు

పూర్వం ఉన్న సూత్రం ప్రవర్తించిన రూపమే సరియైనది. కారణమేమిటి?

అతో భిస ఐస్ 7 అ – 1 పా – 9 సూ. వృక్షైః, ఇహ పరత్వా దేత్వం ప్రాప్నోతి.

– కృతైత్వే భూత పూర్వ మకారం భవిష్యతి. ఐస్తు నిత్యమ్.

– కృతే ప్యేత్వే ప్రాప్నోతి అకృతేపి ప్రాప్నోతి. నిత్యత్వా ధైత్వే కృతే విహత నిమిత్తత్వాత్ ఏత్వం న భవిష్యతి.

వ్యాకరణ మహాభాష్యం 244 పు.

7 అ – 3 పా – 103 వ సూత్రం పర సూత్రం కనుక దాని చేత మంత్ర + భిస్ అనే చోట త్ర కారంలో అకారానికి ఏత్వం చేస్తే ఆ ఏకార స్థానంలో పూర్వం ఉన్నది అకారం కనుక అపుడు కూడా భిస్‌కు ఐస్ వస్తుంది. కావున ఐస్ నిత్యం. ఐస్ చేస్తే ఝలాది వర్ణం పరంగా లేదు కనుక ఏత్వం రాదు. అని భాష్యకారులు చెప్పారు.

'మంత్ర'లోని త్ర కారం లో ఉన్న అకారానికి వచ్చిన ఏ కారం అకారం వంటిది ఎలా అవుతుందని ప్రశ్న. సంస్కృత వ్యాకరణంలో "యథోత్తరం మునీనాం ప్రామాణ్యమ్" అని నియమం. పాణిని ముని సూత్రాలకు భాష్యం లేకపోతే అవి అర్థం కావు. ఆయన సూత్రాలకంటే కాత్యాయనముని వార్తికాలకు, అంతకంటే పతంజలి భాష్యానికి ప్రామాణ్యం ఎక్కువ. వార్తికాలు, భాష్యం లేకపోతే పాణిని సూత్రాలు మొత్తం సంస్కృత పద సముద్రానికి లక్షణం చెప్పలేవు.

పతంజలి ఒక శ్లోకం ఉదాహరించారు.

*శ్లో. 'ఏత్వం భిసి పరత్వాచ్చే దత ఐస్క భవిష్యతి కృత ఐత్వే భూత పూర్వా ద్యైస్తు నిత్య స్తథాసతి'*

ఇది కాత్యాయన ముని వార్తికం అయి ఉంటుంది.

కాబట్టి ఈ కారిక, పతంజలి ముని వచనం ప్రమాణంగా తీసుకుని ఐస్ ను విధించే సూత్రం నిత్యమని చెప్పడం సముచితమే. 'త్రిముని వ్యాకరణమ్' అని ఆర్యోక్తి. ముగ్గురూ వ్యాకరణ విషయంలో ప్రామాణికులే.

పరం కంటే నిత్యం బలమయినది. కనుక ఏత్వం రాకుండా ఐస్ వచ్చిందని భావం.

పర సూత్రం కంటే నిత్యం బలమయినదని



"పూర్వ పర నిత్యాన్తరఙ్గానా ముత్తరోత్తరం బలీయః" అనే పరిభాష తెలుపుతుంది. కావున పర సూత్రమైన "బహువచనే ఝల్యేత్" అనే సూత్రాన్ని నిత్య సూత్రమైన "అతో భిస ఐస్" బాధించింది. మంత్ర + ఐస్ = మంత్రైః అయ్యింది. "అతో భిస ఐస్" నిత్య సూత్రమెలా అవుతుంది? ఏత్వం ఒక వర్ణానికి చెందిన విధి కదా అని ప్రశ్న. ఒక వర్ణానికి చెందిన విధిలో ఆదేశం స్థానివంటిది కాదని నిషేధం ఉంది. అపుడు ఏకారం అకారం వంటిది కాదు. ఇక్కడ భాష్యం వార్తికం ఎలా సరిపడతాయని ఆక్షేపం వస్తుంది. 'అచః పరస్మిన్ పూర్వవిధౌ' అనే సూత్రానికి మహాభాష్యంలో 'అజాదేశః పరనిమిత్తకః పూర్వస్య విధిం ప్రతి స్థానివద్ భవతి. కుతః పూర్వస్య ఆదేశాద్' అనే వాక్యాలున్నాయి.

మంత్ర + భిస్ అనే చోట 'బహువచనే ఝల్యేత్' అనే సూత్రంచే త్రకారంలో ఉన్న అకారానికి ఏత్వం వచ్చి మంత్రే + భిస్ అయ్యింది. ఇప్పుడు 'అతో భిస ఐస్' అనే సూత్రం చేత 'భిస్'నకు ఐత్వం వస్తున్నపుడు ఆదేశం అయిన ఐస్ కంటే పూర్వ మందున్న ఏకారానికి స్థానివద్భావం చేస్తే భిస్‌నకు ఐస్ ప్రాప్తించి మంత్రైః అవుతుంది.

కాబట్టి పైన పతంజలి ముని, కాత్యాయన ముని పేర్కొన్నట్లు 'అతో భిస ఐస్' నిత్య సూత్రం అయ్యింది. పరం కంటే నిత్యం ప్రబలం కనుక మంత్రైః అనే రూపం సిద్ధిస్తోంది. కాబట్టి ఇక్కడ ఎటువంటి తప్పు, సమస్య, గందర గోళం లేవు.

దీనికి మరో సమాధానం కూడా కొందరు చెప్పారు. 'బహువచనే ఝల్యేత్' సామాన్య సూత్రం. ఇది బహువచనం, ఝల్ అయిన సుప్ పరంగా ఉంటే వచ్చేది. 'అతో భిస ఐస్' అనేది విశేష సూత్రం. ఇది భిస్‌కు ఐస్‌ను విధిస్తోంది. దీనిని అపవాద మంటారు. సామాన్యం కంటే విశేష సూత్రం బలమైనది. కాబట్టి పరసూత్రమయినా దానిని నెట్టి అపవాద సూత్రమయిన 'అతో భిస ఐస్' ప్రవర్తిస్తుంది. కనుక 'మంత్రైః' అనే రూపం సమస్య లేకుండానే తయారవుతోంది. దీనికోసం 'విప్రతిషేధే పరం కార్యమ్' అనే సూత్రానికి వేరే అర్థం చెప్పక్కర్లేదు.

ఈ విషయంలో ఈ పరిశోధకుడు చెప్పిన అర్థం అంగీకరిస్తే నష్టమేమిటని ప్రశ్న. రామ + భ్యస్ అని ఉంది.

'సుపిచ' 7 – 3 – 102

***"యఞాదౌ సుపిపరే అతోఙ్గస్య దీర్ఘః స్యాత్"***

ఈ సూత్రం చేత మకారంలోని అకారానికి దీర్ఘం వస్తోంది.

'బహువచనే ఝల్యేత్' 7 – 3 – 103

***ఝలాదౌ బహు వచనే సుపి పరే అతోఙ్గ స్యైకార స్స్యాత్***

దీనివలన మకారంలోని అకారానికి ఏకారం వస్తోంది. ఈ రెండు సూత్రాలలో ఏది ప్రవర్తిస్తుందనే ప్రశ్నకు వరుసలో తరువాతి సూత్రం చేత ఏత్వమే ప్రాప్తించి రామేభ్యః అవుతుంది. మంత్రైః అన్న చోట వలె రామేభ్యః అనేచోట శబ్దంలో పూర్వ భాగంలో ఒక కార్యం, తరువాతి భాగంలో మరొక కార్యం రావడం లేదు. ఒకే అక్షరానికి రెండు సూత్రాలు ప్రవర్తిస్తున్నాయి. కనుక వరుస సంఖ్యలో తరువాత సూత్రం ప్రవర్తిస్తుందనే సాంప్రదాయికమైన అర్థం చెబితేనే సరిపడుతుంది తప్ప శబ్దంలో పరభాగం అనే అర్థం చెప్పితే కుదురదు. వృక్షేభ్యః సరి అయిన రూపమే. అతడా సూత్రానికి చెప్పిన అర్థం వల్ల కొన్ని తప్పవుతాయి. అన్ని ఉద్గ్రంథాలను వ్రాసిన వారిని ఇంత చిన్న విషయంలో తప్పనడం బాధాకరం.

రిషి పరిశోధన చేసి ఒక సూత్రానికి కొత్త అర్థం చెప్పి సంస్కృత వ్యాకరణ మార్గంలో ఋషి పుంగవులను, ఋషితుల్యులను కించపరిచాడు. తాను విప్రతిషేధే అనే సూత్రానికి కొత్త అర్థం చెప్పడం వల్ల కొన్ని రూపాలు కుదరడం లేదు. ఇది అతడి ప్రసంగం చూసి చేసిన విమర్శ. అతడి సిద్ధాంత గ్రంథాన్ని విమర్శిస్తే అదో పెద్ద గ్రంథమవుతుందేమో! ★



# ఎవరు మిత్రు

అమెరికా దళాలు 2021 ఆగస్టులో అఫ్ఘానిస్తాన్ నుంచి వైదొలిగాక తాలిబన్ నాయకత్వంలో కాబుల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. అప్పట్లో తాలిబన్ సర్కారును గుర్తించడానికి దాదాపుగా యావత్ అంతర్జాతీయ సమాజం నిరాకరించింది. తాలిబన్‌కు పొరుగునున్న పాకిస్తాన్, రష్యా, చైనా, ఇరాన్ మాత్రమే మద్దతుగా నిలిచాయి. ముమ్ముందు తాలిబన్‌కు అన్నివిధాలా అండగా నిలుస్తామని అవి భరోసానిచ్చాయి. పాకిస్తాన్ అయితే మరో అడుగు ముందుకేసి ఈ విషయాన్ని ఆర్భాటంగా ప్రకటించింది. సమీప పొరుగు దేశమైన భారత్ తటస్థంగా వ్యవహరించింది. ఒక ప్రజాస్వామ్య దేశంగా భారత్ కాబుల్‌లోని కొత్త ప్రభుత్వాన్ని సమర్థించలేదు. అలాగని వ్యతిరేకించలేదు. కానీ ఇంతకుముందు మాదిరిగానే అఫ్ఘన్ ప్రజలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రకటించింది. పాలకులతో తమకు సంబంధం లేదని అఫ్ఘన్, ప్రజలే తమకు ముఖ్యమని విస్పష్టంగా వ్యాఖ్యానించింది. తాలిబన్ పాలకులు కూడా భారత్ పట్ల సానుకూలతగానీ, వ్యతిరేకతను గానీ వ్యక్తం చేయలేదు. ఈ పరిణామాలు ఇస్లామాబాద్‌కు అమితానందాన్ని మిగిల్చాయి. కాబుల్ ఇక నుంచి తమ గుప్పెట్లో ఉంటుందని భావించింది. దీనిని అవకాశంగా తీసుకుని కశ్మీర్ సమస్య పేరుతో అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను మరింత ఇరుకున పెట్టవచ్చని ఆశించింది. చివరకు అనుకున్నదొకటి జరిగింది మరొకటి కావడంతో పాకిస్తాన్ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయింది.

ఏడాదిన్నర తిరిగేసరికి పరిస్థితి ఒక్కసారిగా పూర్తిగా మారింది. కాబుల్, ఇస్లామాబాద్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. బీజింగ్–కాబుల్ మధ్య ఇంత తీవ్రంగా లేకపోయినా వెనకటి మాదిరిగా సత్సంబంధాలు మాత్రం లేవు. అదే సమయంలో అనూహ్యంగా న్యూఢిల్లీకి క్రమంగా కాబుల్ చేరువవుతోంది. ఇందుకు దారితీసిన పరిస్థితులు విశ్లేషిస్తే ఒకింత ఆశ్చర్యం కలిగిస్తాయి. అదే సమయంలో నిజమైన మిత్రులెవరో, అవసరార్థ స్నేహితులెవరో, నిజమైన శత్రువులెవరో నిలకడగా కాబుల్‌కు తెలిసివచ్చింది. తాజాగా పాకిస్తాన్–అఫ్ఘానిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దుల్లో నెలకొన్న ఈ పరిస్థితుల కారణంగా ఉభయ దేశాల సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇది ఇప్పటికిప్పుడు ఏర్పడిన ఉద్రిక్తత కాదు. దీనికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. ఏడు దశాబ్దాల చరిత్రలో ఇరుదేశాల మధ్య సరిహద్దు గొడవలు అప్పుడప్పుడూ జరుగుతూనే ఉన్నాయి. తాత్కాలిక చర్యలతో అప్పటికప్పుడు అవి సద్దు మణుగుతున్నాయి. కానీ తాజా పరిస్థితి మాత్రం ఉభయ దేశాల మధ్య యుద్ధం అనివార్యమన్న భావనను దౌత్యనిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఇరుదేశాల పాలకులు కూడా కయ్యానికి కాలు దువ్వేలా మాట్లాడుతున్నారు.

పాకిస్తాన్–అఫ్ఘానిస్తాన్‌లను డ్యూరాండ్ రేఖ విభజిస్తోంది. బ్రిటిష్ హయాంలో ఈ విభజన జరిగింది. సుమారు 2,670 కిలోమీటర్ల ఈ సరిహద్దుపై రెండు దేశాల మధ్య ఏకాభిప్రాయం కొరవడింది. పాకిస్తాన్‌లోని ఖైబర్ ఫఖ్తూన్ క్వా ప్రావిన్స్ తమదేనని అఫ్ఘన్ ఎప్పటినుంచో వాదిస్తోంది. పాక్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ కూడా తమదేనంటోంది. అయితే ఖైబర్ ఫఖ్తూన్ క్వా విషయంలో వాదించినంత గట్టిగా బలూచిస్తాన్ గురించి మాట్లాడటం లేదు. ఇదొక్కటే తేడా. అఫ్ఘన్‌లోని కాందహార్ పాక్ సరిహద్దులో ఉంది. పాక్‌కు చెందిన ఖైబర్ ఫఖ్తూన్ క్వా రాజధాని పెషావర్ నగరం కూడా అఫ్ఘన్ సరిహద్దుల్లో విస్తరించి ఉంది. అఫ్ఘన్ నగరాలు హెల్మండ్, నిర్మూజ్ పాక్ సరిహద్దులో విస్తరించి ఉన్నాయి. రెండు దేశాల మధ్య ఆరు సరిహద్దు క్రాసింగులున్నాయి. ఈ ప్రాంతంలో రెండు దేశాల బలగాలు నిరంతరం పహారా కాస్తుంటాయి. ఈ నెలలో ఉభయ దేశాల సరిహద్దుల్లో కాల్పులు జరిగాయి. ముఖ్యంగా చమన్ సరిహద్దుల్లో జరిగిన ఘర్షణల్లో అఫ్ఘన్ దళాల చేతుల్లో పాక్‌కు చెందిన ఆరుగురు మరణించారు. ఈ ఘటన రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలను రాజేసింది. దీనిపై ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం అఫ్ఘన్ రాయబారిని పిలిచి తన నిరసనను వ్యక్తం చేసింది. ఇదే నెలలో ఇలాంటి గొడవలు మరికొన్ని చోటుచేసుకున్నాయి. ఇరుదేశాల సైనికాధికారులు, దౌత్యవర్గాల చర్చల వల్ల తాత్కాలికంగా పరిస్థితి కొంతవరకు ఉపశమించింది. అయితే ఉద్రిక్తతలు మాత్రం పూర్తిగా తొలగిపోలేదు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. ఎప్పుడైనా యుద్ధం అనివార్యమన్న భావనను దౌత్య నిపుణులు వ్యక్తంచేస్తున్నారు. అఫ్ఘనీలు ద్రోహులని పాక్ నిందిస్తోంది. దీనికితోడు 2022 సెప్టెంబరులో ఉభయ దేశాల మధ్య జరిగిన క్రికెట్ టోర్నీ ఉద్రిక్తతలను మరింత రాజేసింది. నాటి మ్యాచ్‌లో అఫ్ఘన్ ఓటమి పాలైంది. దీంతో ఆ దేశ అభిమానులు కుర్చీలు విసిరిన ఘటన పరిస్థితిని తీవ్రం చేసింది. ఇమ్రాన్ సర్కారు పతనం తర్వాత కొలువుదీరిన షెహబాజ్ షరీఫ్ మంత్రివర్గంలో బిలావల్ భుట్టో విదేశాంగా మంత్రిగా చేరారు. సింధ్ ప్రావిన్స్‌కు చెందిన బిలావల్ దివంగత ప్రధాని బెనజీర్ భుట్టో కుమారుడు. జుల్ఫికర్ ఆలీ భుట్టో మనవడు. కశ్మీర్ కోసం భారత్‌పై వెయ్యేళ్లయినా యుద్ధం చేస్తామని బీరాలు పలికిన చరిత్ర జుల్ఫికర్ ఆలీ భుట్టోది. విదేశాంగ మంత్రిగా అనేక దేశాల్లో పర్యటించిన బిలావల్ ఇంతవరకు పొరుగు దేశమైన అఫ్ఘన్‌లో అడుగిడలేదు. తన డిప్యూటీ అయిన హీనా రబ్బానీ ఖర్‌ను కాబుల్‌కు పంపారు. తాలిబన్ రక్షణ మంత్రి ఆమెను కలవడానికి నిరాకరించారు. అయితే తాలిబన్‌ను నియంత్రించాలని బిలావల్ కాబుల్ సర్కారును కోరుతున్నారు. ఈ ఘటనలు ఉభయ దేశాల మధ్య క్షీణిస్తున్న సంబంధాలకు అద్దం పడుతున్నాయి.

తొలుత ఇస్లామాబాద్‌తో సఖ్యతగా ఉన్న అఫ్ఘన్ తాలిబన్ ఇప్పుడు పాక్‌పై కత్తులు నూరుతున్నారు. అంతర్యుద్ధంలో శక్తిమంతమైన అమెరికాను ఓడించిన తమకు పాక్‌ను ఓడించడం పెద్ద కష్టం కాదన్న వాదనను తాలిబన్ వినిపిస్తున్నారు. అయితే తమది అణుదేశమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని



# డు, ఎవరు శత్రువు?

పాక్ హెచ్చరిస్తోంది. గత ఏడాది తాలిబన్ అధికారం చేపట్టాక వారి ప్రభుత్వాన్ని గుర్తించిన చైనా ఇప్పుడు క్రమంగా దూరమవుతోంది. కాబుల్-బీజింగ్ సంబంధాల్లో గత కొంతకాలంగా స్తబ్దత ఏర్పడింది. డిసెంబర్ 12, 2022న కాబుల్‌లోని ఓ హోటల్‌పై జరిగిన దాడిలో అయిదుగురు చైనీయులను నిర్బంధించారు. ఇందుకు తామే బాధ్యులమని ఐఎస్ఐఎస్ (ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా) ఖొరసాన్ వర్గం ప్రకటించింది. ఈ ఘటన రెండు దేశాల మధ్య దూరాన్ని పెంచింది. ఈ విషయాలను కాసేపు పక్కనపెడితే అఫ్ఘన్ తాలిబన్ మరికొంచెం ముందుకెళ్లి ఆలోచిస్తున్నారు. సరిహద్దుల్లోని ఇరాన్ తదితర దేశాలతో అఫ్ఘన్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవు. పాక్‌తోనే దానికి ప్రధానంగా పేచీ ఉంది. దశాబ్దాలుగా ఈ వివాదం పరిష్కారం కావడం లేదు. అందువల్ల సరిహద్దు సమస్యపై ఏదో ఒకరోజున యుద్ధం అనివార్యమని భావిస్తోంది. అప్పుడు చైనా కచ్చితంగా ఇస్లామాబాద్‌నే సమర్థిస్తుందని తాలిబన్ అంచనా వేస్తున్నారు. అందువల్ల ఏ రకంగా చూసినా బీజింగ్ నమ్మదగ్గ నేస్తం కాదన్న అభిప్రాయంతో ఉన్నారు. అదే సమయంలో పాక్‌తో యుద్ధం అనివార్యమైనప్పుడు భారత్ తమను కచ్చితంగా సమర్థిస్తుందన్న భావనతో ఉన్నారు. 70ల నాటి బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు.

తాజా పరిస్థితుల నేపథ్యంలో కాబుల్ క్రమంగా న్యూఢిల్లీకి చేరువవుతోంది. ఆసియాలో అత్యంత విశ్వసనీయమైన దేశం భారత్ అని బలంగా భావిస్తోంది. ఇందుకు కొన్ని కారణాలను చూపెడుతోంది. సహజసిద్ధంగా ప్రజాస్వామ్య దేశమైన భారత్ నిరంకుశత్వానికి వ్యతిరేకం. అందుకే తాలిబన్ గతఏడాది అధికారం చేపట్టినప్పుడు భారత్ హర్షించలేదు. అంతేకాదు, ఈ ఏడాదిన్నర కాలంలో అఫ్ఘన్ ప్రజలను అన్నిరకాలుగా ఆదుకుంది. ఔషధాలను సరఫరా చేసి అక్కడి ప్రజల ప్రాణాలను కాపాడుతోంది. గోధుమలను పెద్దయెత్తున సరఫరా చేయడం ద్వారా ప్రజల ఆకలిని తీర్చుతోంది. ఇతరత్రా కూడా అనేక విధాలుగా సాయమందిస్తోంది. దీంతో భారత్ పట్ల తాలిబన్ వైఖరిలో మార్పు వచ్చింది. ఇరుగు పొరుగైన ఇస్లామాబాద్, ఇరాన్ కన్నా భారతే తమకు విశ్వసనీయమైన దేశమన్న అంచనాకు వచ్చింది. అంతేకాక తమ దేశంలో పెట్టుబడులు పెట్టాలని కోరుతోంది.

వాస్తవానికి భారత్-అఫ్ఘన్ మధ్య బలమైన బంధం ఉంది. ఇది ఈనాటిది కాదు. దీనికి దశాబ్దాల చరిత్ర ఉంది. సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, అఫ్ఘన్ రాజు జహీర్ షా హయాం నుంచి రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. మాజీ పాలకులు హమీద్ కర్జాయ్, అష్రఫ్ ఘనీ హయాంలోనూ సత్సంబంధాలు కొనసాగాయి. అఫ్ఘన్‌లో మౌలిక వసతులకు భారత్ ఎంతగానో పాటుపడింది. సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు నిర్మించింది. ఏకంగా కొత్తగా పార్లమెంటు భవనాన్ని నిర్మించింది. అఫ్ఘన్ శరణార్థులకు ఆశ్రయమిచ్చి భారత్ తన పెద్ద మనసు చాటుకుంది. అంతర్యుద్ధంతో దెబ్బతిన్న అఫ్ఘన్‌కు మరింత చేయూత ఇచ్చేందుకు ఇప్పటికీ సిద్ధంగా ఉంది. దీనికితోడు ఆ దేశ ప్రజలకు సహజసిద్ధంగానే భారత్ అంటే అమిత ఇష్టం. పాకిస్తానీయులను అంతగా ఇష్టపడరు. అదే సమయంలో తమ అంతర్గత వ్యవహారాలల్లో న్యూఢిల్లీ జోక్యం చేసుకోకపోవడం కాబుల్ పాలకులను భారత్ వైపు మొగ్గుచూపేలా చేసింది. ఆసియాలో, ముఖ్యంగా దక్షిణాసియాలో భారత్ పెద్ద దేశం. అయినప్పటికీ ఇరుగు పొరుగున్న చిన్న దేశాలపై పెత్తనం చేయాలని, వాటిని తన గుప్పెట్లో పెట్టుకోవాలని భారత్ ఏనాడూ తలపోయలేదు. అంతేకాక చిన్న దేశాల సమగ్రతను, సార్వభౌమత్వాన్ని సదా గౌరవిస్తోంది. ఈ నేపథ్యంలో అఫ్ఘన్ ప్రజల శ్రేయస్సే తమకు ముఖ్యమని, అంతేతప్ప అక్కడి రాజకీయాలు, పాలకులతో తమకు సంబంధం లేదన్న భారత్ విధానం ప్రజల ప్రశంసలు అందుకుంది. ఈ పరిస్థితుల్లో భారత్, పాకిస్తాన్, చైనాల్లో ఎవరు నిజమైన మిత్రులో అనుభవపూర్వకంగా అఫ్ఘానిస్తాన్‌కు చాలా స్పష్టంగా అర్థమైంది. ఒక పొరుగు దేశంగా అఫ్ఘన్-పాక్ మధ్య సరిహద్దు సమస్య చర్చలతో, శాంతియుతంగా పరిష్కారం కావాలనే భారత్ కోరుకుంటోంది. అంతేతప్ప ఇదే అదనుగా ఇరుదేశాల మధ్య వివాదాన్ని మరింతగా రాజేసి ఆ మంటల మధ్య చలి కాచుకోవాలని, తద్వారా లబ్ధి పొందాలని భారత్ పొరపాటున కూడా భావించడం లేదు. ఈ విషయం అంతర్జాతీయ సమాజానికి తెలియనిది కాదు.

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

భారత్-అఫ్ఘన్ మధ్య బలమైన బంధం ఉంది. ఇది ఈనాటిది కాదు. దీనికి దశాబ్దాల చరిత్ర ఉంది. సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, అఫ్ఘన్ రాజు జహీర్ షా హయాం నుంచి రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. మాజీ పాలకులు హమీద్ కర్జాయ్, అష్రఫ్ ఘనీ హయాంలోనూ సత్సంబంధాలు కొనసాగాయి. అఫ్ఘన్‌లో మౌలిక వసతులకు భారత్ ఎంతగానో పాటుపడింది. సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు నిర్మించింది. ఏకంగా కొత్తగా పార్లమెంటు భవనాన్ని నిర్మించింది. అఫ్ఘన్ శరణార్థులకు ఆశ్రయమిచ్చి భారత్ తన పెద్ద మనసు చాటుకుంది.






**పాలమూర్ :** డిసెంబర్ 25న పాలమూర్‌లో జరిగిన పథ సంచలన్ కార్యక్రమంలో 563 మంది గణవేషధారి స్వయంసేవకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో అఖిల భారతీయ ధర్మజాగరణ సహ సంయోజక్ ఏలె శ్యామ్‌కుమార్ ప్రసంగించారు. ముఖ్య అతిథిగా డా॥ భరద్వాజ నారాయణ రావు హాజరయ్యారు. సభా కార్యక్రమంలో 1069 మంది ఇతరులు పాల్గొన్నారు.





**మెదక్ :** మెదక్ విభాగ్ ఘోష్ శిక్షణ శిబిరం డిసెంబర్ 24,25 తేదీల్లో పటాన్‌చెరు సమీపంలో, బచ్చుగూడెం గ్రామం, పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాల నుండి 72 మంది ఘోష్ వాదకులు పాల్గొన్నారు.

## నివాళి | సేవా నిరతే ప్రాణం



ప్రగతినగర్ జ్యేష్ఠ స్వయంసేవక్, నిజాంపేట వాస్తవ్యులు మేడిశెట్టి శంకరయ్య (83) డిసెంబర్ 25న పరమపదించారు. వారు అక్టోబర్ 2, 1939లో జన్మించారు. 1954లో 9వ తరగతి చదువుతుండగా వారి స్వస్థలమైన నంద్యాలలో సంఘ స్వయంసేవక్ అయ్యారు. ప్రొద్దుటూరులో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ సంఘంలో వివిధ బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని నిజాంపేట్‌లో స్థిరపడ్డాక భవాని శాఖను ప్రారంభించి, దాని కేంద్రంగా అభ్యాసికలు, గ్రంథాలయం, నారాయణసేవ, భజనకేంద్రం మొదలైన అనేక సేవా కార్యక్రమాలను స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమాల కోసం బయటకు వెళ్లలేని స్థితిలో కూడా తమ ఇంటి కేంద్రంగానే వీటిని నిర్వహిస్తూ శాఖ ద్వారా సామాజిక మార్పుకు ఎన్ని రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించవచ్చునో అనే విషయంలో స్వయంసేవకులకు ఆదర్శంగా నిలిచిన క్రియాశీల కార్యకర్త శంకరయ్య. ప్రతి సంవత్సరం జాగృతి పత్రికకు చందాదారులను చేర్పించడమే కాకుండా జాగృతి పత్రిక ద్వారా ప్రతివారం నియమంగా పాఠకుల ఇళ్లకెళ్లి కలిసేవారు. ★

## నివాళి | అంతిమ శ్వాస వరకు సంఘ కార్యంలోనే



నల్లగొండ విభాగ్‌లో సంఘ జ్యేష్ఠ కార్యకర్త, ఏనుగు అమృతారెడ్డి (82) డిసెంబర్ 22న హఠాన్మరణానికి గురైనారు. వీరు జూలై 30, 1941న సూర్యాపేట జిల్లాలోని యార్కారం గ్రామంలో జన్మించారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా రాణించారు. 60 సంవత్సరాల సంఘ జీవితంలో శాఖకు వెళ్లని, వ్యాయామం చేయని రోజు లేదంటే అతిశయోక్తిలా కనబడినా, ఇది వాస్తవం. సూర్యాపేట తాలూకా కార్యవాహగా, జిల్లా కార్యవాహగా, నల్లగొండ విభాగ్ సహ కార్యవాహగా పనిచేసారు. సుమారు 50 ఏళ్లుగా ఆర్ఎస్ఎస్‌లో వివిధ రకాల బాధ్యతలు నిర్వహించారు. వారు సాధారణంగా మారుమూల గ్రామీణ శాఖలతో సహా నెలలో 25 రోజులు పర్యటన చేసేవారు. పరమ పూజనీయ గురూజీ జన్మ శతాబ్దిలో, వివేకానంద 150వ జయంతి ఉత్సవాలలో 3 ఏళ్లు పూర్తి సమయం (విస్తారక్‌గా) పనిచేసారు. మరణించడానికి ముందురోజు రాత్రి వరకు మరో జ్యేష్ఠ కార్యకర్త, పూర్వ విభాగ్ సంఘచాలక్ డా॥ రంగాచార్యులుతో ఆరోగ్య భారతి, సంఘ కార్యాలయ నిర్మాణ పనుల కొరకు పర్యటనలోనే ఉన్నారు. అలా చివరి శ్వాస వరకు సంఘకార్యంలో నిమగ్నమై డిసెంబర్ 22వ తేదీ ఉదయాన్నే తుది శ్వాస విడిచారు.

సంవత్సరాలు వస్తూ పోతూ ఉంటాయి. అయితే తీపిమాత్రల్ని, చేదుగుళికల్ని మింగించే సంవత్సరాలు అతికొద్ది సంఖ్యలో మాత్రమే ఉంటాయి. కరోనా ఉపశమనంతో సాధారణ స్థితికి వచ్చిన గత ఏడాదికాలం క్రీడారంగంలో భారత్‌కు మిశ్రమ ఫలితాలను ఇచ్చింది. కామన్వెల్త్ గేమ్స్, థామస్ కప్ బ్యాడ్మింటన్, జూనియర్ ప్రపంచ కప్ క్రికెట్, ప్రపంచ అథ్లెటిక్స్‌లో భారత్ అబ్బురపరచే విజయాలను సాధించింది. దేశంలోనే అత్యంత జనాదరణ కలిగిన క్రికెట్లో మాత్రం భారత్‌కు మింగుడు పడని ఫలితాలు వచ్చాయి.



# మిశ్రమతాళం.. విజయరాగం @ 2022

భారత యువ అథ్లెట్ నీరజ్ చోప్రా మరో చరిత్ర సృష్టించాడు. అమెరికా వేదికగా జరిగిన 2022 ప్రపంచ ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీల పురుషుల జావలిన్ త్రోలో భారత్‌కు రజత పతకం అందించడం ద్వారా తనకు తానే సాటిగా నిలిచాడు. 19 ఏళ్ల విరామం తర్వాత ప్రపంచ అథ్లెటిక్స్‌లో భారత్‌కు పతకం అందించిన మొనగాడిగా నిలిచాడు. 24 ఏళ్లకే ఈ ఘనత సాధించడం విశేషం.

కరిబియన్ ద్వీపాలు వేదికగా జరిగిన 2022 జూనియర్ (అండర్-19) క్రికెట్ ప్రపంచ కప్‌ను భారత యువ జట్టు ఐదోసారి నెగ్గి అరుదైన రికార్డు నమోదు చేసింది. మరోవైపు, కామన్వెల్త్ గేమ్స్ మహిళల క్రికెట్లో భారత్ రజత పతకం గెలుచుకో గలిగింది. పురుషుల ఐసీసీ ప్రపంచ కప్, ఆసియా కప్ టీ-20 టోర్నీలలో భారత్ దారుణంగా విఫల మైంది. దుబాయ్ వేదికగా ముగిసిన ఆసియా కప్ టీ-20 టోర్నీలో లీగ్ దశ నుంచే నిష్క్రమించిన భారత్‌కు ఆస్ట్రేలియా వేదికగా జరిగిన టీ-20 ప్రపంచ కప్‌లో సైతం తీవ్ర నిరాశే ఎదురయింది. సెమీఫైనల్స్ నాకౌట్ రౌండ్లో ఇంగ్లండ్ చేతిలో ఘోర పరాజయంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఐసీసీ టెస్టు లీగ్‌లో మాత్రం బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో స్వీప్ చేయడం ద్వారా లీగ్ టేబుల్ రెండో స్థానంలో నిలువగలిగింది. ఫైనల్ ఆశల్ని సజీవంగా ఉంచుకోగలిగింది. ఐపీఎల్ - 2022 టోర్నీలో తొలిసారిగా పాల్గొన్న గుజరాత్ టైటాన్స్ ఏకంగా టైటిల్ నెగ్గి వారేవ్వా అనిపించు కొంది. మహిళా క్రికెట్లో వెటరన్ జోడీ మిథాలీరాజ్, జులన్ గోస్వామి రిటైర్మెంట్‌తో తమ సుదీర్ఘ కెరియర్‌కు ముగింపు పలికారు. పురుషులతో సమా నంగా మహిళలకూ మ్యాచ్ ఫీజులు చెల్లించాలని బీసీసీఐ నిర్ణయించడం 2022 సంవత్సరానికే గొప్ప విశేషంగా మిగిలిపోతుంది.



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

### బ్యాడ్మింటన్‌లో అపూర్వ విజయం

ప్రపంచ బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ విజేతలకు ఇచ్చే థామస్ కప్ గెలుచుకోవాలన్న భారత బంగారు కల ఎట్టకేలకు సాకారమయింది. బ్యాంకాక్ వేదికగా ముగిసిన 2022 థామస్ కప్ టోర్నీ ఫైనల్లో 14 సార్లు విన్నర్ ఇండోనేసియాను భారత్ 3-0తో చిత్తు చేయడం ద్వారా సంచలనం సృష్టించింది. థామస్ కప్ నెగ్గాలన్న 73 సంవత్సరాల కలను భారతజట్టు సాకారం చేసుకోగలిగింది. బర్మింగ్ హామ్ కామన్వెల్త్ గేమ్స్ బ్యాడ్మింటన్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను యువ ఆటగాడు లక్ష్యసేన్, మహిళల సింగిల్స్ బంగారు పతకాన్ని పీవీ సింధు, పురుషుల డబుల్స్ టైటిల్‌ను భారత జోడీ రిత్విక్ సాయిరాజ్-షెట్టి గెలుచుకోడం ద్వారా అరుదైన రికార్డు నెలకొల్పారు. బర్మింగ్ హామ్ వేదికగా జరిగిన 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో 215 మంది సభ్యులతో 16 రకాల క్రీడాంశాలలో పోటీకి దిగిన భారత్ 22 స్వర్ణ, 16 రజత, 23 కాంస్యాలతో సహా మొత్తం 61 పతకాలు సాధించి, పతకాల పట్టిక నాలుగో స్థానంలో నిలిచింది.

ఖేలో ఇండియా పథకం ద్వారా వెలుగులోకి వచ్చిన పలువురు యువ క్రీడాకారులు బంగారు పతకాలతో దేశానికే గర్వకారణంగా నిలిచారు. కేవలం రెండు పదుల వయసులోనే పతక విజేతలుగా నిలిచారు. వెయిట్ లిఫ్టర్లు జెర్మీ లాల్ రినుంగా, అచింత షియోలీ, సంకేత్ సర్గార్, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్, టేబుల్ టెన్నిస్‌లో ఆకుల శ్రీజ, అథ్లెటిక్స్‌లో తేజస్వినీ శ్రీశంకర్ (పురుషుల హైజంప్), మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్) లో, ఎల్డోస్ పాల్, అబ్దుల్ అబుబాకర్ (ట్రిపుల్ జంప్) పతకాలు నెగ్గడం ద్వారా చరిత్ర సృష్టించారు. లాన్‌బౌల్స్ క్రీడ పురుషుల, మహిళల విభాగాలలో భారత్ అనూహ్యంగా రజత, స్వర్ణ పతకాలు సాధించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది.

కామన్వెల్త్ గేమ్స్‌లో భాగంగా జరిగిన పురుషుల హాకీలో రజత పతకం సాధించిన భారత్.. మహిళల విభాగంలో కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో పురుషుల ట్రిపుల్ జంప్ స్వర్ణ, రజత పతకాలను భారత అథ్లెట్లే సొంతం చేసుకోడం, బ్యాడ్మింటన్ మహిళల, పురుషుల సింగిల్స్, పురుషుల డబుల్స్ లో బంగారు పతకాలు సాధించడం, టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్, టీమ్ విభాగాలతో పాటు మిక్సిడ్ డబుల్స్‌లో స్వర్ణపతకాలు, స్క్వాష్ పురుషుల సింగిల్స్‌లో సౌరవ్ గోశాల్ కాంస్య పతకాలు సాధించడం అరుదైన ఘన తగా మిగిలిపోతుంది. తెలుగుతేజం శరత్ కమాల్ 40వ పడిలో స్వర్ణపతకం సాధించడం ద్వారా అరు దైన రికార్డు నెలకొల్పాడు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన ఐదు (2006, 2010, 2014, 2018, 2022) కామన్వెల్త్ గేమ్స్‌లో ఏదో ఒక పతకం సాధిస్తూ తనకు తానే సాటిగా నిలిచాడు. మొత్తం మీద అరుదైన, అసాధారణ విజయాలు, ఐసీసీ ప్రపంచ క్రికెట్, ఆసియాకప్ టోర్నీలలో ఘోరపరాజ యాలతో గత ఏడాది కాలం ముగిసింది. ★

# ప్రాచీన భా




**భా**రతీయ సంస్కృతిలో కళలతో పాటు క్రీడలూ అంతర్భాగాలుగా కనిపిస్తాయి. క్రీడలు కాలక్షేపానికి మాత్రమే ఉద్దేశించినవి కావు. మానసిక, శారీరక స్వస్థతకు పనికొచ్చేవే కూడా. ఆరోగ్యం, శరీర దారుఢ్యం కాపాడుకోవడం కూడా వాటి ప్రధాన ఆశయాలుగా ఉండేవి. మైదానాలలో ఆడేవి కొన్ని. ఇంటిలోపల, ఆలయాలు, గ్రామచావళ్ల దగ్గర నీడ పట్టున ఆడుకునే క్రీడలు కొన్ని ఉన్నాయి. చదరంగం అనే అద్భుత క్రీడకు పుట్టిల్లు భారతదేశం. ఈ ఆట పేరు చెప్పకుండా భారతీయ క్రీడాచరిత్రకు పరిపూర్ణత రాదు. కేవలం 64 గడులలో రెండు మెదళ్లు చేసే మేధోయుద్ధమే చదరంగం అంటే. ఇది ఇక్కడి నుంచి ఎన్నో దేశాలకు వెళ్లింది. పచ్చీసి కూడా మేధోపరమైనదే. ఇక శరీరాన్ని బాగా కదిలించే ఆటలు ఎన్నో ఉన్నాయి. కబడ్డీ, గిల్లిదండా వంటి క్రీడలు అలాంటివే.

ప్రతి క్రీడకూ నిబంధనలు ఉంటాయి. నైపుణ్యం, శక్తి; కొన్నివేళలలో అదృష్టం క్రీడాకారుని గెలుపును నిర్దేశిస్తాయి. పటాల ఆధారంగా, అంటే నీడపట్టున ఆడే క్రీడలు పురాతన భారతంలో ఎక్కువే. పురాతన భారతీయ సామాజిక జీవనాన్ని కూడా వర్ణించే మహాభారతంలో కనిపించే పాచికలాట అలాంటిదే. వీటికి ధర్మరాజు పేరు ప్రసిద్ధి. ఇది జూదం. అయినా క్రీడగానే చూశారు. దీనితో ఓడలు బళ్లయ్యేటంత విపరీత పరిణామాలు కూడా కనిపిస్తాయి. మళ్లీ ధర్మరాజే అందుకు ఉదాహరణ. ఆయన కౌరవుల తరపున పాచికలాడిన శకుని చేతిలో ఓడి సర్వం కోల్పోతాడు. రాజ్యం, అన్నదమ్ములనే కాదు, పంచభర్తృక ద్రౌపదిని కూడా పందెంలో ఒడ్డి కోల్పోయాడు. ఇది అంతిమంగా మహాభారత యుద్ధానికీ, కౌరవుల వినాశనానికీ కారణమైంది.



మహాభారతంలోనే కాదు, మన పురాణాలలో చాలా క్రీడలు ప్రస్తావనకు వస్తాయి. వాటిలో చాలా క్రీడలు






ఇప్పటికీ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో యథాతథంగానో, మార్పులు చేసుకునో కనిపిస్తూనే ఉన్నాయి. కుస్తీ వంటివి క్రీడగా కూడా గుర్తింపు పొందాయి. అలాగే అవి వీరత్వ ప్రదర్శనలు కూడా.

పాచికలు, పచ్చీసీ వంటి క్రీడలు ఆడే విధానం రెండు రకాలు. మొదటి రకంలో క్రీడాకారులు ఒకరి తరువాత ఒకరు అవకాశాలు తీసుకుంటూ ఉంటారు. ఉదాహరణకి చదరంగం. ఇద్దరు ఆటగాళ్లు ఒకరి తరువాత ఒకరు అవకాశాలు తీసుకుంటూ ఉంటారు. రెండో రకం– కొన్ని రకాల గింజలు, గవ్వలు, పాచికలతో ఆడేవి. పచ్చీసి అనేది ఈ రెండో రకం క్రీడ. పురాతనకాలంలో ఈ క్రీడ తెలుగు భాషా ప్రాంతంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ప్రసిద్ధి. ఈ క్రీడకు అవసరమైన చిత్రపటం ఇప్పటికీ పురాతన ఆలయాల నేలల మీద కనిపిస్తూ ఉంటుంది. అలాగే కోటల నిర్మాణంలో కూడా కనిపిస్తూ ఉంటుంది. అంటే ఇది ఎంత పురాతన క్రీడో అర్థం చేసుకోవచ్చు.

పచ్చీసీ దేశమంతటా విస్తరించిన క్రీడలా కనిపిస్తుంది. దీనికి చారిత్రకంగా ఉన్న స్థానాన్ని ఒకసారి పరిశీలిద్దాం. తిరుపతి పుణ్యక్షేత్రానికి దాదాపు నలభయ్ కిలోమీటర్ల దూరంలో గుడిమల్లం ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఒక ఆలయం ఉంది. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దం –క్రీస్తుశకం 2వ శతాబ్దాల మధ్య ఈ ఆలయ నిర్మాణం జరిగి ఉంటుందని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ఈ ఆలయం నేల మీద పచ్చీసి క్రీడకు అవసరమైన పటాన్ని (ఒకటవ చిత్రం) గమనించవచ్చు. ఈ ఆలయం భారతదేశంలో ఉన్న అత్యంత పురాతన దేవాలయాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. మరీ పురాతన ఆలయాలు దారు నిర్మితాలు. కాబట్టి అనతికాలంలోనే శిథిలమయ్యేవి. లేదా ప్రమాదాలకు గురయ్యేవి. దేశంలో తొలినాటి దేవాలయాలుగా




**డా॥ దేమే రాజారెడ్డి**

**న్యూరో సర్జన్, అపోలో**













# రత క్రీడా ప్రపంచంలో పచ్చీసీ

క్రీస్తుపూర్వం 1,2 శతాబ్దాల కాలంనాటిదీ చెబుతారు.

ఇంతకు ముందు ప్రస్తావించినట్టు కొన్ని కోటలలో కూడా పచ్చీసి ఆకృతులు కనిపిస్తాయి. ప్రస్తుత తెలంగాణలో ఉన్న రాచకొండ, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న దేవరకొండ ఆలయాలలో ఆ క్రీడకు అవసరమైన పటాలు నేలల మీద ఉన్నాయి. రాచకొండ కోటలో రాజమహల్ అని పిలిచే కట్టడం ఎదురుగా ఉన్న రాతి మీద ఆ ఆకృతి (1,3 ఫొటోలు) చెక్కి ఉంది. దేవరకొండలో కాపలాదారు ఉండే ప్రధానద్వారం వెనుక ఇది ఉంది. ఈ రెండు కోటలు వెలమ పాలకుల రాజధానులలోనివే. బహుమనీల దండయాత్రల ముందుకాలం వరకు క్రీస్తుశకం 14, 15 శతాబ్దాలలో ఈ పాలక వంశాలు వైభవ దశను చూశాయి. పద్మనాయక రాజుల పాలనలో ఇరుగు పొరుగుతో సఖ్యత లేక నిరంతరం యుద్ధాలలో మునిగి ఉండేవారు. అయితే ఆ కాలంలో సాహిత్యానికి మంచి పోషణ లభించింది. రెండో సింగభూపాలుడి ఏలుబడిలో అనర్ఘరత్నాల నదగిన కావ్యాలు వెలువడినాయి. ఆయనే 'రసార్ణవ సుధాకర' గ్రంథం రచించాడు. 'నవనాథ చరిత్ర', 'హరిశ్చంద్రో పాఖ్యానము', గౌరన రాసిన 'లక్షణ దీపిక' పోతానామాత్యుడి భాగవతం, భోగినీ దండకం, వీరభద్ర విజయం, నారాయణ శతకం ఆ కాలం నాటివే. శ్రీనాథ కవిసార్వభౌముడు సింగభూపాలుని ఆస్థానాన్ని సందర్శించాడు. పోతన నివసించిన గృహం, రామాలయంకోటకు సమీపంలోనే ఉన్నాయి. రాచకొండ కోట హైదరాబాద్ నగరానికి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. మధ్యయుగాలలో నిర్మించిన ఈ కోట ప్రత్యేకమైనది. పద్మనాయక రాజుల రాజధాని ఇది. 1433లో బహుమనీలు దీని మీద దండెత్తారు. అప్పటి నుంచి ముస్లిం పాలకుల పాలన మొదలయింది (1433). కోట ప్రవేశ ద్వారం ఈ ఫొటోలో కనిస్తుంది. 1458లో గజపతి రాజు కపిలేంద్ర స్వాధీనంలోకి వెళ్లింది. ఆ తరువాత ఇది వైభవం కోల్పోయింది.

మూడో ఫొటోలో కనిపిస్తున్నది రాచకొండ కోటలో చెక్కిన పచ్చీసి ఆకృతి.

కాబట్టి పచ్చీసి పేరుతో వ్యవహరిస్తున్న క్రీడ చాలా పురాతనమైనది. పచ్చీసీ అంటే హిందీలో 25 అని అర్థం. అలాగే ఇది ఇక్కడే పుట్టిన క్రీడగా కూడా రూఢి అయింది. ఇది జాతీయ స్థాయి ఆట. లుడో క్రీడనే ఆనాడు పచ్చీసీ అని పిలిచేవారని అంటారు. గుడులు, కోటల నేలల మీద వీటి ఆకృతిని చిత్రించుకోవడం ఒక పద్ధతి అయితే, జనపనారతో చేసిన గుడ్డ మీద కూడా దీనిని చిత్రించేవారు. అజంతా గుహలలో కూడా దీని ఆకృతి కనిపిస్తుంది. చౌపరోర్ అని కూడా దీనిని పిలిచేవారు.

పల్లంకుళి క్రీడ గవ్వలతో ఆడేవారు. ఇది చోళుల పాలనాకాలంలో బాగా ప్రసిద్ధి. ఆలయ ప్రాంగణాల లోనే ఈ ఆట ఆడుతూ ఉండేవారు. మలయాళంలో దీనినే కుళిపారా అని అంటారు. దీనికి ఇంకా పురాతన నామం మన్కాలా. చౌకాభారా అనే క్రీడకు చాలా ప్రసిద్ధి ఉంది. వైకుంఠపాళి లేదా పరమపద సోపాన పటం పేరుతో పిలిచే ఆటకు ఇది దగ్గరగా ఉంటుంది. వేదకాలం నుంచి దీని ప్రస్తావన కనిపి స్తుంది. ఇది లెక్కలు నేర్వడానికి ఎంతో ఉపయోగ పడు తుందని పిల్లలకు ఎక్కువగా నేర్పేవారు. ★


చిత్రం-1: గుడిమల్లం ఆలయంలో


చిత్రం-2: రాచకొండ కోట


చిత్రం-3: రాచకొండ కోటలో

# బాలజాగృతి

## తెలుసుకుందాం

## శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం - మోత్కూరు



తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్‌లో ఈ ఆలయం కొలువుదీరింది. త్రేతాయుగంలో శ్రీరాముడు ఈ ప్రాంతానికి వచ్చి శివలింగాన్ని ప్రతిష్టించడం వల్ల దీనికి శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం అనే పేరు వచ్చింది. ఆలయ ముఖద్వారం పడమర వైపునకు ఉండటం ఇక్కడి ప్రత్యేకత. దీనిని కాకతీయుల కాలంలో నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. ఇక్కడ ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి.

## కథ | మంచి ప్రవర్తనే అలవర్చుకోవాలి!



గంగాధరం అనే కూరగాయల వ్యాపారి దగ్గర సత్యరాజు అనే యువకుడు కొత్తగా పనిలో చేరాడు. సత్యరాజు ఎంతో నిజాయితీగా పనిచేస్తూ, యజమాని మెప్పు పొందాడు. అయితే, సత్యరాజుకు కాస్త కోపం ఎక్కువ. కూరగాయలు కొనడానికి వచ్చినవాళ్లు బేరమాడుతూ విసిగిస్తే, 'వెళ్లండి, వెళ్లండి! మీరేంకొంటారు' అంటూ కసురుకునేవాడు.

కొనడానికి వచ్చినవాళ్లను ఇలా కసురుకోవడం, కోప్పడడం మానుకోవాలని గంగాధరం ఎంతగానో చెప్పి చూశాడు. కానీ సత్యరాజు ఇవేమీ వినిపించుకోలేదు.

ఒకరోజు ఆ ఊరిపెద్ద వీరభద్రయ్య పనిమనిషితో సత్యరాజు దురుసుగా మాట్లాడడంతో వీరభద్రయ్య స్వయంగా వచ్చి గంగాధరాన్ని నానా మాటలూ అని పోయాడు. ఇక ఊరుకుని లాభం లేదని గంగాధరం సత్యరాజును పనిలోంచి తీసేశాడు.

దిగాలు పడిపోయినా సత్యరాజు రెండు రోజుల తర్వాత తిరిగి గంగాధరం వద్దకు వచ్చి తనను పనిలోకి తీసుకోవాలని బ్రతిమాలాడు. గంగాధరం అతడు చెప్పేది వినిపించుకోకుండా, 'ఏయ్, చెప్తుంటే మనిషివి కాదూ వెళ్లు, పో!" అంటూ అరిచాడు.

గంగాధరం తనను కుక్కను

## పద్యం



పరహితమైన కార్యమతి భారతముతోడిదియైన పూను స
త్పురుషుడు లోకము ల్పొగడ, పూర్వమునం దొక రాలవర్షమున్
కురియగ చొచ్చినన్ కదిసి గొబ్బున గోజన రక్షణార్థమై
గిరి నొక కేల ఎత్తెనట కృష్ణుడు ఛత్రము భాతి భాస్కరా!

భావం : లోకులకు హితాన్ని కలిగించే పని ఎంత కష్టమైనది అయినా మంచివాడు పూనుకుంటాడు. పూర్వం రాళ్ల వర్షం కురిసినప్పుడు గోవులను, గోపాలకులనూ రక్షించటానికి కృష్ణుడు కొండనే ఎత్తి గొడుగుగా పట్టాడు కదా.

## శ్లోకం



'కన్యా వరయతే రూపం...'

'కన్యా వరయతే రూపం మాతా విత్తం పితాశ్రుతమ్
బాంధవాః కులమిచ్ఛంతి మృష్టాన్న మితరేజనాః'

భావం : కాబోయే వాడు అందగాడై ఉండాలనుకుంటుంది అమ్మాయి. అతడు ఆస్తిపరుడై ఉండాలనుకుంటుంది ఆమె తల్లి. అల్లుడు విద్యావంతుడు కావాలనుకుంటాడు తండ్రి. బంధువులు కులగౌరవాదులను ఎంచితే, ఇతరులు పెళ్లి విందు పట్ల ఆసక్తి చూపుతారు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| మహాత్మాగాంధీ | జనవరి 28 |
| సుభాష్ చంద్రబోస్ | అక్టోబర్ 02 |
| బాలగంగాధర్ తిలక్ | జనవరి 23 |
| లాలాలజపత్‌రాయ్ | జూలై 23 |
| స్వామివివేకానంద | జనవరి 12 |

జవాబులు : మహాత్మాగాంధీ–అక్టోబర్ 02; సుభాష్‌చంద్రబోస్–జనవరి 23; బాలగంగాధర్‌తిలక్–జూలై 23; లాలాలజపత్‌రాయ్–జనవరి 28; స్వామివివేకానంద–జనవరి 12.

## భారత స్వాతంత్య్ర సమరయోధులు

### బసంతీ దేవి



ఈమె ప్రముఖ స్వాతంత్ర్య ఉద్యమకారుడు చిత్తరంజన్ దాస్ భార్య. బసంతీ దేవి జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మార్చి 23, 1880న అస్సాంలో జన్మించారు. శాసనోల్లంఘన, ఖిలాఫత్, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో పాల్గొని అనేక మంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు. స్వరాజ్ ఫండ్ ఉద్యమంలో భాగంగా నాణేలనూ సేకరించడంలో కీలక పాత్ర పోషించారు. స్వాతంత్ర్యానంతరం సమాజసేవలోనే నిమగ్నమైంది. 1973లో ఈమెను భారత ప్రభుత్వం పద్మ విభూషణ్‌తో గౌరవించింది. మే 7, 1974న తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. మనదేశంలో ఎక్కువగా కాఫీ ఉత్పత్తి చేసే రాష్ట్రమేది?
2. అక్షరాస్యత పరంగా తెలంగాణ భారతదేశంలో ఎన్నో స్థానంలో ఉంది?
3. ఇటీవల గుజరాత్ ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన నేత ఎవరు?

జవాబులు : 1. కర్ణాటక; 2. 11; 3. భూపేంద్ర పటేల్



అదిలించినట్లుగా, కరకుగా మాట్లాడడంతో సత్యరాజు మనసు కలుక్కుమన్నది. కళ్లలో నీళ్లు తిరుగుతూండగా తల దించుకుని వెనక్కి తిరిగాడు. వెంటనే గంగాధరం అతన్ని ‘ఒరేయ్ ఇలారా!’ అంటూ పిలిచాడు.

సత్యరాజు వెనక్కి వచ్చి యజమాని ఎదురుగా నిలబడ్డాడు. అప్పుడు గంగాధరం ‘ఇప్పుడు అర్థమయిందా? ఒక మనిషితో మరొక మనిషి మర్యాదగా, గౌరవంగా మాట్లాడకుండా కసురుకుంటే ఆ మనిషి ఎంతగా బాధపడతాడో!’ అన్నాడు సౌమ్యంగా.

సత్యరాజుకు ఆ బాధ అనుభవంలోకి వచ్చింది. తన తప్పు తెలుసుకున్నాడు. మళ్లీ ఎప్పుడూ అలా ప్రవర్తించనని గంగాధరానికి చెప్పాడు. ‘సరే, అయితే వెంటనే పనిలో చేరు” అన్నాడు గంగాధరం శాంతంగా. ★

## మెదడుకు మేత

ఆరు కాళ్లుంటాయి
తుమ్మెదను కాను, తొండం
ఉంటుంది కానీ ఏనుగును,
దోమనూ కాను, రెక్కలుంటాయి
కానీ పక్షిని కాను. నేనెవరు?

జవాబు : ఈగ

## మంచిమాట

గంపెడు ఆలోచనల
కన్నా చిటికెడు
సాహసకార్యం ఎంతో
శక్తిమంతమైనది!



# వారఫలాలు

**02-08 జనవరి 2023**




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

వస్తులాభాలు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వచ్చి లబ్ధి పొందుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగస్తులకు ముఖ్య సమాచారం అందుతుంది. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు క్లిష్ట సమస్యలు తీరతాయి. 7, 8 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఏ పనైనా పట్టుదలతో పూర్తి చేస్తారు. స్వల్ప శారీరక రుగ్మతలు ఎదురైనా ఉపశమనం పొందుతారు. ఆలయాలు సందర్శిస్తారు. వాహనాలు, ఇళ్లు కొనుగోలు చేస్తారు. ఉద్యోగస్తులకు ఊరటనిచ్చే సమాచారం. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 2, 3 తేదీల్లో ఆస్తి వివాదాలు. బంధువులతో తగాదాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

వ్యతిరేకులు కూడా మీ పట్ల విధేయులుగా మారతారు. ఆలోచనలు అమలు చేసి ముందడుగు వేస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. భూవివాదాలు పరిష్కరించుకుంటారు. ఇళ్లు, వాహనాలు కొంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగిపోతుంది. రాజకీయవేత్తలు, క్రీడాకారులకు ఆదరణ పెరుగుతుంది. 7, 8 తేదీల్లో దుబారా ఖర్చులు. శారీరక రుగ్మతలు. లక్ష్మీ స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఎటువంటి సమస్య ఎదురైనా ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. వ్యతిరేకులు కూడా అనుకూలురుగా మారతారు. ఆస్తుల వ్యవహారాలలో ఇబ్బందులు తొలగుతాయి. నూతన విద్యావకాశాలు. వ్యాపారులకు లాభాలు. పారిశ్రామికవేత్తలు, రచయితలకు సంతోషకరమైన సమాచారం. 5,6 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. అప్పులు చేస్తారు. దేవీ స్తోత్రం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఏ పని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. వాహనాలు, భూములు కొంటారు. విద్యార్థులకు ఊహించని ఫలితాలు. జీవిత భాగస్వామి సలహాలతో కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు కొన్ని సమస్యలు తీరతాయి. 3,4 తేదీల్లో దూరప్రయాణాలు. రుణాలు చేస్తారు. గణేశాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. పట్టుదలతో కార్యక్రమాలు పూర్తి చేస్తారు. సమాజంలో ప్రత్యేక గౌరవం పొందుతారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులు కోరుకున్న ఉద్యోగాలు సాధిస్తారు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి. 3,4 తేదీలలో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. శ్రీకృష్ణాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

పొరపాట్లు సరిదిద్దుకుంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఆదాయం మెరుగ్గా ఉంటుంది. భూములు, వాహనాలు కొంటారు. ఉద్యోగ, ఇంటి నిర్మాణ యత్నాలు కలసి వస్తాయి. ఉద్యోగులకు విధుల్లో తగిన గుర్తింపు లభిస్తుంది. రాజకీయవేత్తలు, కళాకారులకు ఉత్సాహవంతమైన కాలం. 4, 5 తేదీల్లో ధనవ్యయం. కుటుంబ సభ్యులతో విభేదాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

విద్యార్థులకు ఫలితాలు ఉత్సాహాన్నిస్తాయి. పనుల్లో అవాంతరాలు తొలగుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. భూవివాదాల పరిష్కారం. వాహనాలు, ఆభరణాలు కొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. రాజకీయవేత్తలు, క్రీడాకారుల లక్ష్యాలు నెరవేరతాయి. 6, 7 తేదీల్లో వృథా ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. లక్ష్మీనృసింహ స్తోత్రం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆదాయం మెరుగుపడి రుణబాధలు తొలగుతాయి. ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురుకావచ్చు. భూములు, వాహనాలు కొంటారు. ఊహించని ఆహ్వానాలు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు ఒత్తిడుల నుంచి విముక్తి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఒడిదుడుకులు తొలగుతాయి. 5,6 తేదీల్లో శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

మీ సేవలకు తగిన గుర్తింపు లభిస్తుంది. నూతన విద్య, ఉద్యోగావకాశాలు. దేవాలయాలు సందర్శిస్తారు. కుటుంబంలో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు ఉన్నత పోస్టులు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు కొత్త ఆశలు చిగురిస్తాయి. 3, 4 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. మానసిక ఆందోళన. శారీరక రుగ్మతలు. కనకధారా స్తోత్రం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

సమస్యలెదురైనా ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తారు. పాతబాకీలు సైతం వసూలవుతాయి. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఇంటి నిర్మాణ యత్నాలలో కదలికలు ఉంటాయి. విద్యార్థుల యత్నాలు సఫలమవుతాయి. వ్యాపారులు అనుకున్న లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు హోదాలు దక్కే అవకాశం. 6,7 తేదీల్లో దుబారా ఖర్చులు. శారీరక రుగ్మతలు. నవగ్రహ స్తోత్రం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

అనుకున్న కార్యక్రమాలను నిదానంగా పూర్తి చేస్తారు. దూరపు బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. ఆదాయ, వ్యయాలు సమానం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు కొద్దిపాటి లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు మీద పడవచ్చు. కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు అందుతాయి. 4, 5 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. లక్ష్మీగణపతి స్తోత్రం పఠించండి. ★

# పదరసం-397

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | 2 | | 3 | ✠ | 4 | 5 | | 6 |
| 7 | ✠ | | ✠ | | ✠ | ✠ | | ✠ | |
| 8 | | ✠ | 9 | | | 10 | ✠ | 11 | |
| | ✠ | 12 | ✠ | | ✠ | 13 | | ✠ | |
| 14 | 15 | | ✠ | ✠ | ✠ | | ✠ | 16 | ✠ |
| ✠ | 17 | | | ✠ | 18 | | ✠ | 19 | 20 |
| 21 | ✠ | | ✠ | ✠ | ✠ | 22 | | 24 ✠ | |
| 23 | | ✠ | 24 | | 25 | | ✠ | 26 | |
| | ✠ | 27 | ✠ | ✠ | | ✠ | 28 | ✠ | |
| 29 | | | | ✠ | 30 | | | | ✠ |

**పదరసం – 397**

పేరు : ...................................................................................

చిరునామా:.............................................................................................

.........................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ...............................................

## ఆధారాలు

**అడ్డం**

1. వర్షము (4)
4. పెద్ద విమానాశ్రయం కాబోతున్న ప్రధాని మోదీ గారి నియోజకవర్గం (4)
8. దైవం పట్లే కాదు దేశం పట్లా ఉండాల్సింది (2)
9. దేవాలయాల్లో దీని చుట్టూ ప్రదక్షిణం చేసిన తర్వాత దైవదర్శనం చేసుకోవటం ఆచారం (4)
11. అల్లరి (2)
13. ధనము (2)
14. కడివెడైన నేమి దీని పాలు? (3)
17. చీల్చుట (3)
18. అటుగా భయం (2)
19. పరీక్ష, వెదుకుట (2)
22. ఇబ్బందుల్లోకి లాగడాన్ని దీనిలోకి దించడం అంటారు (2)
23. వేణి (2)
24. నృసింహుడి ఆగ్రహాన్ని చల్లబరిచిన భక్తుడు (4)
26. ఔషధము (2)
29. లలితా శివజ్యోతి ఒకనాటి ఉత్తర రామాయణ కథా చిత్రం (4)
30. వధూవరులు పెండ్లిలో తలపై పరస్పరం పోసుకునేది (4)

**నిలువు :**

2. తీగె (2)
3. మన్నారు దాసవిలాస ప్రబంధాన్ని రచించిన తెలుగు కవయిత్రి (4)
5. కాంతి (2)
6. నందీశ్వరుడు కానవచ్చే కోవెల (4)
7. పెండ్లిపత్రిక (4)
10. యుద్ధంలో భయంకరమైనవాడు దాశరధి శతక పద్య ఆరంభం... ఆర్తజన బాంధవుడు... (6)
12. జిడ్డు నూనె ఆ సంతోషం కాదు (4)
15. సూర్యుడు (2)
16. క్లుప్తంగా కథకులు చాగంటి సోమయాజులు (2)
20. జ్ఞాతులు (4)
21. ఒకప్పటి తెలుగు సినిమా విలన్ జానపదాల్లో! (4)
25. కుమార్తె (3)
27. అబద్ధము (2)
28. చారల గుఱ్ఱము (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జనవరి 16 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

### పదరసం - 393 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 అం | తా | 2 మ | న | 3 మం | చి | 4 కే | ✠ | 5 కు |
| 6 అం | బ | ✠ | డే | ✠ | దు | ✠ | 7 త | 8 రా | జు |
| 9 త | రం | 10 గా | లు | ✠ | ✠ | 11 ఆ | నం | గు | డు |
| రం | ✠ | లి | ✠ | 12 సా | 13 ఖి | త్రి | ✠ | లు | ✠ |
| ✠ | 14 ఆ | వా | లు | ✠ | ల్లు | ✠ | 15 ఎ | ✠ | 16 మ |
| 17 మా | ✠ | న | ✠ | 18 ఉ | ✠ | 19 పు | రు | షు | డు |
| 20 న | మ్ము | ✠ | 21 కృ | ష్ణా | ప | త్రి | క | ✠ | గు |
| వ | ✠ | 22 ఆ | ప | గ | ✠ | క | ✠ | 23 ఛీ | ✠ |
| 24 ధ | ను | వు | ✠ | 25 మ | 26 ల | ✠ | 27 గో | మ | 28 యం |
| ర్మం | ✠ | 29 త్త | చి | ✠ | 30 త | ను | వు | ✠ | త్రం |

**విజేతలు:** కె.వి.రమణమూర్తి, జి.అభిరామ భరద్వాజ, కె.వి.ఎస్.ఎన్.మూర్తి, సి.జి.శంకరరావు, బి.ఇందుశేఖర్, వి.ఆర్.రావు, టి.వి.నారాయణ, ఆర్.రామశేషమ్మ, ఎం.విజయలక్ష్మి–హైదరాబాద్, ఆర్.సి.వనమాల, వి.అలివేల, వి.రామలింగాచారి–యాదాద్రి, వేంకటనరసింహారావు–వికారాబాద్, డా॥జి.శ్రీనివాసచారి–మహబూబ్‌నగర్, టి.శ్రీలక్ష్మీనాగజ్యోతి, టి.వెంకటకృష్ణయ్య, కె.వెంకటరమణయ్య–నెల్లూరు, పి.సత్యవతి–రాజమండ్రి, వి.ఉమామహేశ్వరశర్మ–అనంతపురం, కె.అల్లీరాణి–చిత్తూరు, వి.సరస్వతి–కాకినాడ, ఎస్.రాజు–కర్నూలు, ఆర్.శేషు–తూర్పుగోదావరి, కె.సత్యనారాయణ–విశాఖపట్నం, వి.భాస్కరయ్య–చెన్నై, కె.కాంతామణి–భువనేశ్వర్.

**విజేత : ఆర్.రామశేషమ్మ-హైదరాబాద్**

సినిమా

అరుణ

నిఖిల్ సిద్ధార్థ్, అనుపమా పరమేశ్వరన్ జంటగా నటించిన 'కార్తికేయ-2' ఘన విజయం సాధించిన నేపథ్యంలో వారిద్దరూ జంటగా నటించిన తదుపరి చిత్రం '18 పేజీస్' మీద కూడా సహజంగానే ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. గతంలో సుకుమార్ రైటింగ్స్ పతాకంపై సుకుమార్ కథ, స్క్రీన్ ప్లే అందించిన 'కుమారి 21 ఎఫ్' మూవీని డైరెక్ట్ చేసిన సూర్య ప్రతాప్ మళ్లీ ఇన్ని సంవత్సరాల తర్వాత '18 పేజీస్'ను డైరెక్ట్ చేయడం కూడా చాలా మందిలో ఉత్సుకతను పెంచింది. సుకుమార్‌తో ఉన్న అనుబంధం కారణంగా ఈ సినిమా జీఏ2 పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు.



# '18 పేజీస్'లో కొన్ని మాత్రమే ఆసక్తికరం!

సిద్ధార్థ్ (నిఖిల్) ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నిత్యం ఆఫీస్ వర్క్‌తో బిజీగా ఉంటాడు. చేతిలో ఫోన్ లేకుండా క్షణం కూడా ఉండలేడు. అతని చుట్టుపక్కల ఏం జరుగుతోందో కూడా గమనించడు. అయితే మానవ సంబంధాల మీద మాత్రం అమితమైన ఆపేక్ష ఉంటుంది. తన తాతయ్యను తండ్రి నిర్లక్ష్యం చేసిన కారణంగానే ఆయన ఇంటి నుండి వెళ్లిపోయాడనే కోపంతో ఇతనూ తల్లిదండ్రులకు దూరంగా ఒంటరి జీవితం గడుపుతుంటాడు. అలాంటి సిద్ధార్థ్‌ను ఓ అమ్మాయి ప్రేమించానని చెప్పి, మోసం చేస్తుంది. డిప్రెషన్‌తో ఉన్న అతనికి నందిని (అనుపమా పరమేశ్వరన్) అనే అమ్మాయి రెండేళ్ల క్రితం రాసుకున్న ఓ డైరీ కనిపిస్తుంది. కనీసం ఫోన్ కూడా వాడటానికి ఇష్టపడని ఆమె డైరీలోని ఒక్కో పేజీ చదువుతూ, ఆమె క్యారెక్టర్‌కు సిద్ధార్థ్ ఇంప్రెస్ అయిపోతాడు. తనూ ఆమెలానే ప్రవర్తించడానికి ప్రయత్నిస్తాడు. మెకానికల్ లైఫ్‌లో నుంచి బయటపడి జీవితాన్ని ఆస్వాదించడం మొదలు పెడతాడు. అయితే 18 పేజీల తర్వాత డైరీ ఖాళీగా ఉంటుంది. ఆ తర్వాత ఆమె ఆ డైరీని ఎందుకు రాయలేదు? ఏ పరిస్థితుల్లో రాయడం ఆపాల్సి వచ్చింది అనేది సిద్ధార్థ్‌కు తెలియదు. ఆమె అడ్రస్ ప్రకారం వాళ్ల ఊరు వెళితే, రోడ్ యాక్సిడెంట్‌లో నందిని చనిపోయిందని తెలుస్తుంది. కానీ అతనికి మాత్రం మనసులో ఏదో మూల చిన్న ఆశ. ఆమెలాంటి మంచి మనిషికి హాని జరగదని!! మరి సిద్ధార్థ్ ఊహించినట్టుగానే నందిని బ్రతికే ఉందా? ఆమెను హతమార్చాలని అనుకున్నది ఎవరు? ఈ మిస్టరీని సిద్ధార్థ్ ఎలా బట్టబయలు చేశాడన్నదే మిగతా కథ.

నిఖిల్ గత కొంతకాలంగా భిన్నమైన కథలను ఎంపిక చేసుకుని ఓ రకంగా రిస్క్ తీసుకుంటున్నాడు. కొన్ని సందర్భాలలో అవి ప్రేక్షకులను ఆకట్టుకుని అతనికి విజయాన్ని అందిస్తున్నాయి. మరికొన్ని ప్రయోగాత్మక చిత్రాలుగా మిగిలిపోతున్నాయి. అయితే వర్క్ పరంగా నిఖిల్‌కు మంచి సంతృప్తి అయితే ఈ సినిమాల కారణంగా లభిస్తోంది. ఇది కూడా ఓ రకంగా అలాంటి సినిమానే. కళ్ల ముందు కనిపించని ఓ అమ్మాయిని ఆరాధించడం, ఆమెను వెతకడం అనేది చాలా ఓల్డ్ కాన్సెప్ట్. అయితే రెండేళ్ల క్రితం నాటి సంఘటనలను లింక్ చేసుకుంటూ, మిస్టరీగా మారిన అమ్మాయి ఆచూకీ బయట పెట్టడం అనేది ఇందులో ఆసక్తి కరంగా ఉంది. అదే సమయంలో ఆ అమ్మాయి కనిపించకుండా పోవడానికి ఎంచుకున్న నేపథ్య అంత థ్రిల్లింగ్‌గా లేదు. అలాంటి విలనీ కథలు చాలానే వచ్చాయి.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాత్రలో సిద్ధార్థ్ బాగానే ఒదిగిపోయాడు. నిజం చెప్పాలంటే.. ఈ సినిమాలో అతనికంటే స్ట్రాంగ్ క్యారెక్టర్ హీరోయిన్ నందినిది. ఈ మధ్య కాలంలో ఓ కథానాయిక పాత్రను ఇంత ఆసక్తికరంగా, ఆదర్శవంతంగా ఏ దర్శకుడూ చూపించలేదు. 'కుమారి 21 ఎఫ్'ను తెరకెక్కించిన సూర్య ప్రతాప్ ఈ సినిమాను ఇంత డీసెంట్‌గా తీస్తాడనైతే ఎవరూ ఊహించరు. ప్రథమార్థంతో పోల్చితే ద్వితీయార్థం కాస్తంత బోర్ కొడుతుంది. ఇక హీరో స్నేహితురాలుగా సరయు నటన ఆకట్టుకుంటుంది. కానీ ఆమె నోటి నుండి అసంకల్పితంగా వచ్చే కొన్ని పంచ్ డైలాగ్స్‌ను తట్టుకోవడం కష్టమే. ఇతర ప్రధాన పాత్రలను దినేశ్ తేజ్, అజయ్, శత్రు, గోపరాజు రమణి, పోసాని, రవివర్మ, సత్యసాయి శ్రీనివాస్ తదితరులు పోషించారు.

హీరో హీరోయిన్లు చివరి వరకూ ప్రత్యక్షంగా కలుసుకోరు కాబట్టి ఇందులో యుగళ గీతాలు లేవు. సినిమా ప్రారంభంలోనే హీరో బ్రేకప్ సాంగ్ వస్తుంది. అది ఎంత మాత్రం అతకలేదు. ఆ పాట ట్యూన్, దాన్ని తమిళ నటుడు శింబు పాడిన తీరు, పిక్చరైజేషన్ ఏవీ గొప్పగా లేవు. మధ్యలో వచ్చే నేపథ్య గీతాలు బాగున్నాయి. వసంత్ సినిమాట్రోగఫీ మూవీకి ఓ రిచ్‌నెస్‌ను తీసుకొచ్చింది. థియేటర్‌లో చూసే ఛాన్స్ దక్కినా దక్కకపోయినా.. ఓటీటీలోకి వచ్చినప్పుడు ఓసారి చూడొచ్చు. అన్నీ అని చెప్పలేం కానీ.. '18 పేజీస్'లో కొన్ని ఆసక్తికరంగానే ఉన్నాయి!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
## మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.300/-



వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.200/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.599/-



వెల : ₹.695/-



వెల :₹.799/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

**డిసెంబర్ 22 నుండి జనవరి 1 వరకు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే**
**బుక్ ఫెయిర్‌లో 99, 100, 101 మరియు 180, 181 స్టాళ్లను దర్శించండి**

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329
సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 11

ASWINI®

# వైద్యులు సైతం విశ్వసించేది
# అశ్విని హెయిర్ ఆయిల్‌నే

## అశ్విని హెయిర్ ఆయిల్ జుట్టురాలడం, చుండ్రుని అరికట్టడంలో ప్రతిభావంతంగా ఉంటుందని వైద్యులు సైతం నమ్ముతున్నారు.



**డా॥ ధర్మేంద్ర దూబే,**
ముంబయ్, మహారాష్ట్ర.

"అశ్విని హెయిర్ ఆయిల్‌లో వాడే ప్రత్యేకమైన పదార్థాలు, జుట్టు మూలాలని పటిష్టం చేసి, చుండ్రు నుంచి సంరక్షిస్తాయి. సహజమైన జుట్టు రంగుని కొనసాగించ దంలో సహకరిస్తుంది. అందుకే నేను నా పేషెంట్స్‌కి అశ్విని హెయిర్ ఆయిల్‌నే వాడమని సలహా ఇస్తాను. అలా వాడిన వారిలో తొంభై శాతం మందికి అనుకూల ఫలితాలొచ్చాయి."

**డా॥ ప్రషీద,**
కోయంబత్తూర్, తమిళనాడు.

"అశ్విని హెయిర్ ఆయిల్‌ని నేను నమ్ముతాను. ఎందుకంటే ఇది ఒక సహజ ఉత్పత్తి. అశ్విని హెయిర్ ఆయిల్‌లో వాడే పదార్థాల వల్ల జుట్టు మూలాలకు రక్త ప్రసరణ పెరిగి జుట్టు పెరగడటమే కాక చుండ్రునీ అరికడుతుంది. జుట్టు పెరగడానికి కూడా అశ్విని హెయిర్ ఆయిల్ సశాస్త్రీయమైన పరిష్కారం అని నిరూపితమైంది. అలాగే మీరు అశ్విని హెయిర్ ఆయిల్‌ని క్రమబద్ధంగా వాడడం వల్ల జుట్టు రాలిపోదు."

**డా॥ సుమనా నైల్,**
చెన్నై, తమిళనాడు.

"ప్రతివారూ తాము ఉపయోగించే హెయిర్ ఆయిల్ ఎంపికలో చాలా జాగ్రత్తలు వహించాలి. అశ్విని హెయిర్ ఆయిల్‌లో వాడే కల్తీలేని శుద్ధ కొబ్బరి నూనె వల్ల ఇది సురక్షితమైనదిగా నేను భావిస్తాను. ఇందులో లిక్విడ్ పారాఫిన్ (LLP)లు ఉండవు. అలాగే జుట్టు రాలడానికి కారణమైన నిల్వ ఉండే రసాయనాలూ అశ్విని హెయిర్ ఆయిల్‌లో ఉండవు."

శుద్ధమైన కొబ్బరినూనె మూలమే
మినరల్ ఆయిల్ వాడనిది
నిల్వబెట్టిన పదార్థాలు కలవనిది




* Personal Opinion.

## జుట్టురాలడాన్ని అరికడుతుంది చుండ్రు నుంచి రక్షిస్తుంది

**అశ్విని®** హోమియో ఆర్నికా హెయిర్ ఆయిల్ + **అశ్విని® అధునా™** అమ్లా షాంపూ

అశ్విని హెయిర్ ఆయిల్ ప్రతిరోజు ఆమ్లా షాంపూ వారానికి మూడుసారు వాడడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది.

**Customer Care Toll Free Number : 18008435599**
e-mail : customercare@aswini.com | www.aswini.com